

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 01 మార్చి 2026 19 పేజీలు


### పుష్కరాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల

# సౌకర్యాలు కల్పించాలి

**- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**- 2027 గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం**




**సూర్య జగిత్యాల ప్రతినిధి**

2027 గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధుల, వికలాంగుల, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. 2027 గోదావరి పుష్కరాలపై జగిత్యాల కలెక్టరేట్ కార్యాలయంలో పుష్కరాల ఏర్పాట్లపై రాష్ట్ర జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. 2027 గోదావరి పుష్కరాలకు 4 కోట్ల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేశారు. ఇందుకు సంబంధించి చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు సంక్షేమ శాఖ మంత్రికి వివరించారు. అధికారులు తయారు చేసిన పనుల్లో కొన్ని మార్పులు చేర్పులు చేయాలని మంత్రి సూచించారు. గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ప్రభుత్వం తరపున అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అన్నారు. పుష్కరాల సందర్భంగా విఐపి భక్తుల లాగే సామాన్య భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ నియోజకవర్గం నుండే జిల్లాలో గోదావరి నది ప్రవేశిస్తుందని అలాగే పుష్కర స్నానాలకు జిల్లా తో పక్క జిల్లా భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున అందుకు తగిన ఘాట్ల నిర్మాణాలు, ఆలయాల వద్ద మౌలిక వసతులు భద్రత ఏర్పాట్లు (మిగతా 2లో)

# నయనానందంగా నరసింహుని కళ్యాణం

**- పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి అడ్లూరి**

**- వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

**- గోవింద నామస్మరణతో మార్మోగిన క్షేత్రం**



**సూర్య ధర్మపురి**

జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన శ్రీ స్వామివారి కల్యాణం నయనానందంగా సాగింది. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం దేవస్థానం ఈఓ సంకటాల శ్రీనివాస్, దేవస్థానం కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవాన్ని శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. మంత్రి లక్ష్మణ్ కుమార్‌స్వామి వారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలను సమర్పించారు. బ్రహ్మోత్స వాలలో భాగంగా బ్రాహ్మణ సంఘం సమీపంలోని గోదావరి నది తీరంలో ప్రత్యేకంగా వివిధ రకాల పూలతో ఏర్పాటు చేసిన వేదిక పైన స్వామివారి ఉత్సవ మూర్తులను ఆసీనులను చేసి అర్చకులు శాస్త్రోక్తంగా స్వామి వారి కళ్యాణం జరిపించారు. ఈ మహోత్సవానికి తెలంగాణలోని కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్, (మిగతా 2లో)



# నూతన ఆవిష్కరణలకు ప్రభుత్వ ప్రోత్సాహం

**- రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

**సూర్య మంథని**

నూతన ఆవిష్కరణలకు ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తుందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. శనివారం మంథని పట్టణంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి మంథని బస్ డిపో ఎదురుగా టీ వర్క్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్నోవేషన్ ఎక్స్ పో 2026 కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ డ్రీమ్, రైస్, స్టార్ట్ నినాదంతో ఇన్నోవేషన్ ఎక్స్ పో 2026 ను మంథని లో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మంథని లో ఉన్న టీ- వర్క్స్ యూనిట్ బృందం కలెక్టర్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో పర్యటిస్తూ విద్యార్థులు నూతన ఆవిష్కరణ పట్ల ఆసక్తి పెంపొందించే దిశగా కృషి చేశారని అన్నారు. నూతన ఆవిష్కరణలు పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడం జరుగుతుందని అన్నారు. టైర్ 2, టైర్ 3 ,రూరల్ ప్రాంతాలకు కూడా ఐటీ, ఏఐ ఆధారిత రంగాలు విస్తరించడం వల్ల 2034 నాటికి తెలంగాణ ను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. మాజీ రాష్ట్రపతి (మిగతా 2లో)






# కొండగట్టు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు బదిలీ..

**- ముక్కుసూటితనమే ఆయన బదిలీకి కారణమా?..**

**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టుశ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ఈవో శ్రీకాంత్ ను మహబూబ్ నగర్ జిల్లా మన్యంకొండ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయానికి బదిలీ చేస్తూ దేవాదాయ శాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్యర్ ఉత్తర్వులు జారీ చేశారు. గత సంవత్సరం క్రితం కొండగట్టు ఆలయ ఈవోగా శ్రీకాంత్ రావు బాధ్యతలు స్వీకరించారు. అప్పటినుంచి బదిలీ అయ్యేంతవరకు ముక్కు సూటిగా విధులు నిర్వర్తించారు. విధుల్లో చేరినప్పటి నుండి అంజన్న ఆలయానికి వచ్చే సామాన్య భక్తుల నుండి అతిథుల వరకు ఒక్కటే నిబంధన అన్న ఆయన ఆదేశాలు బదిలీకి కారణమైందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా 'ఆరైవ్-ఆలైవ్'

**- స్పష్టమైన చూపే.. సురక్షిత డ్రైవింగ్‌కు కీలకం**

**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

**- ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

స్పష్టమైన దృష్టి, నియంత్రిత వేగం, ట్రాఫిక్ నిబంధనల పాటింపు ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా నివారించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆరైవ్-ఆలైవ్' కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల, వేములవాడ (మిగతా 2లో)



# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా 'అరైవ్-అలైవ్'

(మొదటి పేజీ తరువాయి)

పట్టణాల్లో పోలీసుల ఆధ్వర్యంలో డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాలను ఆయన ప్రారంభించారు.సిరిసిల్లలోని కాత్యాయని, ఎల్.వి ప్రసాద్ హాస్పిటల్స్, వేములవాడలోని లయన్స్ క్లబ్, మాతృశ్రీ, శ్రీ వర్ష కంటి హాస్పిటల్స్ సహకారంతో ఈ శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి, దృష్టి లోపం ఉన్న వారికి ఎస్పీ చేతుల మీదుగా కంటి అద్దాలను ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి వాహనదారుడు క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలనే సదుద్దేశ్యంతోనే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. వయస్సు పైబడే కొద్దీ కంటి చూపు మందగించడం సహజమని, ముఖ్యంగా ప్రజల ప్రాణాలను తమ చేతుల్లో పెట్టుకుని నడిపే ప్యాసింజర్ వాహనాల డ్రైవర్లు తమ కంటి చూపు పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దృష్టి లోపంతో వాహనాలు నడపడం వల్లే ప్రమాదాలు జరిగే ఆస్కారం ఎక్కువగా ఉంటుందని, అందువల్ల డ్రైవర్లు నిరంతరం కంటి పరీక్షలు చేయించుకోవడం ఎంతో శ్రేయస్కరమని హితవు పలికారు.

**-నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు..**

వాహనం నడిపేటప్పుడు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని ఎస్పీ సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం (ఓవర్ స్పీడ్), పరిమితికి మించి ప్రయాణికులు/సరుకు రవాణా చేయడం (ఓవర్ లోడింగ్), ర్యాష్ డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటివి చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని గట్టిగా హెచ్చరించారు.సామాజిక బాధ్యతతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలకు సహకరించిన కాత్యాయని, ఎల్ వి ప్రసాద్ హాస్పిటల్స్ (సిరిసిల్ల), మాతృ శ్రీ హాస్పిటల్, శ్రీ వర్ష కంటి హాస్పిటల్స్, లయన్స్ క్లబ్ (వేములవాడ) యాజమాన్యాలకు, వైద్యులకు ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, డీఎస్పీ నాగేంద్రచారి, ఇన్స్పెక్టర్లు కృష్ణ, వీరప్రసాద్, స్థానిక ఎస్ఐలు, డాక్టర్ చికోటి సంతోష్, లయన్స్ క్లబ్ సభ్యులు, పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.

# శాస్త్ర సాంకేతిక రంగం అన్వేషణలకు వేదిక

**- శాస్త్రీయ దృక్పథం ప్రతి విద్యార్థి జీవితంలో భాగమవ్వాలి - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**



విద్యార్థులు చిన్నతనం నుంచే శాస్త్ర సాంకేతిక రంగాలపై మక్కువ పెంచుకోవాలనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్, వాణి విద్యాలయంలో సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించారు. సైన్స్ ప్రదర్శనలను ఆయన సందర్శించి విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు.విద్యార్థులు రూపొందించిన శాస్త్రీయ నమూనాలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ప్రాజెక్టులు, ఆధునిక సాంకేతికత మోడళ్లను ఆసక్తిగా పరిశీలించారు.అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తులో దేశ అభివృద్ధికి శాస్త్ర సాంకేతిక రంగం కీలకమని, చిన్ననాటి నుంచే పరిశోధనా మనస్తత్వం అలవర్చుకోవాలని సూచించారు. శాస్త్రీయ దృక్పథం ప్రతి విద్యార్థి జీవితంలో భాగమవ్వాలని, ప్రశ్నించే స్వభావం పెంపొందించుకోవాలని సూచించారు. సైన్స్ అనేది పుస్తకాలకే పరిమితం కాకుండా, దైనందిన జీవితంలో సమస్యలకు పరిష్కారాలు కనుగొనే సాధనమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కట్టుబడి ఉందని, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనే లక్ష్యంతో పనిచేస్తోందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విద్యార్థులకు డైట్ చార్జీలో కాస్మోటిక్ చార్జీలను పెంచి విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను వారి వద్ద ఉంచుకొని విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకువస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సరిపడా టీచర్ల నియామకాన్ని ముఖ్యమంత్రి డీఎస్సీ ద్వారా నియమించారని తెలిపారు. 200 కోట్లతో తెలంగాణ రాష్ట్రంలో ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు.



## ఆదర్శంగా నిలిచిన ఉప సర్పంచ్...

**- స్వయంగా అంగన్‌వాడీ పైప్‌లైన్ మరమ్మత్తులు**

**సూర్య వీర్నపల్లి02**



వీర్నపల్లి మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించడంలో స్థానిక ఉప సర్పంచ్ జక్కుల నరేష్ తన సేవా గుణాన్ని చాటుకున్నారు. కేవలం ఆదేశాలు ఇవ్వడమే కాకుండా, స్వయంగా మరమ్మత్తు పనులు చేపట్టి అందరికీ ఆదర్శంగా నిలిచారు. అంగన్‌వాడీ కేంద్రంపై ఉన్న వాటర్ ట్యాంక్ నుండి వాష్‌రూమ్‌లకు వెళ్లే పైప్‌లైన్‌లను కోతులు విరగ్గొట్టడంతో గత కొద్దిరోజులుగా నీటి సరఫరా నిలిచిపోయింది. దీనివల్ల చిన్న పిల్లలు, అంగన్‌వాడీ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పరిశుభ్రత నిర్వహణ కూడా కష్టతరంగా మారింది. స్వయంగా రంగంలోకి దిగిన ఉప సర్పంచ్ ఈ విషయం తెలుసుకున్న ఉప సర్పంచ్ వెంటనే స్పందించారు. వేరే ఎవరికో పని అప్పజెప్పకుండా, ఆయనే స్వయంగా పైపులను సరిచేసి, విరిగిన చోట కొత్త పైపులను అమర్చి మరమ్మత్తులు పూర్తి చేశారు. నీటి సరఫరాను పునరుద్ధరించి అంగన్‌వాడీ కేంద్రంలో నెలకొన్న ఇబ్బందులను తొలగించారు.పదవిలో ఉండి కూడా సామాన్యుడిలా స్వయంగా పని చేసిన ఉప సర్పంచ్ తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "సమస్య ఏదైనా, పరిష్కారం వెంటనే ఉండాలి" అనే ఆయన తపనను అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు మరియు గ్రామస్తులు కొనియాడుతున్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్‌ను సన్మానించిన న్యాయవాదులు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల మున్సిపల్ నూతన చైర్ పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన సమీండ్ల వాణి శ్రీనివాస్‌ను జగిత్యాల న్యాయవాదులు సన్మానించారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఏ జి పి భోగ ఓం ప్రకాష్, న్యాయవాదులు ఎర్ర నరసయ్య, చిత్తారి మల్లయ్య, తుమ్మనపల్లి రమేష్, బెజ్జారపు ప్రవీణ్‌లు చైర్ పర్సన్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## జోష్ నింపిన అల్ఫోర్స్ టైనీ టాట్స్ 'వందన్' వార్షికోత్సవం

**సూర్య కరీంనగర్**




వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ మైదానంలో అల్ఫోర్స్ టైనీ టాట్స్ వార్షికోత్సవం"వందన్" ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కే. శ్రీనివాస్ (వైస్ ప్రిన్సిపాల్, జేఎన్టీయూహెచ్), వడ్లూరి సరిత శ్రీనివాస్ (చైర్ పర్సన్, చొప్పదండి), అల్ఫోర్స్ అధినేత డా. వి. నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. సరస్వతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలని, పుస్తక పఠనం అలవర్చుకుని నూతన ఆవిష్కరణలకు ముందుండాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యా విధానం ప్రశంసనీయమని పేర్కొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల నృత్యాలు---"మన తెలంగాణ మన బోనాలు", "చెక్ దే ఇండియా" తదితర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పొలంలో నాటు బాంబు పేలుడు...

**- పాడి గేదెకు తీవ్ర గాయాలు...**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లిలో ప్రమాదకర ఘటన చోటుచేసుకుంది. పొలంలో పెట్టిన నాటు బాంబు పేలడంతో మేతకు వెళ్లిన పాడి గేదె తీవ్రంగా గాయ పడింది. భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో గ్రామస్తులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యా రు. గాయపడిన గేదెకు పశువైద్యులు చికిత్స అందిస్తున్నారు. అడవి జంతువుల కోసం ఏర్పాటు చేసిన నాటు బాంబు కావచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## నయనానందంగా నరసింహుని కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి)

నిర్మల్, జిల్లాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. భక్తులు చేసిన గోవిందా గోవిందా నామ స్మరణలతో ధర్మపురి క్షేత్రం పులకించిపోయింది.క్షేత్రంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ రామ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై మహేష్ ల పర్యవేక్షణలో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.

## పుష్కరాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ గోదావరి నదికి 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా పుష్కరాలు జరుగుతాయని వచ్చే 2027 గోదావరి పుష్కరాలకు సంబంధించి మన జిల్లాలో భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు అవసరమైన ఘాట్ నిర్మాణం, రోడ్డు విస్తరణ, లైటింగ్, ఇతర ఏర్పాట్లు, ఆలయాల అభివృద్ధి కు ప్రతిపాదనలు తయారు చేసి వీలైనంత త్వరగా సమర్పిస్తామని తెలిపారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ 2027 గోదావరి పుష్కరాలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రవహిస్తున్న గోదావరి నది తీరం వెంట ఉన్న ఘాట్లను, ఆలయాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అందుకు తగిన బందోబస్త్, భద్రత పార్కింగ్ స్థలాల పై పూర్తి స్థాయిలో పోలీస్ సిబ్బందిని నియమించి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ బి. రాజ గౌడ్ తో పాటు వివిధ శాఖల అధికారులు పంచాయితీ రాజ్ శాఖ, ఆర్ అండ్ బి శాఖ, విద్యుత్ శాఖ, ఇరిగేషన్, మిషన్ భగీరథ, సంబంధిత జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఆలయాల ఈవోలు, తహసీల్దార్ లు, ఎంపిడివోలు, పోలీసు శాఖ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణలకు ప్రభుత్వ ప్రోత్సాహం...

(మొదటి పేజీ తరువాయి)



అబ్దుల్ కలాం సూచించిన విధంగా పిల్లలు మంచి కలలు కని, వాటిని సాధించేందుకు కార్యాచరణ ప్రారంభించాలని మంత్రి సూచించారు. పిల్లల ఆలోచనలను పదును పెట్టేందుకు డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ కృషి చేస్తుందని అన్నారు.మంథని లోని యువకులు నూతనంగా తయారు చేసిన వ్యవసాయ పవర్ ఫీడర్, ఆధునిక హెల్మెట్ తయారి వంటి అనేక ఆవిష్కరణలు చేసేందుకు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు మంథని లో టీ వర్క్స్ ఆధ్వర్యంలో డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ పని చేస్తుందని ని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ టీ-వర్క్స్ యూనిట్ ను 7 నెలల క్రితం మంథని లో ప్రారంభించామని, ఇక్కడ పిల్లలు అనేక నూతన ఆవిష్కరణలు తయారు చేసేందుకు ఉత్సాహంగా ముందుకు వచ్చారని తెలిపారు. జిల్లాలో ముందస్తుగా 20 ప్రభుత్వ పాఠశాలల్లో ఏ.ఐ. ఆధారిత బోధన, కృత్రిమ మేధస్సు పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.మంథని లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏ.ఐ. వాడకం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించడంతో రాబోయే విద్యా సంవత్సరం నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఏ.ఐ. బోధకం జరిగేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని అన్నారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ఇన్నోవేషన్ ప్రోత్సహించే దిశగా ఎంఓయూ చేసుకునేందుకు ముందుకు వచ్చిన ఔత్సాహిక వేత్తలకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఉన్న రోజు వారి సమస్యల పరిష్కారానికి మన ఆవిష్కరణలు ఉపయోగపడాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టీ వర్క్స్ సి.ఈ.ఓ.జోగేందర్ , మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్ ఆరిపోద్దిన్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 3న చంద్రగ్రహణం సందర్భంగా రాములోరి ఆలయం మూసివేత

**సూర్య, ఇల్లందకుంట :**

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయాన్ని ఈనెల 3న చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం 7 గంటలకు ఆలయాన్ని మూసివేసి మరుసటి రోజు సంప్రోక్షణ అనంతరం ఉదయం 10 గంటలకు తెరవబడునని ఆలయ కార్యనిర్వాహణాధికారి కందుల సుధాకర్ ప్రకటన ద్వారా తెలియజేశారు. అలాగే ఈనెల 4న హోలీ వసంతోత్సవం సందర్భంగా స్వామి వారు గ్రామ దేవాలయం నుండి ఉదయం 9 గంటలకు ఊరేగింపుగా బయలుదేరి ప్రధాన దేవాలయాలకు ప్రవేశించిన అనంతరం స్వామివారికి నిత్యనిధి కార్యక్రమంతో పాటు వసంతోత్సవం, డోలోత్సవం జరుపబడునని తెలిపారు. కావున భక్తులు గమనించగలరని కోరుచున్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

ఆదివారం 1 మార్చి 2026




# మళ్లీ 101 కే దహన సంస్కారాలు

**- సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిల్ కీలక నిర్ణయం - ప్రజా సంక్షేమమే ధ్యేయంగా 12 తీర్మానాలకు ఏకగ్రీవ ఆమోదం**

**- సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి వెల్లడి**

సూర్య రాజన్న సిరిసిల్ల

కార్మిక క్షేత్రంలో 101 రూపాయలకే అంత్యక్రియల పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని మున్సిపల్ కౌన్సిల్ తీర్మానించింది. సిరిసిల్ల పురపాలక సంఘం సాధారణ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి అధ్యక్షతన శనివారం మున్సిపల్ కార్యాలయంలో జరిగింది. పట్టణ ప్రజల అవసరాలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా తదితర మౌలిక సదుపాయాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించిన 12 అంశాల ఎజెండాను ఈ సమావేశంలో ప్రవేశపెట్టారు. పాలకవర్గ సభ్యులతో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం ఈ 12 అంశాలకు సభ ఆమోదం తెలిపింది.ఈ సందర్భంగా చైర్ పర్సన్ శ్రీమతి జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ... కార్మిక క్షేత్రమైన సిరిసిల్ల పట్టణంలో మానవునికి లభించే అంతిమ సంస్కారాలు గౌరవప్రదంగా జరగాలనే సదుద్దేశంతో గత పాలకవర్గంలో ప్రవేశపెట్టిన 'రూ. 101 కే దహన సంస్కారాలు' పథకాన్ని పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటించారు. గతంలో కొన్ని అనివార్య కారణాల వల్ల నిలిచిపోయిన ఈ పథకాన్ని, ప్రస్తుత పాల కవర్గ మొదటి సమావేశంలో ప్రథమ అం శంగా చేర్చి తిరిగి ప్రారంభించాలని తీర్మానించినట్లు వెల్లడించారు.



పట్టణంలో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరచేందుకు 'స్పెషల్ శానిటేషన్ డ్రైవ్' నిర్వహణ కోసం 10 లక్షలు కేటాయించాలని, రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు నీటి ఇబ్బందులు తలెత్త కుండా వివిధ వార్డుల్లో పవర్ బోర్ల నిర్వహణ కోసం 10 లక్షలు కేటాయిస్తూ కూడా నిర్ణయం తీసుకున్నారు. పట్టణంలో స్ట్రీట్ లైట్ల నిర్వహణ, అందుకు అవసరమైన సామగ్రి (మెటీరియల్) కొనుగోలు కోసం 5 లక్షలు, పారిశుద్ధ్య నిర్వహణ సేవలకు అంతరాయం కలగకుండా ఉండేందుకు, చెడిపో యిన ట్రాక్టర్లు, బ్లేడ్ ట్రాక్టర్లు, ఆటోలు, జేసీబీలు తదితర మున్సిపల్ వాహనాలకు తక్షణమే మరమ్మతులు చేయించాలని నిర్ణయం తీసుకున్నారు. పట్టణ అభివృద్ధిని, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రవేశపెట్టిన ఈ 12 తీర్మానాలకు సంపూర్ణ మద్దతు తెలిపి, ఆమోదం పొందడానికి సహకరించిన మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, వైస్ చైర్మన్ దార్ల సందీప్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ ఖాదిర్ పాషా, కౌన్సిలర్లు, వివిధ విభాగాల మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతుల పొలాలు ఎండినా ఎవరూ పట్టించుకోరా?

సూర్య, తంగళ్లపల్లి



రైతుల పొలాలు ఎండిన ఎవరూ పట్టించుకోరా అని బిజెపి మండల అధ్యక్షుడు చెన్నమనేని శ్రీధర్ రావు అన్నారు. మండల కేంద్రంలో మండలంలోని రైతులతో కలిసి శనివారం రిలే నిరాహార దీక్షలు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాళేశ్వరం 11వ ప్యాకేజీ కెనాల్ పూర్తి కాకపోవడం వల్ల మండలంలోని రైతులకు నీరు అందడం లేదన్నారు. గత ప్రభుత్వం,ప్రస్తుత ప్రభుత్వం కూడా పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కాలువ పనులు పూర్తి చేసి మండలంలోని రైతులకు నీరు వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. అధికారులు ప్రజా ప్రతినిధులు సమస్యను పరిష్కరించాలన్నారు. లేనిచో ఆమరణ నిరాహార దీక్షకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు రాగుల రాజిరెడ్డి, రైతులు జీల కొమురయ్య, కట్కూరి తిరుపతి, క్యారం అంజయ్య, సోమిరెడ్డి మాధవరెడ్డి, ఎగుర్ల శ్రీనివాస్, గోరేటి పద్మ రెడ్డి, తౌంటి రాజయ్య, ఎగుర్ల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

సూర్య చందుర్తి



చందుర్తి మండలం నర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజున జాతీయ సైన్స్ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలు, డ్రాయింగ్ పోటీలు, వ్యాస రచన పోటీలు అలాగే సైన్స్‌కు సంబందించిన వర్కింగ్ మోడల్స్ ప్రదర్శించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జితేందర్, సైన్స్ ఉపాధ్యాయులు పావని, లక్ష్మణ్, ఉధ్యాయులు బాల్ రెడ్డి బనాజీ, ఈగ శ్రీనివాస్, మంద శ్రీనివాస్, సాగర్, అశోక్, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో సైన్స్ విజ్ఞానమేళ

సూర్య సిరిసిల్ల టౌన్



జాతీయ విజ్ఞాన దినోత్సవం పురస్కరించుకొని నారాయణ పాఠశాలలో సైన్స్ దేను నిర్వహించారు.సిరిసిల్ల పట్టణంలోని నారాయణ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థిని,విద్యార్థులచే సైన్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిరిసిల్ల మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ హాజరైనారు. విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలో రూపొందించిన వివిధ వైజ్ఞానిక వస్తువులను ప్రదర్శించి అత్యుత్త మ ప్రతిభను కనబరిచారు.ఈ ప్రదర్శనలో రోబోటిక్ అబ్ స్టకిల్ కారు,అబ్ స్టకిల్ఆబ్జెక్టివ్, న్యూటన్ గమనియమాలు, మానవ విసర్జక వ్యవస్థ,రక్త ప్రసరణ వ్యవస్థ,కాలేయం,గుండె వంటి శరీర ప్రధాన భాగాల పనితీరు,కాలుష్య నివారణ, ఆమ్ల వర్షాల ప్రభావము, కార్బోహైడ్రేట్ల నిర్ధారణ వంటి పలు అంశాలు చూపరులను ఆకట్టుకున్నాయి.అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ విద్యార్థుల యొక్క సృజనాత్మకత శక్తి వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఈ విజ్ఞాన ప్రదర్శన ఒక మంచి ఉదాహరణ అని వారు విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల ఏజీఎం అన్నం చైతన్య రావు, ఆర్ఐ చీటీ సత్యం రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదన శాంతి కిరణ్,డీన్ నవీన్ కుమార్,అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పాసికంటి రాజేశం ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రాఘవేంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో సైన్స్ డే వేడుకలు

**- 400 ప్రాజెక్టులతో విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన**

**- ప్రముఖుల ప్రశంసలు**

సూర్య, ముస్తాబాద్



జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రోజున రాఘవేంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో విద్యార్థులు ఉత్సాహభరితంగా సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అన్ని సబ్జెక్టులను సమన్వయం చేస్తూ సుమారు 400 ప్రాజెక్టులను ప్రదర్శించారు. చిన్నారుల సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ సైన్స్ ఫెయిర్‌కు ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి నిమ్మల రాజిరెడ్డి, ముస్తాబాద్ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ అంజి రెడ్డి, ఉప సర్పంచ్ విజయ్,వార్డు సభ్యులు హాజరయ్యారు.వారు విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించి ప్రశంసలు కురిపించారు.మండల విద్యాధికారి మాట్లాడుతూ...విజ్ఞాన దినోత్సవం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.సర్పంచ్, సెస్ డైరెక్టర్లు,విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించే వేదికగా ఈ సైన్స్ ఫెయిర్ నిలిచింది.ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ నరేష్, హెడ్‌మాస్టర్ మంజుల, ఉపాధ్యాయులు అపర్ణ,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్కాన్‌పేటలో కన్నుల పండువగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

సూర్య,ఇల్లంతకుంట



మండలంలోని ముస్కాన్ పేట గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా కన్నుల పండువగా జరిగింది.శనివారం స్వామివారి కళ్యాణ మహోత్సవం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా దేవాలయ స్థాపన, నిర్మాణ విశేషాలు, చరిత్ర అంశాలతో రూపొందించిన గుడి చరిత్ర గ్రంథాన్ని ఆవిష్కరించారు. సర్పంచ్ భాస్కర్ రెడ్డి గ్రంథాన్ని విడుదల చేయగా, తొలి ప్రతిని పున్నం దేవవ్వ-రాజేశం దంపతులు స్వీకరించారు. వారు ఆలయానికి రూ.10,016లను విరాళంగా అందజేశారు. కళ్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బద్దం హనుమంత రెడ్డి, కమిటీ సభ్యులు, పురోహితులు లక్ష్మీనరసింహా స్వామిదాస్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పట్టుదలతో చదవాలి

**- కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్ - అలరించిన ఫేర్వెల్ పార్టీ వేడుకలు**

సూర్య రుద్రంగి

విద్యార్థులు పట్టుదలతో చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్ అన్నారు. శనివారం రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ముఖ్యంగా పదవతరగతి విద్యార్థులకు పరీక్ష సమయం దగ్గర పడుతుండటంతో కష్టపడి చదివి అధిక మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకురావాలన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు చూపరులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు, కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీలక్ష్మీ నరసింహస్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్

**- పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు - అధికారులు సమన్వయంతో పని చేయాలి**

**- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**





**సూర్య ధర్మపురి**

ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్స వాలలో భాగంగా శనివారం జరిగిన స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ఆనవాయితీగా జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. దేవస్థాన రీతిలో ఆలయ అర్చ కులు, వేద పండితులు కలెక్టర్ దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకున్న వారిని ఆశీర్వచన మండపంలో శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రజలందరికీ ఆధ్యాత్మిక శాంతి, ఆయురారో గ్యాలు ప్రసాదించాలని, ధర్మపురి శ్రీ లక్ష్మీనర సింహ స్వామి దివ్య ఆశీస్సులు జిల్లా ప్రజలం దరికి కలగాలని ఆకాంక్షించారు. బ్రహ్మోత్స వాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. శానిటేషన్, పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం చేపట్టాలని, భక్తుల అధిక రద్దీని దృష్టిలో ఉంచు కొని సురక్షిత త్రాగునీటి సౌకర్యం సమృద్ధిగా కల్పించాలని సంబంధిత అధికారు లను ఆదే శించారు. అధికారులు సమన్వయం తో పని చేస్తూ భక్తు లందరికీ అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, కౌన్సిలర్లు, దేవస్థాన కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, కమిటీ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు, దేవస్థాన ఈవో సంకటాల శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడివోలు, పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీ నీట్ ఒలింపియాడ్ ఎగ్జామ్స్‌లో అభ్యాస విద్యార్థుల ప్రభంజనం

**- అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



**సూర్య జగిత్యాల**

ఆల్ ఇండియా ఎల్ఎఫ్ఎంఓపై 2025-26 ఐఐ టి నీట్ ఒలంపియాడ్ ఎగ్జామ్స్‌లో ఆల్ ఇండి యా ర్యాంకులు సాధించిన అభ్యాస పాఠశాల విద్యార్థులను ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అభినందించారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నేషనల్ సెకండ్ ర్యాంక్ సాధించిన విద్యార్థులు ప్రాక్యత్, రాజే శ్వరి, శ్రీ వరాలిక, సహస్ర, అశ్రీత్, శ్రీజిత్, భువన్, థర్డ్ ర్యాంక్ సాధించిన విద్యార్థులు శ్రీయన్ మహీదర్ రెడ్డి, మణికంఠ, శ్రీ కారుణ్య, అదేవిదంగా స్కాలర్ స్ప్రింట్ అవార్డు అఫ్ ఎక్స లెన్స్ అవార్డు ఏడవ తరగతి విద్యార్థిని హంసిని పొందడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్, మెమొంటోలు, సర్టిఫికెట్లు అందించడం జరిగింది. ఈ ర్యాంకులు సాధించి న విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ విద్య, ఆరోగ్యం అనేది విద్యార్థులకు చాలా అవసరం అని అన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే విద్యపై శ్రద్ధ పెరుగుతుం దని అన్నారు. ఐఐటి నీట్ ఎగ్జామ్స్‌లో పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు అవగాహన కల్పించ డం చాలా అభినందించవలసిన విషయం అన్నా రు. స్కూల్ యాజమాన్యం ఐఐటీ నీట్ ఎగ్జామ్స్ విషయంలో విద్యార్థులకు పోటీతత్వం ఇప్పటి నుండే తెలియజేయడం అభినందించే విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో పాటు స్థానిక కౌన్సిలర్ కోరుకంటి రాము, మాజీ కౌన్సిలర్ కొలగాని సత్యం, మాజీ కోఆప్షన్ శ్రీనివాస్, పాఠశాల కరస్పాండ్ భోగ రవి ప్రసాద్, శ్రీదేవి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## చట్టాలపై అవగాహనతోనే ఉజ్వల భవిష్యత్తు

**- సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు**




**సూర్య మెట్‌పల్లి**

చట్టాలపై అవగాహనతోనే ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుందని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీనేజ్ దశలోనే ప్రతి విద్యార్థి జనరల్ నాలెడ్జి, కరెంట్ అఫైర్స్‌తో పాటూ పోక్సో యాక్ట్, ఐటి యాక్ట్, మోటర్ వెహికిల్ యాక్ట్ లాంటి చట్టాలను కూడా అధ్య యనం చేయాలని సూచించారు. పిల్లలకు, విద్యార్థులకు చట్టాలు ఏంటి అంటే కుదరదని హెచ్చరించారు. చట్టాలు అతిక్రమిస్తే శిక్షలు తప్పవని అన్నారు. అనంతరం డ్రగ్స్ నియంత్రణ పై విద్యార్థులు ప్రదర్శించిన నాటిక అలరిం చింది. అనంతరం న్యాయమూర్తిని ఉపాధ్యాయ బృందం శాలువా కప్పి సన్మానించారు. ఈ సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీని వాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, రిటైయి నర్ లాయర్ నల్ల రాజేందర్, న్యాయవాదులు కోటగిరి వెంకట స్వామి, ఓగులపు శేఖర్, ఒజ్జెల శ్రీనివాస్, రాంపల్లి జగన్, తెడ్డు ఆనంద్, ఆకుల సురక్ష, ఆకుల మానస, గురిజెలా గోపి, సామ అనిరుద్, తలారి రాజశేఖర్, బాస రాములు, ద్యావని సత్య నారాయణ, గడ్డం ప్రశాంత్ రెడ్డి, తరి పురుషోత్తం, ప్రధాన ఉపాధ్యాయులు నారా యణ, ఉపాధ్యాయులు సవిత, శారద, రవీందర్, మోహన్, సురేష్, నవీన్, దామోదర్, లక్ష్మి నారా యణ, రాజేంద్రప్రసాద్, హరిప్రసాద్, జ్ఞానేశ్వర్ ఉన్నారు.

## సీతారామ కళ్యాణ మహోత్సవానికి హాజరు కావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణ ధరూర్ క్యాంప్ కోదండ రామాలయం, విద్యానగర్ రామా లయం ఆలయ కమిటీ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే నివాసంలో కలిసి సీతారామ కళ్యాణ మహోత్సవానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమీండ్ల శ్రీనివాస్, గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు బోయినపల్లి ప్రశాంత్ రావు, కోరుకంటి రాము, నాయకులు ఆరుముల్ల పవన్, హరీష్, స్వామి, జలంధర్ రావు, అశోక్ రావు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి ఎమ్మెల్యే సంజయ్ ప్రత్యేక పూజలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం తక్కలపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ గౌడ సం ఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతి ష్ఠాపన, బోనాల పండుగ పట్నాలు మహోత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్జ సంయ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు గ్రామ నాయకులు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌కి ఘన స్వాగతం పలికి,శాలువాతో సత్కరించారు. కార్య క్రమంలో గ్రామ మండల నాయకులు,గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌కు సన్మానం

**సూర్య మెట్‌పల్లి**



బంటుపేట మాల సంఘం బంటుపేట యువసేన అధ్యక్షులు బిట్లుగు కార్తిక్ ఆధ్వ ర్యంలో మున్సిపల్ చైర్మన్‌ను ఘనంగా సన్మానించారు. శనివారం పట్టణంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వ కంగా కలిసిన సభ్యులు చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపారు. బంటుపేట కాలనీలో వాటర్,సిసి రోడ్ లు,మురికి కాలువల సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో కారం నరేష్,బోలుమల్ల సుమన్, సోగల మల్లేష్. జంగం విజయ్, కంబ అశోక్, దొంగేరి హైందవ్ పాల్గొన్నారు.

## జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘ డైరీ ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లా వసతి గృహ సం క్షేమ అధికారుల సం ఘ డైరీని జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభి వృద్ధి అధికారి కే.రాజ్ కుమార్ జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ జి.సునీతతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జి వోస్ జగి త్యాల జిల్లా అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ట్రెజరర్ ఎం.డి సాజిద్ బాబా, సంక్షే మ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కే. శ్రీనివాస్ నాయక్, సెక్రటరీ వి.రాజేష్, జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్య గ్లోబల్ స్కూల్లో సైన్స్ డే వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని సూర్య గ్లోబల్ పాఠశాలలో జాతీయ సైన్స్ డే సందర్భంగా శనివారం విద్యార్థులు రూపొందించిన సుమారు 250 సైన్స్ ఎగ్జిబిట్స్ సందర్శకులను ఆకట్టుకు న్నాయి. చిన్నారులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ పర్యావరణం, టెక్నాలజీ, శక్తి సంరక్షణ, స్మార్ట్ మోడల్స్ వంటి విభాగాల్లో వివిధ శాస్త్రీయ నమూనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి చంద్ర కళ మాట్లాడుతూ, విద్యార్థి జీవితంలో సైన్స్‌పై ఆసక్తి పెంపొందితే పరి శోధనాత్మక ఆలోచనలు అభివృద్ధి చెందుతాయని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగడానికి ఇది బలమైన పునాది అవుతుందని తెలిపారు. మోటా ర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రమీల మాట్లాడుతూ... చదువుతో పాటు పిల్లల సమగ్ర అభివృద్ధికి సైన్స్, మ్యాథ్స్ టాలెంట్ ఎగ్జిబిషన్లు ఎంతో అవసరమని, ఇవి విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచుతాయని పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు మాట్లాడుతూ సి వి రామన్ జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు ముందుకు రావాలంటే సైన్స్ విద్య కీలక పాత్ర పోషిస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరిచరణ్ రావు, మౌనిక రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# రోడ్డు భద్రత నిభందనలు పాటించాలి

**- ఏసిపి గజ్జి కృష్ణ**

**సూర్య - పెద్దపల్లి రూరల్**




రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను, ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ఏసిపి గజ్జి కృష్ణ అన్నారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ఏసీపి ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్' (ూతీతీఱఙవ చాశ్రీఱఙవ) రహదారి భద్రతా కార్యక్రమం రెండవ ఫేజ్ లో భాగంగా మండలం లోని పెద్దకల్వల డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాల పాటింపు మరియు క్రమశిక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ వాహనాలు ఎల్లప్పుడూ రహదారికి ఎడమ వైపు లేన్‌లోనే ప్రయాణించాలి. లేన్‌లను క్రమబద్ధంగా పాటించడం ద్వారా ట్రాఫిక్ సాఫీగా సాగడమే కాకుండా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు . సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. అలాగే మత్తు పదార్థాలు దూరంగా ఉండి , లక్ష్యం వైపు పయనించాలని అన్నారు. వాహనాలను అధిగమించేటప్పుడు కేవలం కుడి వైపు నుండి మాత్రమే ఓవర్‌టేకింగ్ చేయాలని, ఎడమ వైపు నుండి ఓవర్‌టేక్ చేయడం నిబంధ నలకు విరుద్ధం మాత్రమే కాకుండా అత్యంత ప్రమాదకరమని, ముందున్న వాహనాన్ని దాటే ముందు తగినంత దూరం, భద్రతా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ పోలీసులు భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తూ, రహదారులపై భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సి ఐ లు ప్రదీప్ కుమార్, సుల్తానాబాద్ సి ఐ సుబ్బారెడ్డి, ఎస్ ఐ లక్ష్మణ్ రావు, ప్రిన్సిపల్ లక్ష్మీ నర్సయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ టైలర్స్ డే వేడుకలు

**-మేరపల్లిలో పేద మహిళకు నిత్యావసర సరుకులు అందజేత**

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని బొంపల్లి గ్రామ పంచాయతీ అనుబంధగ్రామం మేర పల్లిలో శనివారం ప్రపంచ టైలర్స్ డే ను జరుపుకుని స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. రాష్ట్ర మేరు సంఘం నాయకుడు కీర్తి రాజయ్య ఆద్వర్య ంలో మేరపల్లికి చెందిన పేద కుటుంబీకురాలైన మంథని అనిత కుట్టు మిషన్ తో కుట్టుపనిపై ఆధారపడి జీవిస్తుండడంతో ఆమే పరిస్థితిని గమనించి టైలర్స్ డె సందర్భంగా ముత్తారం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కీర్తి రాయగట్టు ఆర్థిక సహాయంతో నిత్యావసర సరుకులతో పాటు 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొలుగూరి శ్రీనివాస్ , నర్సయ్య ,లక్ష్మయ్య , శ్రావణ్ , వెంకటెష్ , మంథని అనిత, లత, సరిత, పుష్పలత, నర్సమ్మ , ఐలమ్మ పాల్గొన్నారు.

## టీబీ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి

**- స్టేట్ ఇంపాక్ట్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస్**

**సూర్య ముత్తారం**



టీబీ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని స్టేట్ ఇం పాక్ట్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. ముత్తారం మండ లంలోని ఓడేడు, మచ్చుపేట గ్రామాల్లో శనివారం టీబీ (క్షయ) వ్యాధిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా టీబీ స్టేట్ ఇంపాక్ట్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస్ టీబీ ఛాంపియన్లను కలిసి మారుతున్న చికిత్స పద్ధతులు, వ్యాధి నిర్ధారణపై చర్చించారు. టీబీ స్టేట్ ఇంపాక్ట్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస్, వైద్యాధికారి డాక్టర్ అమరేందర్‌రావు మాట్లాడుతూ.. రెండు వారాల కంటే ఎక్కువ దగ్గు లేదా జ్వరం ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని, పాజిటివ్ వస్తే భయపడకుండా మందులు వాడాలని సూచించారు. బాధితులను దూరం పెట్టకుండా ప్రేమతో చూడాలని, ప్రభుత్వ కేంద్రాల్లో ఉచితంగా మందులు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన ఇన్-ఛార్జ్ బొల్లం దీప్తి, హెల్త్ సూపర్వైజర్ రమాదేవి, వైద్య సిబ్బంది సుజాత, లత, రజిత, కల్పన, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా జాతీయ వైజ్ఞాన దినోత్సవం

**సూర్య ధర్మారం**



ధర్మారం ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో శనివారం జాతీయ వైజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా 134 నమూనాలతో సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించారు .సైన్స్ క్విజ్, రంగోలి, వాదోప వాదాలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ప్రధానోపాధ్యా యులు ఈరవేని రాజ్‌కుమార్ అధ్యక్షత వహించగా, సైన్స్ ఉపాధ్యాయులు కే. నరేంద్ర బాబు, డి. శ్రీలత, కే. జ్యోతి, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడమే లక్ష్యమని పాఠశాల వర్గాలు తెలిపారు.

## ఇన్నోవేషన్ ఎక్స్‌పో 26లో మోడల్ స్కూల్ విద్యార్థుల వినూత్న ప్రయోగం

**సూర్య ముత్తారం**



మంథనిలో టీ-వర్క్స్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇన్నోవేషన్ ఎక్స్‌పో 26'లో ముత్తారం మండలం దరియా పూర్ తెలంగాణ మోడల్ స్కూల్ విద్యా ర్థులు వినూత్న ప్రయో గంను ప్రదర్శి ంచారు. తక్కువ వ్యయంతో అపరిశుభ్ర నీటిని శుద్ధి చేసే 'బడ్జెట్ ఫ్రెండ్లీ వాటర్ బాటిల' నమూనాను విద్యార్థులు ప్రదర్శించగా, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, టీ-వర్క్స్ సీఈఓ జోగిందర్ తనికెళ్ళ, ఎంఈఓ హరి ప్రసాద్ పరిశీలించి, ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డా. కేసరి సంతోష్ కుమార్ మాట్లా డుతూ.. గ్రామీణ ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా ఇలాంటి తక్కువ ఖర్చుతో కూడిన ఆవిష్కరణలను రూపొందించడంలో టీ-వర్క్స్ ప్రోత్సాహం ఎంతో ఉందని, మంథనిలో ఈ ఎక్స్‌పో ఏర్పాటు చేయడం స్థానిక విద్యా ర్థులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ ప్రదర్శన సందర్శకుల నుండి విశేష స్పందన లభించింది.

## 36 ఏళ్ల సేవలకు ఘన వీడ్కోలు ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో సన్మానం

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



సింగరేణి సంస్థలో ముప్పది ఆరున్నర సంవత్సరాల పాటు విశిష్ట సేవల ంధించి ఈ నెలాఖరుతో ఉద్యోగ విరమణ పొందిన ఆర్జీ3 ఓసీ1 సీనియర్ ఈపీ ఆపరేటర్ బోగ రామ స్వామి లక్ష్మి, ఎలక్ట్రికల్ ఛార్జ్ హ్యాండ్ వింజమూరి అంజయ్య కృష్ణవేణి దంపతులను ఓసీ1 ఆపరేషన్స్ సైట్ ఆఫీస్‌లో ఘనంగా సన్మాని ంచారు. సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్ర మంలో ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ప్రధాన పాత్ర పోషించారు. బోగ రామస్వామి తన సేవా కాలంలో అందరితో కలివిడిగా మెలుగుతూ, ఎలాంటి వివాదాలకు దూరంగా సౌమ్య స్వభావ ంతో విధులు నిర్వర్తించి 2019లో ఉత్తమ ఆపరేటర్‌గా ఎన్నికై ప్రశంసలు అందుకు న్నారు.ఎలక్ట్రికల్ ఛార్జ్ హ్యాండ్‌గా పనిచేసిన వింజమూరి అంజయ్య గనిలో ఎలక్ట్రికల్ షట్‌డౌన్ సమస్యలు తలెత్తిన అత్యవసర సమయాల్లో కీలకంగా వ్యవహరించి సేవలు అందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన విధా నాన్ని కూడా నాయకులు ప్రశంసించారు. గని అధికారులు, ఏఐటీయూసీ సహా అన్ని కార్మిక యూనియన్ల ప్రతినిధులు, వివిధ సెక్షన్లకు చెందిన తోటి ఉద్యోగులు, బంధువులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని శాలువాలు, కండువాలతో సన్మానించి జ్ఞాపికలు, బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి, రామచంద్రరావు, జక్కుల చంద్రయ్య, కె. రవికుమార్, జంజర్ల తిరుపతి, బండారి చంద్రశేఖర్, నాగరాజు, గంధం శ్రీనివాస్, కృష్ణ, రమేష్ రావు తదితరులు పాల్గొన్నారు

## కార్పొరేటర్ మందల రమ కిషన్ రెడ్డిని సన్మానించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల హరీష్ రెడ్డి

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లను శనివారం వారి నివాసాలకు వెళ్లి రాష్ట్ర నాయకులు వ్యాల హరీష్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా 16వ డివిజన్ కార్పొరేటర్ మందల రమ కిషన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాలిత్య రవి నాయక్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మేడి సదానందం, నాయకులు కటకం సతీష్, రెంటాల సంపత్ రెడ్డి, తీగల సుజాత, చందుపట్ల సునీల్ ప్రతాప్ రెడ్డి, హాస్పిటల్ కుమార్, జనగామ శేఖర్, ఆకుల నవీన్, అవనిగంటి శ్రావణ్ కుమార్, విక్కీ, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం సందర్భంగా పార్టీ బలోపేతానికి కలిసి పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## కస్తూర్బా విద్యాలయంలో అబ్బురపరిచిన సైన్స్ ప్రదర్శనలు

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కెజిబివి)లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థినులు ప్రదర్శించిన సైన్స్ ప్రయోగాలు అందరినీ అబ్బురపరిచాయి. బయోసైన్స్ టీచర్ తోట రాధిక పర్యవేక్షణలో విద్యార్థినులు రూపొందించిన మానవ అవయవాల ఆకృతులు, వివిధ రకాల శాస్త్రీయ నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ (ఎస్.ఓ) స్వప్న ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి ఇలాంటి ప్రదర్శనలు ఎంతో తోడ్పడతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వివేకానంద విద్యానికేతన్‌లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**



భగత్ నగర్ వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో డా. సి.వి రామన్ జయంతిని పురస్కరించుకొని "బ్రెయిన్ రెయిన్" పేరుతో అన్ని సబ్జెక్టుల వారీగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు వర్కింగ్ మోడల్స్,మోడల్స్‌ని ప్రదర్శిస్తూ కార్యక్రమాన్ని తిలకించడానికి వచ్చిన అతిథులకు,తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, వివిధ తరగతుల విద్యార్థులకు వారు చేసిన మోడల్స్ గురించి చక్కగా వివరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విద్యాసంస్థల చైర్మన్, కార్పొరేటర్ కొమరయ్య సొగాని ప్రారంభోత్సవం చేసి,చిన్నారుల ప్రదర్శనను తిలకించి,బాల్యం నుంచే చిన్నారుల్లో తార్కిక ఆలోచనలు,వారి ఆసక్తిని గమనించి సృజనాత్మకతను అందుకునేలా తరగతిలో బోధన చేయడంలో విద్యానికేతన్ ఎప్పుడు ముందుంటుందని,అలాగే ప్రదర్శనలను చేసిన చిన్నారులను ఉపాధ్యాయులను అభినందించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మిథున్ జే మిస్త్రి,వైస్ ప్రిన్సిపాల్ సాగర్ సర్కార్,ఏవో తుంగాని సంపత్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు సైన్స్ పరిశోధనలలో ముందుండాలి

**సూర్య కరీంనగర్ టౌన్**



జాతీయ సైన్స్ దినోత్సవంను పురస్కరించుకొని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కరీంనగర్ నందు భౌతిక, రసాయనశాస్త్ర విభాగాలు సంయుక్తముగ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కెప్టెన్ డా.బి. మధుసూదన్ రెడ్డి ప్రిన్సిపాల్ (రిటైర్డ్ ) మాట్లాడుతూ గడిచిన అర్థ శతాబ్దిలో మహిళలు శాస్త్ర పరిశోధన రంగాలలో వెనుకబడియున్నారని అందుకే భారత ప్రభుత్వము ఈ సంవత్సరం సైన్స్ దినోత్సవ ముఖ్య అంశముగా వికసిత భారత్ లక్ష్యంగాసైన్స్‌లో మహిళలు అనే అంశాన్ని తీసుకుందని తెలియజేసారు. మహిళలు అన్ని రంగాలలో దూసుక పోతున్న ఈ కాలంలో శాస్త్ర పరిశోధన రంగాలలో కూడా చురుకుగా పాల్గొని ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి అని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి.వరలక్ష్మి మాట్లాడుతూ సర్ సి.వి.రామన్ భారత దేశంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో చేసిన కృషిని గుర్తుచేశారు. నేటి యువత అదే స్ఫూర్తిగా రాబోయే దశాబ్దంని శాస్త్ర పరిశోధనలలో మహిళా దశాబ్దంగా నిలపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం డా.శ్రీనివాస్ రెడ్డి,డా.మొగిలి,డా.మనోజ్, డా.విద్య, జ్యోస్న, తిరుపతి, సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నారం జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**సూర్య మానకొండూరు**



సర్ సి.వి. రామన్ జ్ఞాపకార్థం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు భౌతిక, రసాయన, జీవ శాస్త్రాలకు సంబంధించిన అనేక వర్కింగ్ మోడల్స్ ప్రదర్శించి ఆకట్టుకున్నారు. మధ్యాహ్నం భౌతికశాస్త్ర, జీవశాస్త్ర క్విజ్ నిర్వహించి బహుమతులు అందించారు.ముఖ్య అతిథులు గ్రామ సర్పంచ్ బొట్ల స్వరూప, ఆదర్శ పాఠశాల చైర్మన్ పుట్ట భూమిక, మాజీ సర్పంచ్ బొట్ల కిషన్ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఎదగాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు నలుమాసు సుదర్శనం అభినందనలు తెలిపారు.సైన్స్ ఉపాధ్యాయులు కొండ శైలజ, కూర శ్రీనివాస్, నలుమాచు చంద్రశేఖర్, వొలాద్రి జయేంద్ర రెడ్డి మార్గనిర్దేశం చేయగా, ఉపాధ్యాయులు దూడం శ్రీనివాస్, కోటగిరి వీరాచారి, మరి జయపాల్ రెడ్డి, మమత, ఆవుదుర్తి శైలజ, మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 49 వ డివిజన్ కార్పొరేటర్ అన్నం లక్ష్మి ప్రకాష్ సన్మానించిన అమిరిశెట్టి భూమిరెడ్డి

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ పట్టణంలో ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో 49వ డివిజన్ కార్పొరేటర్గా విజయం సాధించిన సందర్భంగా లక్ష్మి ప్రకాష్‌ని వారి నివాసంలో శనివారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన సంఘాల సమితి అధ్యక్షులు అమిరిశెట్టి భూమిరెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు దేశెట్టి శ్రీనివాస్, బిజెపి మండల అధికార ప్రతినిధి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్‌లో సైన్స్ దినోత్సవ వేడుకలు

**సూర్య హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మన జీవితాల్లో శాస్త్ర విజ్ఞానానికి ఉన్న ప్రాముఖ్యతను గుర్తు చేస్తుందని, శాస్త్రం లేకుండా ఈ ఆధునిక ప్రపంచాన్ని ఊహించలేమని, విద్యుత్, మొబైల్ ఫోన్, ఇంటర్నెట్, వైద్యం ఇవన్నీ శాస్త్ర విజ్ఞాన ఫలితాలే అని అన్నారు. శాస్త్రం అనేది కేవలం పుస్తకాలలో ఉన్న విషయం కాదని, ప్రశ్నించడం, పరిశీలించడం, ప్రయోగాలు చేయడం, కొత్త ఆలోచనలు తీసుకురావడం ఇవే నిజమైన శాస్త్ర లక్షణాలని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రాజెక్టులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విన్నర్స్‌లో నేషనల్ సైన్స్ డే సెలబ్రేషన్స్

**సూర్య రామడుగు**



రామడుగు మండలం విన్నర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నేషనల్ సైన్స్ డే సెలబ్రేషన్స్‌ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆయుష్ ఆఫీసర్ డా. రజిత, ఆయుష్ స్టాఫ్ మెంబర్ శ్రీహర్ష, ఎక్స్ సర్పంచ్ పంజాల ప్రమీల జగన్మోహన్ గౌడ్,వార్డు మెంబర్ శ్రీపెల్లి అర్చన, పేరెంట్ కమిటీ అధ్యక్షుడు కిన్నెర వీరశేఖర్,పేరెంట్ కమిటీ మెంబర్స్,పేరెంట్స్ పాల్గొని విద్యార్థిని విద్యార్థుల ప్రాజెక్టులను ఎంతో ఆసక్తిగా తిలకించారు.వారి ప్రాజెక్టులను చూసి వారి మేధస్సుని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పంజాల జగన్ మోహన్ గౌడ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు తల్లితండ్రులు పాల్గొన్నారు.

## కేంబ్రిడ్జ్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవవేడుకలు

**సూర్య-మానకొండూర్**



శనివారం నేషనల్ సైన్స్ డే సందర్భంగా మానకొండూరు మండల కేంద్రంలోని కేంబ్రిడ్జి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్, ప్రిన్సిపల్ అంజలి, శ్రీనివాస్ మాట్లాడుతూ నేషనల్ సైన్స్ డే యావత్ ప్రపంచం మరిచిపోలేని రోజు అన్నారు. సర్ సి.వి రామన్ చేసిన కృషికి నోబుల్ బహుమతి లభించిందన్నారు.ఈ రోజే రాముని ఎఫెక్ట్  కనుక్కోవడం జరిగిందని వారుగుర్తు చేశారు.ఈ సందర్భంగా పిల్లలు వివిధ సైన్స్ ప్రాజెక్టులు వాటర్ సైకిల్,మ్యాగ్నెటిక్స్ స్లైమ్,కెమికల్ రియాక్షన్,సోలార్ సిస్టం,కిడ్నీ ఫంక్షన్,వాటర్ ప్యూరిఫైడ్, నెంబర్ పార్క్,ఆపరేషన్ సింధూర్,వాటర్ డిస్పెన్సరీ లాంటి అనేక సైన్స్ ప్రదర్శనను ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గీతా,సువర్ణ, సునంద, నర్మదా, చందన, సుధ, మౌనిక, మంజుల, కే.శ్రీనివాస్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

**సూర్య  మెట్‌పల్లి రూరల్**



మండలంలోని మేడిపల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల జడ్పిహెచ్ఎస్ సైన్స్ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు రియో స్టాట్,ఎలక్ట్రో ప్లేటింగ్, న్యూటన్ మొదటి నియమం, లీనియర్ మూమెంటం, ఆక్సిజన్ ప్రాముఖ్యత, డైనమో మోటార్ మొదలైన ప్రయోగాలు చేసి అబ్బురపరిచారు. జీవశాస్త్ర చార్టులు మరియు హైడ్రోజన్ బెలూన్ ప్రయోగం అందరికీ చాలా బాగా నచ్చింది. తదుపరి సైన్స్ దినోత్సవ ప్రాధాన్యతను విద్యార్థులు వివరించారు.సైన్స్ దినోత్సవాన్ని ఎందుకు నిర్వహిస్తారని సైన్స్ ఉపాధ్యాయులు పుప్పాల నాగన్న,పి. శ్రీదేవి వివరించారు.అనంతరం విద్యార్థులకు సైన్స్ ప్రత్యేక క్విజ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు సిహెచ్ నాగమణి,ఉపాధ్యాయులు శ్రీదేవి, పద్మలత, పి.నాగన్న, జ్యోతి, భీమన్న, సొప్పరి శ్రీనివాస్, లక్ష్మి తదితరులుపాల్గొన్నారు.

## విద్యాసంస్థల్లో సైన్స్ దినోత్సవ వేడుకలు

**సూర్య హుజురాబాద్**



శాస్త్రవేత్త సర్ సివి రామన్ జయంతిని పురస్కరించుకొని శనివారం హుజురాబాద్ ప్రాంతంలోని పలు ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హుజురాబాద్ పట్టణంలోని న్యూ శాతవాహన హైస్కూల్‌లో శనివారం సైన్స్ దేని పురస్కరించుకొని సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు తయారు చేసిన పలు సైన్స్‌కు సంబంధించిన అంశాలను ప్రదర్శనకు పెట్టారు. సింగాపూర్‌లోని వివిఎస్ ఆర్ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ తాళ్లపల్లి అజయ్ కుమార్ సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి సివి రామన్ చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో వకులాభరణం వెంకటేశ్వర్లు, పరాంకుశం కిరణ్ కుమార్, షాహిన్ రిజ్వాన, రాజయ్య, శిరీష, సరిత, అరుణ, వెన్నెల, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ డే వేడుకలు

**సూర్య చొప్పదండి**



చొప్పదండి జిల్లా పరిషత్ బాలురఉన్నత పాఠశాలలో సర్ సివి రామన్ జన్మదినం పురస్కరించుకొని ఘనంగా సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇన్చార్జి హెచ్ఎం జలీల్ మాట్లాడుతూ సైన్స్ కేవలం పాఠ్యపుస్తకాలలో ఉండే విషయం కాదని,అది ప్రశ్నించడాన్ని, పరిశీలించడాన్ని, పరిశోధించడాన్ని నేర్పే జీవన విధానం అన్నారు. ఎందుకు ఏమిటి ఎలా అనే ప్రశ్నలే సైన్స్‌కి మూలం అన్నారు.విద్యార్థులు చిన్న చిన్న ప్రయోగాలు చేయాలని,విజ్ఞాన ప్రదర్శనల్లో పాల్గొనాలని, శాస్త్రవేత్తల జీవిత చరిత్రలు చదవాలన్నారు.మన దేశం విజ్ఞాన శక్తిగా ఎదగాలంటే విద్యార్థులు యువత ముందుకు వచ్చి తమలోని శాస్త్రవేత్తలను మేల్కొలిపితే భవిష్యత్తు భారతం ప్రపంచానికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. విజ్ఞానాన్ని గౌరవించండి, సందేహాలను ఆహ్వానించండి, ఆవిష్కరణలను ఆరంభించండి అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలను ప్రదర్శించి క్విజ్,వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఇట్టి కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు వీరేందర్, షరీఫ్,హరిత, శ్రీలత,షరీఫ్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ పరిశోధనలతో అభివృద్ధి

**సూర్య హుజురాబాద్ రూరల్**



శాస్త్రీయ పరిశోధనలు మానవ అభివృద్ధికి ఎంతో తోడ్పడుతాయని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కందుకూరి శంకర్ అన్నారు. శనివారం హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా 6వ జాతీయ ఇన్నోవేషన్ ఇన్ ఇంజనీరింగ్, టెక్నాలజీ కాన్ఫరెన్స్ జరిగింది. ఈ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ...భౌతిక శాస్త్రము ఇంజనీరింగ్ విద్యకు పునాది వంటిదన్నారు. సర్ సివి రామన్ "రామన్ ఎఫెక్ట్"ను కనుగొన్నారని అన్నారు. రామన్ కనుగొన్న విషయాలకు ప్రయోగపూర్వకమైన నిరూపణలు ఉన్నాయని, వీటి ఫలితాలు సమాజానికి ఎంతో ఉపయోగపడ్డాయని అన్నారు. కళాశాల రిజిస్ట్రార్ డాక్టర్ రాజేశ్వర రావు మాట్లాడుతూ... విద్యార్థులు తమ ఆలోచనలను ప్రాజెక్టు రూపంలో చేయాలని అన్నారు. విద్యార్థులకు ఏమైనా సహాయ, సహకారాలు కావలసి వస్తే అధ్యాపకుల సేవలను తీసుకోవాలని అన్నారు.విద్యార్థి తమ ఆలోచనలను ఇతరులకు చెప్పటంలో ఎటువంటి సంకోచం ఉండరాదన్నారు. కళాశాల డీన్ అకాడమిక్స్ డాక్టర్ జి. మల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు తాము నేర్చుకున్న విషయాలను ఆధారముగా చేసుకొని సమాజానికి ఉపయోగపడే పరికరాలు తయారు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డీన్,డా.యోగేష్, కో ఆర్డినేటర్ డా.ఎస్.రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్‌కు మెప్మా సన్మానం

**సూర్య మెట్‌పల్లి**



పదవి విరమణ పొందిన మున్సిపల్ కమిషనర్ మోహన్‌ను మెప్మా సభ్యులు మెప్మా భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెప్మా టీఎంసీ సోమిడి శివకుమార్, టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు బబ్బూరి లక్ష్మీ, ఆర్పిల అధ్యక్షురాలు శ్రీదేవి, మహిళా సంఘాల వార్డు అధ్యక్షులు, ఆర్పీలు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ధర్మం తప్పుతున్నారు

## - బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ విమర్శలు

**సూర్య, కరీంనగర్**

ధర్మం పేరుతో రెండు సార్లు ఎంపీగా గెలిచి, కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న బండి సంజయ్ అబద్దాలు చెబుతూ ధర్మం తప్పుతున్నారని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఎద్దేవా చేశారు. రెబల్‌గా పోటీ చేస్తే 15 సంవత్సరాలు సస్పెండ్ చేస్తామని చెప్పిన బండి సంజయ్, అదే రెబల్స్‌ను బీజేపీలో చేర్చుకోవడం ఏ ధర్మమని ప్రశ్నించారు. మహిళల ఓట్లతో బీజేపీ 30 సీట్లు గెలిచిందని చెబుతూ, డిప్యూటీ మేయర్ పదవిని మహిళలకు ఇవ్వకపోవడం ధర్మవిరుద్ధమని విమర్శించారు. బీజేపీ నుంచి గెలిచిన 19 మంది మహిళా కార్పొరేటర్లలో ఒక్కరు కూడా ఆ పదవికి అర్హులు కారా అని ప్రశ్నించారు. మాజీ మేయర్ సునీల్ రావును గతంలో అవినీతి పరుడని ఆరోపించిన బండి సంజయ్, ఇప్పుడు ఆయనను డిప్యూటీ మేయర్‌గా నియమించడం ఎలా సమర్థిస్తారని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో 51వ డివిజన్‌లో రూ.16 లక్షలతో మంజూరైన పనిని తన ఘనతగా చెప్పుకోవడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రిగా నిధులు తీసుకురాగల శక్తి ఉంటే, ఆయన నివాసం చుట్టూ వేసిన రోడ్లు మున్సిపల్ జనరల్ ఫండ్ ద్వారా ఎందుకు నిర్మించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రిగా చిత్తశుద్ధి ఉంటే పార్టీలకతీతంగా 66 మంది కార్పొరేటర్లను ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లి కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. డిప్యూటీ మేయర్ సునీల్ రావు నమ్మకద్రోహానికి కేరాఫ్ అడ్రస్ అంటూ, ఆయన పట్ల బండి సంజయ్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఈ ప్రెస్‌మీట్‌లో మాజీ కార్పొరేటర్ అనూప్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఆరే రవి గౌడ్, చేతి చంద్రశేఖర్, బండ శ్రీకాంత్, తొంటి రాజేందర్, ఎడబోయిన శ్రీనివాసరెడ్డి, హనుమల్ల ఉమాశంకర్, యూత్ నాయకుడు సత్తినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అలరించిన కాకతీయ స్మార్ట్ కిడ్స్ విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన

## - ఫుడ్ ఫెస్టివల్

**సూర్య, కరీంనగర్**

కట్టారంపూర్‌లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్ ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా శనివారం సైన్స్ ఫెయిర్, ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమమును పాఠశాల కరస్పాండెంట్ దంపతులు గున్నాల క్రాంతి కుమార్-అర్చన సర్ సి.వి.రామన్ చిత్ర పటానికి పూల మాల వేసి కార్యక్రమమును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ నమూనాలు, వినూత్న ప్రాజెక్టులు తల్లిదండ్రులు, సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శాస్త్ర విజ్ఞానాన్ని ప్రాయోగికంగా అర్థం చేసుకునే విధంగా విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. అదేవిధంగా నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్‌లో విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల ఆరోగ్యకరమైన వంటకాలు అందరి ప్రశంసలు పొందాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, బృందపనితనం పెరుగుతుందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జి. క్రాంతి కుమార్ మాట్లాడుతూ...విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు.





# ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

## - రైతుబంధుపై జాప్యం తగదు - బిఆర్ఎస్ రైతు సంఘం

**సూర్య, హుజురాబాద్**

దేశానికి వెన్నెముక లాంటి రైతులను ప్రభుత్వం ఇబ్బంది పెట్టరాదని, రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని బిఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడవెల్లి కొండల్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన హుజురాబాద్‌లో మాట్లాడుతూ...రాష్ట్రంలోని రైతులకు ప్రభుత్వం వెంటనే రైతుబంధు నిధులు విడుదల చేసి ఖాతాలో జమ చేయాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతుల ఖాతాల్లో రైతుబంధు నిధులు జమ చేస్తామని ప్రకటించిన సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటి వరకూ ఆ ఊసే ఎత్తడం లేదని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసి 25 రోజులు దాటుతున్నా... క్యాబినెట్ సమావేశంలోనూ ఆ ప్రస్తావన లేదని తెలిపారు. రైతుల కన్నీళ్లతో పునాదులు నిర్మించుకున్న ఏ ప్రభుత్వమూ మనుగడ సాగించినట్లు చరిత్రలో లేదన్నారు. ఓట్ల కోసం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన సిఎం రేవంత్ రెడ్డి ప్రాధాన్యతలు ఇప్పుడు పూర్తిగా మారిపోయాయన్నారు. ఎన్నికల ముందు ఎకరానికి రూ.15,000 రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చి... ఇప్పటికే రెండు సీజన్ల రైతుబంధుకు ఎగనామం పెట్టారని అన్నారు. రైతులకు సకాలంలో రైతుబంధు ఇవ్వడానికి నిధులు లేవంటున్న రేవంత్ రెడ్డికి, మూసీ సుందరీకరణకు, ఫోర్త్ సిటీ పేరుతో భూసేకరణకు రూపాయలు వేల కోట్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి అని ప్రశ్నించారు. ఇకనైనా రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ సంగెం ఐలయ్య, నాయకులు దయాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# అంతర్ నగర నృత్య పోటీలో అద్విత విద్యార్థినికి స్పెషల్ జ్యూరీ అవార్డు

**సూర్య, కరీంనగర్**

అద్విత ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన 1వ తరగతి విద్యార్థిని శ్రీ చరణి అంతర్ నగర స్థాయి నృత్య పోటీ 'హునర్'లో స్పెషల్ జ్యూరీ అవార్డు అందుకుంది. తన అభినయం, లయాభిరుచి, ఆత్మవిశ్వాసంతో కూడిన ప్రదర్శనతో న్యాయ నిర్ణేతలను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా చైర్మన్ కొమరయ్య సౌగాని, డైరెక్టర్ అనుదీప్ సౌగాని, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం ప్రశంసనీయం అని పేర్కొన్నారు.



# ఎంఈఓ శ్రీనివాస్‌కు సన్మానం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన విడపు శ్రీనివాస్‌ను బిసి ఆజాది ఫెడరేషన్, పద్మశాలి సంఘం నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిసి ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్, పద్మశాలి నాయకులు విడపు రాజు, సంగెం సత్యనారాయణ, ఇప్పకాయల సాగర్, సబ్బని రాజేందర్, మార్త రవీందర్, మంద భిక్షపతి, కుడికాల ప్రభాకర్, తాటిపాముల తిరుపతి, బనడిగోటి రమేష్, ఉపాధ్యక్షుడు కొలిపాక క్రాంతి కుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# వస్తువుల వితరణ

**సూర్య, కరీంనగర్**

మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్లో కమాన్ ప్రాంతంలో గవర్నమెంట్ స్కూల్లో చదువుకునే పిల్లలకి వారి యొక్క అవసరాల నిమిత్తం పిల్లలకు ఎగ్జామ్ పాడ్స్ పౌచులు పెన్సిల్ కంచర్ల పూజిత పుట్టినరోజు సందర్భంగా డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.



# ఎస్.ఆర్ ప్రైమ్ స్కూల్‌లో సైన్స్ ఫెయిర్

## - విద్యార్థుల ప్రతిభ ప్రదర్శన

**సూర్య, కరీంనగర్**

జ్యోతి నగర్‌లోని ఎస్.ఆర్ ప్రైమ్ స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో 6వ తరగతి విద్యార్థులు వర్షిక రావుల, శ్రీరామోజు ఆద్యశ్రీ, కవ్వల హన్సిత మరియు 8వ తరగతి విద్యార్థులు అభయ్ శ్రీకర్ రావుల, సాన్విత్ దూస, ఒరుగంటి శ్రీరామ్, నితీశ్ వంగల, దేశబోయిన హయగ్రీవ్ తమ శాస్త్రీయ నమూనాలను ప్రదర్శించి ప్రతిభ చాటుకున్నారు. విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలు, వినూత్న ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించింది.



# అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**సూర్య, కరీంనగర్**

అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి సర్ సి.వి.రామన్‌కు నివాళులు అర్పించారు. కొత్తపల్లి, భగత్ నగర్, మంకమ్మతోట, వావిలాలపల్లి కేంద్రాల్లో జరిగిన కార్యక్రమాలకు అధినేత డా.వి.నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రామన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. రామన్ ఎఫెక్ట్ ద్వారా నోబెల్ బహుమతి, భారతరత్న పొందిన మహానుభావుడని కొనియాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో నూతన ఆవిష్కరణలకు ముందుకు రావాలని సూచించారు. సౌరశక్తి, కృత్రిమ మేధస్సు, రోబోటిక్స్, సేంద్రియ వ్యవసాయం తదితర అంశాలపై విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు ఆకట్టుకున్నాయి. సైన్స్ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎన్పీడీసీఎల్ టోల్ ఫ్రీ సేవలు విస్తరణ

## - 24/7 అందుబాటులో 1912

**సూర్య, కరీంనగర్ టౌన్**

టీజీఎన్పీడీసీఎల్ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు టోల్ ఫ్రీ సేవలను విస్తరించినట్లు కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.గంగాధర్ తెలిపారు. సంస్థ పరిధిలోని 17 సర్కిళ్ల వినియోగదారులు 24/7 టోల్ ఫ్రీ నంబర్ 1912ను వినియోగించుకోవాలని కోరారు. ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్యూర్లు, విద్యుత్ అంతరాయాలు, బిల్లుల సమస్యలు, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్, మీటర్ మార్పు, కొత్త సర్వీసులు, పేరు/కేటగిరీ/లోడ్ మార్పులకు 1912కు ఫోన్ చేస్తే ఫిర్యాదు వెంటనే నమోదు అయి సంబంధిత అధికారికి చేరుతుందని, ఫిర్యాదుదారునికి ఎస్ఎంఎస్ సమాచారం అందుతుందని తెలిపారు. ఫిర్యాదులపై ఉన్నతాధికారులు నిరంతరం సమీక్ష చేసి త్వరిత పరిష్కారం చేస్తారని పేర్కొన్నారు.



# ఘనంగా సరస్వతీ మాత (పుష్యమి నక్షత్రం) యజ్ఞం

**సూర్య, కరీంనగర్ టౌన్**

స్థానిక కరీంనగర్ లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో పుష్యమి నక్షత్రం సందర్భంగా సరస్వతీ యజ్ఞం ఘనంగా జరిగింది. గీకురు శ్రీనివాస్ - కృష్ణవేణి యజ్ఞంలో పాల్గొనగా శంకర్ ఆర్యన్ యజ్ఞం గావించారు. యజ్ఞం అనంతరం 6 నెలల నుండి 12 సంవత్సరముల పిల్లలకు "సువర్ణ ప్రాశనము" వేయడం జరిగింది. సువర్ణ ప్రాశన చిన్నపిల్లల్లో అటీజం తగ్గడం, జ్ఞాపక శక్తి పెరుగుదల, రోగ నిరోధక శక్తి పెరగడానికి, నత్తి వంటివి తగ్గడం కోసం ఉపయోగ పడుతుందని పాఠశాల ప్రధానాచార్య సముద్రాల రాజమౌళి తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, ఎలగందుల శ్రీనివాస్, పులల శ్యామ్, అప్పిడి వకుల దేవి తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురిని ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దుతాం

**- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ - అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, మంత్రి**

**- కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి కళ్యాణ వేదిక స్థలాన్ని పరిశీలన**

**సూర్య ధర్మపురి**

జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రాన్ని పూర్తి స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చి దిద్దుతామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం సాయంత్రం ధర్మపురిలో నిర్వహించే శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం సభ స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో బ్రహ్మోత్స వాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు. తుని పీఠాధిపతులు, ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పీఠా ధిపతి శ్రీ శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వాముల వారి ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని తెలిపారు. దాతల సహాయంతో పాత టీటీడీ ధర్మశాలలో ఏర్పాటుచేసిన అన్నదాన



కార్యక్రమాన్ని మంత్రి కలెక్టర్ సత్యప్రసా ద్‌తో కలిసి ప్రారంభించారు. వీరి వెంట మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, నాయ కులు సంగనభట్ల దినేష్, ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

**- అన్నదానానికి రూ. 50,016 అందజేసిన మంత్రి**

ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మో త్సవాల సందర్భంగా ధర్మపురి పట్టణం వార్తక, వాణిజ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న దాన కార్యక్రమానికి రాష్ట్ర సంక్షేమ మంత్రి లక్ష్మణ్ కుమార్ తనవంతు చేయూతను అందించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న అన్న దాన కార్యక్రమానికి రూ. 50,016లను మంత్రి అన్నదాన కమిటీ సభ్యులకు అందజేశారు.



# కరీంనగర్‌లో ఘనంగా పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మానం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘ కాలంపాటు విశేష సేవలందించిన నలుగురు పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం శనివారంనాడు కరీంనగర్ కమీషన రేట్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. కరీం నగర్ పోలీసు కమీషనరేటుఅడిషనల్ డీసీపీ ఏఆర్ భీంరావు, ట్రాఫిక్ పి.ఎస్. నుండి ఎస్సై ఇషాక్, స్పెషల్ బ్రాంచ్ నుండి ఎస్సై విజేందర్ రావు,త్రీ టౌన్ పోలీసు స్టేషన్ నుండి ఏఎస్సై మోయిద్ అలీ పదవీ విరమణ పొందారు. కరీం నగర్ అడిషనల్ సీపీ గౌష్ ఆలం ముఖ్య అతిథి గా హాజరై, పదవీ విరమణ పొందిన అధికారు లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీ మాట్లాడుతూ, అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయ వంతంగా, నిబద్ధతతో పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయ మని కొనియాడారు. అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని, ఆ సహకారం వల్లే వారు సమర్థవం తంగా పనిచేయగలిగారని గుర్తు చేశారు. పదవీ విరమణ తర్వాత అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. సీపీ స్వయంగా పదవీ విరమణ పొందిన నలుగురికి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, రిజర్వు ఇన్స్పెక్టర్ అడ్మిన్ రజినీకాంత్, కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేం దర్ మరియు ఇతర అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# "అరైవ్ అలైవ్" విజయవంతానికే డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు

**- "డిఫెన్సివ్ డ్రైవింగ్"తో రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడమే లక్ష్యం**

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**



రోడ్డు ప్రమాదాలను తగ్గించి సురక్షిత ప్రయాణాన్ని కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" కార్యక్రమం చేపట్టామని దాని లో భాగంగానే ఆటో, బస్సు, లారీ ఇతర వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక ఐఎంఏ హాలులో ఏర్పాటు చేసిన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ప్రస్తుత రోజులలో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది చనిపోవడం జరుగుతుందని ఈ రోడ్డు ప్రమాదాలు, వాటి వల్ల జరిగే ప్రాణ నష్టాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని ప్రజల్లో అలవాటు చేయడం, గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమా దాలలో అధిక శాతం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం, చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయడం వలననే జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనాలు నడిపే డ్రైవర్లు, దీర్ఘదూర ప్రయాణాలు చేసే లారీ, బస్సు డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో స్పష్టమైన చూపు లేకపోతే, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ సైన్ బోర్డులు, ముందున్న వాహనాలు సరిగా కనిపించక ప్రమా దాలకు దారితీసే అవకాశం ఉందని అన్నారు. అందువల్ల డ్రైవర్లు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా, సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన కంటి వైద్యులు ఆధు నిక పరికరాలతో పరీక్షలు నిర్వహిం చడం జరిగింది. అవసరమైన డ్రైవర్లకు తగిన సూచనలు ఇచ్చి, చూపు సమస్యలు గుర్తించిన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేయడంతో పాటు అవసరమైన మందులు పంపిణీ చేశారు. అవస రమైతే తదుపరి చికిత్స కోసం సంబంధిత ఆసుపత్రులకు రిఫర్ చేసే ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, సీ.ఐలు కరుణాకర్, రవీందర్, ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేశం, డాక్టర్లు మృదుల రెడ్డి, సుదీప్, పోలీస్ సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.



# పోలీస్ స్టేషన్‌లో ఎస్.ఎస్.సి పరీక్ష పత్రాలు

**సూర్య హుజురాబాద్**



త్వరలో జరగనున్న ఎస్.ఎస్.సి వార్షిక పరీక్ష పత్రాలు శనివారం హుజురాబాద్ కు చేరుకోగానే వాటిని హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచినట్లు హుజురాబాద్ ఎంఈఓ విడపు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ...10వ తరగతి పరీక్షలకి సంబంధించి హుజురాబాద్ మండలంలోని 4 పరీక్ష కేంద్రాల పరీక్ష పత్రాలు బోర్డు నుండి రాగా వాటిని పోలీసుల సమక్షంలో స్వీకరించి పోలీస్ స్టేషన్ నందు హుజురాబాద్‌లో భద్రపరిచి నట్టు అన్నారు. ఈ కార్యక్రమంలో రూట్ ఆఫీసర్ కుడిడిల రామయ్య, అసిస్టెంట్ రూట్ ఆఫీసర్ రాపెల్లి మురళి మనోహర్, సెంటర్ల చీఫ్ సూపరిండెంట్స్ గంకిడి సమ్మిరెడ్డి, వూరుగొండ సత్యప్రసాద్, బొరగాల తిరుమల, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్స్ తిరుణహరి పవన్ కుమార్, రాచ కొండ పవన్ కుమార్, బత్తిని మారుతి, భవానిలు పాల్గొన్నారు.

# పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో "ముస్కాన్" వార్షికోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**



స్థానిక మంకమ్మతోటలోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో "ముస్కాన్" అనే పేరుతో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలను పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాద రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఇనుగంటి ప్రసాద రావు మాట్లాడుతూ ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో మనం ఎంతో ఒత్తిడికి లోనవుతున్నాం, ఎన్ని కోట్లు సంపాదించిన దొరకని ఆనందం, ప్రశాంతత మన చిన్నారుల చిరునవ్వుల లో వెతుక్కుంటాం, పిల్లల నవ్వులు ఎక్కడైతే వికసిస్తాయో, ఆ ఇల్లు, ఆ సమాజం ఎప్పుడూ ఆరోగ్యంగా ఉంటుంది. మన పిల్లలకు మనం ఇచ్చే అతి పెద్ద ఆస్తి, వారికి భయం లేని, ఒత్తిడి లేని నవ్వులతో కూడుకున్న బాల్యాన్ని అందించడం, వారి చిరునవ్వులను కాపాడడం మన అందరి బాధ్యతఅంటూ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను అభినందించారు. ఇట్టి వార్షికోత్సవ కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక క్రతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు,వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు ప్రధానోపాధ్యాయులు కవిత ప్రసాద్, బాలాజీ, ప్రశాంత్, శ్రీకర్, శర్మిష్ట, గోపీకృష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయి ని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును శాలువాతో సన్మానించి బోకే అందచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం,రాష్ట్ర కార్యదర్శులు కందుల సదాశివ్, బత్తుల శంకర్,దబ్బెడ చంద్రకళ,చర్లపల్లి సురేష్,ఉద్యమకారులుపాల్గొన్నారు.

# డిప్యూటీ సూపరింటెండెంట్‌ను సన్మానించిన ప్రభుత్వ విప్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీకి చెందిన డిప్యూటీ సూపరింటెండెంట్ ఆది అశోక్ పటేల్‌ను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శాలువాతో సన్మానించారు. సెంటినరీ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో శనివారం ఓసీపీ-2 డిప్యూటీ సూపర్డెంట్ ఆది అశోక్-రమాదేవి రిటైర్మెంట్ ఫంక్షన్ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ సూపరిం టెండెంట్ ఆది అశోక్ పటేల్‌ను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శాలువాతో సన్మానించి పదవి విరమణ తర్వాత శేష జీవితం గడపాలని అన్నారు.

# సిరిసిల్లలో దారుణం

## - దళిత యువకుడిపై స్నేహితుల హత్యాయత్నం - కులం పేరుతో దూషిస్తూ బండరాళ్లతో దాడి - ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో దారుణం చోటుచేసుకుంది. ఓ దళిత యువకుడిపై అతని స్నేహితులే విచక్షణారహితంగా దాడి చేసి హత్యకు యత్నించారు. ఈ ఘటనపై సిరిసిల్ల టౌన్ పోలీసులు హత్యాయత్నంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కె.కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం,సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన ఆకునూరి కళ్యాణ్ (26) అనే యువకుడిపై ఫిబ్రవరి 27న అర్ధరాత్రి దాడి జరిగింది. బి.వై. నగర్‌లోని జెండా గద్దె వద్ద కళ్యాణ్‌తో అతని స్నేహితులు గొడవకు దిగారు. ఈ క్రమంలో కళ్యాణ్‌ను కులం పేరుతో తీవ్రంగా దూషిస్తూ, ఇష్టాను సారంగా చేతులతో కొట్టి, కాళ్ళతో తన్నారు. అంతటితో ఆగకుండా బండరాళ్లతో విచక్షణారహితంగా దాడి చేసి హత్యకు ప్రయత్నించారు.తీవ్రంగా గాయపడిన బాధితుడి తల్లి ఆకునూరి పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిరిసిల్ల టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులపై హత్యాయత్నం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ కృష్ణ వెల్లడించారు.



**- చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు - సీఐ కృష్ణ**

ఈ దాడి ఘటనలో పాల్గొన్న ప్రతి ఒక్కరిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ కృష్ణ స్పష్టం చేశారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## వైద్యులపై దాడులు ఆపాలి

**- నల్ల రిబ్బన్లతో ఐఎంఏ, తానా నిరసన**

**సూర్య కరీంనగర్**




వైద్య వృత్తిపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ కరీంనగర్ ఐఎంఏ హాల్‌లో వైద్యులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. రాజేంద్రనగర్‌లో సీనియర్ పీడియాట్రీషియన్‌పై జరిగిన దాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంకు వినతిపత్రం అందజేశారు.తానా రాష్ట్ర అధ్యక్షుడు డా. అరుణ్ కటారి, ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డా. ఆకుల శైలజ, జిల్లా కార్యదర్శి డా. ఎనమల నరేష్ మాట్లాడుతూ వైద్యులు ప్రాణాలు కాపాడ దానికే పనిచేస్తారని, దాడులు చిన్న ఆసుపత్రుల మనుగడకు ప్రమాదమని హెచ్చరించారు. చట్టపరమైన మార్గాల్లోనే సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఐఎంఏ జిల్లా కార్యదర్శి డా. ఎన్. మహేష్ బాబు, కోశాధికారి డా. నీలిమ కాసం, డా. విజయేంద్ర రెడ్డి, డా. బి.ఎన్. రావు,డా. సురేష్ కుమార్, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా. రాజ కుమార్, ఎపోజీఎస్ఐ కార్యదర్శి డా. శ్రావంతి, కోశాధికారి డా. స్వప్న కె, ఐఏపీ జిల్లా అధ్యక్షుడు డా.రామ్ మోహన్,కార్యదర్శి డా.రఘునాథ్,డా. శ్రీలత రెడ్డి, డా. మోహన్ రెడ్డి, డా. ఝాన్సీ, డా. హిమబిందు, డా. విజయ్ కుమార్, డా. కృష్ణమూర్తి, డా. వేణుగోపాల్, డా.శివకుమార్, డా. రవి కాంత్, డా. జే. సురేష్ కుమార్, డా. జ్యోతి ఎన్, డా. తత్విక, డా. శ్రీలక్ష్మి, డా. శ్రవణ్, డా. జాదవ్, డా. సుధీర్, డా. సునీల్ రెడ్డి, డా. నరేందర్, డా. ఐ. రవీందర్, డా. విజయలక్ష్మి, డా. విద్య, డా. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్, హరీష్‌రావు అహంకారమే బీఆర్ఎస్ ఓటమికి కారణం

**- గుంజపడుగు హరిప్రసాద్**

**సూర్య కరీంనగర్**



బీఆర్ఎస్ పార్టీ ఓటమికి ఢిల్లీ మద్యం కేసు కారణమని చెప్పడం తగదని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ విమర్శించారు. కేటీఆర్, హరీష్‌రావు అహంకారం, కార్యకర్తలు-ఉద్యమకారులను నిర్లక్ష్యం చేయడం, మంత్రులు-ఎమ్మెల్యేల అవినీతి వల్లే ఓటమి వచ్చిందని పేర్కొన్నారు.తెలంగాణ సమస్యలను పక్కనబెట్టి జాతీయ రాజకీయాలపై దృష్టి పెట్టడం కూడా ప్రతికూలమైందన్నారు. కవితపై కేసు కారణంగా ఓడిపోయామనే వ్యాఖ్యలను ఖండించారు. కార్యకర్తలకు దూరమై పైరవీకారులను ప్రోత్సహించడం వల్లే పార్టీ బలహీనపడిందని తెలిపారు. కవితకు ప్రజల్లో మద్దతు పెరుగుతోందని హరిప్రసాద్ అన్నారు.

## 50వ డివిజన్‌ను ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తా

**- కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు..**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగరపాలక సంస్థలో 50వ డివిజన్‌ను క్లీన్ డివిజన్‌గా మార్చి, ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్, కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. చెత్త సేకరణ నిమిత్తం 50 డివిజన్‌కు నూతన నూతన ట్రాక్టర్ కేటాయించిన సందర్భంగా శనివారం రోజున ఆ వాహనాన్ని బోయినపల్లి ప్రవీణ్ రావు ప్రారంభించి మాట్లాడారు. డివిజన్లో చెత్త సేకరణ నిమిత్తం నూతన ట్రాక్టర్ కేటాయించిన కరీంనగర్ నగరకు పాలక సంస్థ మేయర్, కమిషనర్ లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా డివిజన్లో పారిశుధ్య పనులు, చెత్త సేకరణ కార్యక్రమాలు నిరంతరం సక్రమంగా జరిగేలా చేస్తామన్నారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని ప్రజలను ఆయన ఈ సందర్భంగా కోరారు.

## ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో రవిచంద్రకు చోటు

**సూర్య కరీంనగర్**



ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో రచయిత, సినీ విమర్శకులు డా.పొన్నం రవిచంద్రకు చోటు లభించింది.సీనియర్ జర్నలిస్టుగా, రచయితగా కవిగా, సినిమా పరిశోధకుడిగా, పలుచిత్రోత్సవాలకు జ్యూరీ సభ్యుడిగా పని చేయడంతో పాటు, నంది, గద్దర్ అవార్డులు అందుకున్న రవిచంద్రకు లైఫ్ టైం లిటరరీ, వాయిస్ ఆఫ్ సినిమా అవార్డు ను ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఫౌండర్ ఎడిటర్ డా. కె. వివేకానంద బాబు ప్రకటించారు. హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు, తెలుగు సినిమా రచయిత కె.వి. విజయేంద్రప్రసాద్ చేతులమీదుగా ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు డా. హరి కుమార్, డా. భూపాల్ నానావత్, డా. పావని ఈ అవార్డును అందించారు. ఈ సందర్భంగా విజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రవిచంద్ర ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆయన ఈ అవార్డుకు ఎంపిక చేసిన వివేకానంద బాబు ను అభినందించారు. రవిచంద్ర ఈ మైలురాయికి చేరుకోవడం పట్ల జి వి శ్యాంప్రసాద్ లాల్, మామిడి హరికృష్ణ, మాడభూషి శ్రీధర్, వేణు ఉడుగుల, అల్లాణి శ్రీధర్, సి వి నవీన్ కుమార్ కత్తి చేతన్, గౌని తిరుపతి, ఐనంపూడి శ్రీలక్ష్మి, అన్నవరం దేవేందర్, మాడిశెట్టి గోపాల్, పి ఎస్ రవీంద్ర, గాజోజు నాగభూషణం, కూకట్ల తిరుపతి, నంది శ్రీనివాస్ కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్‌లో మహాత్మ జ్యోతిబాపూలే మైదానంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో టేబుల్ క్యాలెండర్‌ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి పరుశురాం గౌడ్, జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను మైదానంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నాగకర్నూల్ ఘటనలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మేరు కులవృత్తుల దినోత్సవం సందర్భంగా టైలర్స్ డే శుభాకాంక్షలు తెలియజేసి మేరు సంఘం ప్రతినిధులను సన్మానించారు.కార్యక్రమంలో రాచమల్ల రాజు, మాదాసు సంజీవ్, వాయిల రాజకుమార్, మంతెన కిరణ్, దుప్పటిపల్లి మురళి, కాసరాజు, బోయిని ప్రశాంత్, పిసర రాజశేఖర్, కుంట చంద్రయ్య, ఆశిష్ గౌడ్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చిత్రా మిశ్రాను కలిసిన టీపీటీఎఫ్ జిల్లా కార్యవర్గం

**- వినతిపత్రం సమర్పణ**

**సూర్య కరీంనగర్**



నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను టీపీటీఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఉపాధ్యాయుల సమస్యలపై వినతిపత్రం సమర్పించింది.జిల్లా అధ్యక్షుడు జంకె రామచంద్రారెడ్డి గిరిజన సంక్షేమ శాఖ భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు పదోన్నతులు, ఒప్పంద ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణ, సాధారణ బదిలీలు-పదోన్నతుల షెడ్యూల్ విడుదల, ఖాళీ పోస్టుల భర్తీ కోరారు. ప్రధాన కార్యదర్శి వేల్పుల బాలయ్య ఆశ్రమ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని, 317 జీఓ అనంతరం స్పౌజ్, మెడికల్ గ్రౌండ్, స్థానికత కోల్పోయిన టీచర్లకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కౌన్సిలర్ అర్కాల శ్రీనివాస్ విద్యారంగ అపరిష్కృత సమస్యల పరిష్కారం, కామన్ స్కూల్ విధానం అమలు కోరారు.కార్యక్రమంలో జంకె రామచంద్రారెడ్డి, వేల్పుల బాలయ్య, అర్కాల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి నాగుల శ్రీనివాస్, టౌన్ ఉపాధ్యక్షుడు ఈ. సూర్యనారాయణ రెడ్డి, పూర్వ ప్రధాన కార్యదర్శి ఆర్. చంద్రశేఖర్, సీనియర్ నాయకుడు నేదూరి కనకయ్య పాల్గొన్నారు.

## శాతవాహన అసిస్టెంట్ రిజిస్ట్రార్ పులిజాల ప్రసాద్ పదవీ విరమణ

**సూర్య కరీంనగర్**



శాతవాహన విశ్వవిద్యాలయం అసిస్టెంట్ రిజిస్ట్రార్ పులిజాల ప్రసాద్ శనివారం పదవీ విరమణ పొందారు. సిద్దిపేట డివిజన్ కోహెడ మండలం తంగళ్లపల్లి గ్రామానికి చెందిన ఆయన 24-06-2011న సూపరింటెండెంట్‌గా విశ్వవిద్యాలయంలో చేరి 2019లో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా పదోన్నతి పొందారు. అంతకుముందు వరంగల్‌లో అల్లూరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సైన్సెస్‌లో 18 సంవత్సరాలు సేవలందించారు.పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ ప్రసాద్ అంకితభావం, నిబద్ధతతో పనిచేసిన అధికారిగా గుర్తింపు పొందారని ప్రశంసించారు. రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్, మాజీ రిజిస్ట్రార్ ఆచార్య రవికుమార్, ఓఎస్డీ డా. హరికాంత్ తదితరులు ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆచార్య వరప్రసాద్, ఆచార్య సుజాత, ప్రిన్సిపాల్లు డా. రమాకాంత్, డా. పద్మావతి, డా. మనోహర్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## తిమ్మాపూర్‌లో మహిళా రైతు సాధికారత ర్యాలీ

**సూర్య తిమ్మాపూర్**

వ్యవసాయ రంగంలో మహిళల ప్రాధాన్యతను చాటిచెప్పేందుకు ఎస్.ఆర్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ గ్రామంలో "వ్యవసాయ రంగంలో మహిళల సాధికారత"అనే అంశంపై భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వ్యవసాయ అధికారి సురేందర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విత్తనం నాటినప్పటి నుండి పంట కోత వరకు వ్యవసాయంలోని ప్రతి దశలోనూ మహిళల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. మహిళలకు సరైన ఆర్థిక స్వావలంబన కల్పించడం, ప్రభుత్వ పథకాలు వారికి నేరుగా అందేలా చూడటం ద్వారానే సమాజంలో నిజమైన మార్పు వస్తుందని ఆయన పేర్కొన్నారు.యూనివర్సిటీ విద్యార్థులు, అధ్యాపకులు మరియు గ్రామస్తులు కలిసి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు."మహిళా రైతులను ఆదరిద్దాం గ్రామాభివృద్ధిని బలోపేతం చేద్దాం" అంటూ చేసిన నినాదాలు గ్రామస్తులను ఆలోచింపజేశాయి. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంటే కుటుంబ ఆదాయం పెరగడమే కాకుండా, పిల్లల చదువు, ఆరోగ్యం మరియు పోషకాహార స్థాయి మెరుగుపడుతుందని అధ్యాపకులు వివరించారు.ఈ కార్యక్రమంలో రెండో వార్డు సభ్యురాలు సంధ్య-సురేందర్ రెడ్డి, ఐకేపీ వోఏ బిస్మిల్లా, స్వయం సహాయక సంఘాలు మహిళలు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఎస్.ఆర్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థినులు వైష్ణవి, అఖిల, నవ్య, అభిజ్ఞ, అక్షిత మరియు ఇతర విద్యార్థులు చురుగ్గా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పోలీసుల సత్వర స్పందనతో తప్పిన విషాదం

## - మహిళ ఆత్మహత్య ప్రయత్నాన్ని అడ్డుకున్న పోలీసులు

**సూర్య-గోదావరిఖని**

అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలిచే డయల్-100 సేవ మరోసారి తన ప్రాముఖ్య తను చాటింది. కుటుంబ కలహాల నేపథ్యంలో గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకుంటా నని బయలుదేరిన ఓ మహిళను పోలీసులు సమయానికి స్పందించి రక్షించారు. వివరాల్లోకి వెళ్తే ఇక్కడి ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో నివసిస్తున్న నర్మద (భర్త: కిరణ్) కుటుంబ వివాదాల కారణంగా తీవ్ర ఆవేదనకు గురై గోదావరి నదిలో దూకేందుకు మేడిపల్లి ఫిల్టర్ బెడ్ వైపు పరుగెత్తుతున్నట్లు



డయల్-100కు సమాచారం అందింది. సమా చారం అందుకున్న వెంటనే ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్ అప్రమత్తమై బ్లూ కోల్ట్ సిబ్బంది పీసీ శ్రీరామ్, హెచ్‌జీ రాజేష్‌లకు ఆదేశాలు జారీ చేశారు. వారు కొద్ది నిమిషాల్లోనే సంఘటనా స్థలానికి చేరుకుని చాకచక్యంగా వ్యవహరించి మహిళను అదుపులోకి తీసుకుని ఆత్మహత్య ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. పోలీసుల వేగవంత మైన స్పందనతో ఒక మహిళ ప్రాణాలు కాపాడ బడ్డాయి. అనంతరం ఆమె భర్తను పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఎస్ఐ ఉదయ్ కిరణ్ కౌన్సెలింగ్ నిర్వహించి కుటుంబ సమస్యలను శాంతియుతం గా పరిష్కరించు కోవాలని సూచించారు. సేవా భావంతో విధులు నిర్వహించి మహిళ ప్రాణాల ను రక్షించిన బ్లూ కోల్ట్ సిబ్బందిని ఉన్నతాధికారు లు అభినందించారు. అత్యవసర సమయాల్లో డయల్-100కు సమాచారం ఇవ్వాలని, పోలీ సులు ఎల్లప్పుడూ ప్రజల భద్రత కోసం సిద్ధంగా ఉంటారని ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపారు.

# ప్రజలందరికీ అందుబాటులో తపాల పొదుపు పథకాలు

## - సారంగాపూర్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ కె. శ్రీనివాస్ రెడ్డి

**సూర్య సారంగాపూర్**

ప్రజలందరికీ అందుబాటులో తపాలా పొదుపు పథకాలు కలవని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సారంగాపూర్ మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివా రం తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు తపాలా సేవలు, పొదుపు పథకాలపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. గ్రామీణ ప్రజల్లో పొదుపు అలవాటును పెంపొందించడంతో పాటు భవిష్య త్ భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తు న్న వివిధ సేవింగ్స్, బీమా పథకాలను ఈ సంద ర్భంగా వివరించారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, తపాలా శాఖ గ్రామీణ ప్రజలకు అత్యంత విశ్వస నీయమైన ఆర్థిక సంస్థగా నిలుస్తోందన్నారు. చిన్న మొత్తాల నుంచే పొదుపు ప్రారంభించే అవకాశం ఉండటంతో సాధారణ కుటుంబాలకు ఇది ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ముఖ్యంగా పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ అకౌంట్, రెకరింగ్ డిపాజిట్ , టైమ్ డిపాజిట్ , మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ ,పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ వంటి పథకాల వివరాలను ప్రజలకు వివరించారు.



అలాగే బాలికల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సుకన్య సమృద్ధి యోజన పథకం ప్రయోజనాలను ప్రత్యేకంగా వివరించారు. ఈ పథకం ద్వారా బాలికలకు ఉన్నత విద్య, వివాహ ఖర్చుల కోసం భద్రమైన పొదుపు ఏర్పడుతుందని తెలిపారు. వృద్ధాప్యంలో ఆదాయ భద్రత కోసం సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్, కిసాన్ వికాస్ పత్ర వంటి పథకాలు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు.బీమా పరంగా గ్రామీణ ప్రజలకు తక్కువ ప్రీమియంతో అధిక భద్రతను కల్పించే పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ , రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకాల ప్రయోజనాలను వివరించారు. రైతులు, కార్మికులు, స్వయం ఉపాధి దారులు కూడా ఈ బీమా పథకాల ద్వారా కుటుంబ భవిష్యత్తును సురక్షితం చేసు కోవచ్చని సూచించారు.డిజిటల్ సేవల పరంగా ఆధార్ ఆధారిత బ్యాంకింగ్ సేవలు, డోర్ డెలివరీ సేవలు, స్పీడ్ పోస్టు, పార్సిల్ సేవలు, ఈ-మనీఆర్డర్ వంటి సేవలు కూడా గ్రామాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గ్రామ ప్రజలు తపాలా శాఖ సేవలను వినియోగించు కొని ఆర్థికంగా స్థిరపడాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ చేకుట అరుణ శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో తపాలా శాఖ పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. గ్రామ కార్యదర్శి ప్రేమలత మాట్లాడుతూ, మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా పొదుపు పథకాల్లో చేరి లాభాలు పొందాలని సూచిం చారు. ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. తపాలా శాఖ చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామీణ ప్రజల్లో ఆర్థిక సాక్షరత పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## సీఎం కప్ కరాటే క్రీడాకారున్ని అభినందించిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల**



సెకండ్ ఎడిషన్ సీఎం కప్ రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ సీనియర్ కరాటే విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించిన క్రీడాకారుడు జగన్‌ను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శనివారం క్యాంప్ కార్యాలయంలో అభినందించారు.హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జగిత్యాల పవన్ కరాటే అకాడమీ నుండి కరాటే విభాగంలో పాల్గొన్న దావా జగన్ బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రీడాకారుని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమిండ్ల శ్రీనివాస్,గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ లు ప్రశాంత్ రావు, కోరుకంటి రాము, కోచ్ ఆరుముల్ల పవన్, కప్పల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా ఆధ్వర్యంలో చైర్మన్, వైస్ చైర్మన్‌లకు సన్మానం

**సూర్య మెట్‌పల్లి**



మున్సిపల్ నూతన చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ లను పట్టణ ట్రస్మా ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా పట్టణ అధ్యక్షుడు పుల్ల ప్రదీప్ గౌడ్, సెక్రటరీ శేఖర్, ట్రెజరర్ ఇందూరి రాజ్ కుమార్, రామారావు, దొంతుల రాజకు మార్, వి.బి మహర్షి, కృష్ణ ప్రసాద్, గంగారెడ్డి, ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్ డే వేడుకలు...

**సూర్య మెట్‌పల్లి**



టైలర్స్ డే సందర్భంగా పట్టణ మేరు సంఘం ఆధ్వ ర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సంఘ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ లు మేరు సంఘం అధ్యక్షుడు రామగిరి సత్యంతో కలిసి కేక్ ను కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు కార్యక్రమానికి హాజరైన కౌన్సిలర్ లను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. కుట్టు మిషన్ పని చేసే వారికి మెప్మా సహకారంతో ఉపాధి కోసం రుణాలు మంజూరు చేయించేందుకు తన వంతు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు మాసుల ప్రవీణ్, బత్తుల నరేష్, సుఖేందర్ గౌడ్, మాడిశెట్టి అంజయ్య, టైలర్ విష్ణు, ధర్మపురి వేణు, సుఖేందర్ గౌడ్, మాడిశెట్టి అంజయ్య, టైలర్ సంఘం అధ్యక్షులు బర్ల నరసయ్య, శ్రీరామ్ ప్రభు, ఈశ్వర్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులపై దాడిని ఖండించిన ఐఎంఏ సభ్యులు

**సూర్య జమ్మికుంట**




హైదరాబాదులోని రెండు ఆసుపత్రులలో రోగి మృతికి కారణం వైద్యులు అంటూ వారి బంధువులు ఆసుపత్రి సిబ్బందితోపాటు ఆసుపత్రిలో ఉన్న సామాగ్రిని ధ్వంసం చేయడం జరిగింది. దాడిని నిరసిస్తూ జమ్మికుంట హుజురాబాద్ ఐఎంఏ అసోసియేషన్ ఆధ్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తా లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్క డాక్టరు తన శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుం దని దురదృష్టవశాత్తు చికిత్స జరుగుతున్న సమయంలో రోగి ప్రాణాలు కోల్పోతే డాక్టర్లు శతవిధాలుగా బాధపడడం జరుగుతుందని వారి మృతికి వైద్యులే కారణమంటూ బంధువులు ఆసుపత్రి సిబ్బందిపై ఆసుపత్రులపై దాడి చేయడం సరైన చర్య కాదని అన్నారు. వైద్యం అందించడంలో ప్రతి ఒక్క డాక్టరు కృషి చేయడం జరుగుతుందని పొరపాటున జరిగే మరణాల వల్ల వైద్యులే కారణమంటూ దూషిస్తూ దాడులు చేయడం సరైన చర్య కాదని ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని వైద్యం చేస్తున్న డాక్టర్లను కాపాడవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ నిరసనలో వైద్యులు డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సుధా కర్, డాక్టర్ రాణి, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ దేవేందర్ రెడ్డి, ఉడుగుల సురేష్,డాక్టర్ కిషోర్, ఆకుల శ్రీనివాస్, సురేష్, శరత్,ప్రణీత తో పాటు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చునూరులో ఘనంగా 'సివిల్ రైట్స్ డే'

### - విద్యార్థులకు వాటర్ బాటిళ్ల పంపిణీ

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండల పరిధి లోని వచ్చు నూరు గ్రామం లో శనివారం సివిల్ రైట్స్ డే (పౌర హక్కుల దినోత్సవం) కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.సమాజంలో ప్రతి ఒక్కరూ సమానమేనని, కుల నిర్మూలనతో పాటు అస్పృశ్యత లేని సమాజం కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండటం వల్ల వివక్షను అరికట్టవచ్చని ఈ సందర్భంగా తహసీల్దార్ వివరించారు.ఈ కార్యక్రమం కేవలం అవగాహనకే పరిమితం కాకుండా, సామాజిక సేవా దృక్పథాన్ని చాటుకుంది. గ్రామ సర్పంచ్ బిల్లా సంతోష్ కుమార్ తన ఉదారతను చాటుకుంటూ, స్థానిక ప్రాథమిక పాఠ శాల విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్లను విరాళంగా అందజేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో సర్పంచ్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని అందరూ అభినందించారు. ఈ బాటిళ్లను తహసీల్దార్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.

## జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా మట్టి పాత్రల వినియోగంపై విద్యార్థులకు అవగాహన

**సూర్య కోరుట్ల రూరల్**



జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఎఖీన్ పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కుమ్మరుల సారెపై మట్టి పాత్రలను తయారు చేసెదానాన్ని, ప్రస్తుత పరిస్థితుల్లో క్యాన్సర్ వ్యాధి బారిన పడకుండా ఉండేందుకు మట్టి పాత్రల ఆవశ్యకతను విద్యార్థులకు తెలియ జేశారు. అలాగే ఇటుక బట్టీలలో మట్టితో ఇటుకల తయారీ విధానం గురించి విద్యార్థు లకు క్షుప్తంగా వివరించారు విద్యార్థులు ఇలాంటి విషయాలను తెలుసుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ క్షేత్ర పర్యటనలో ప్రధానోపాధ్యాయులు మార్గం రాజేంద్రప్రసాద్, సైన్స్ టీచర్ సంజీవ రాణి పాల్గొన్నారు.

## మరణించిన వారి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఆర్ టీవీ రిపోర్టర్ జిల్లా సత్యం తల్లి మరణించగా, జవహర్ విద్య మందిర్ స్కూల్ కరస్పాండెంట్ జగన్ మోహన్ రావు తల్లి మరణించగా ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. జిల్లా కేంద్రంలో గల ఇరువురి కుటుంబాలను శనివారం కలుసుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామ ర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంట నాయకులు సమీండ్ల శ్రీనివాస్,గోలి శ్రీనివాస్,కప్పల శ్రీకాంత్, కౌన్సిలర్ కోరుకంటి రాము,ప్రశాంత్ రావు, ప్రసాద్ రావు,హరి కృష్ణ పాల్గొన్నారు.

# ఇరాన్–ఇజ్రాయిల్ మధ్య ఉద్రిక్తతలు

## - భయాందోళనలో భారతీయులు - యూఏఈలో ఉద్రిక్త పరిస్థితులు

**సూర్య, వేములవాడ**

మధ్యప్రాచ్యంలో ఇరాన్–ఇజ్రాయిల్ మధ్య ఉద్రిక్తతలు యుద్ధరూపం దాల్చుతున్న తరుణంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో నివసిస్తున్న భారతీయులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రాంతీయ భద్రతా పరిస్థితులు క్షణక్షణం మారుతున్న నేపథ్యంలో అక్కడి ప్రజల్లో అప్రమత్తత పెరిగింది. శనివారం యూఏఈ రాజధాని అబుదాబీ పరిసర ప్రాంతాలను ఇరాన్ లక్ష్యంగా చేసుకుని క్షిపణి దాడులు జరిగినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో ఒక వ్యక్తి మరణించినట్లు సమాచారం. అయితే యూఏఈ రక్షణ దళాలు తక్షణమే స్పందించి పలు క్షిపణులను గాల్లోనే నిర్వీర్యం చేసినట్లు ప్రకటించాయి. భద్రతా వ్యవస్థలను మరింత కట్టుదిట్టం చేసినట్లు యూఏఈ మిలటరీ వర్గాలు తెలిపాయి. ఈ పరిణామాల దృష్ట్యా యూఏఈలో విమాన రాకపోకలు తాత్కాలికంగా నిలిపి



వేయబడ్డాయి. పలు అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దు చేయడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వేలాదిమంది భారతీయులు అక్కడ నివసిస్తుండటంతో వారి భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. యూఏఈలోని భారత రాయబార కార్యాలయం భారతీయులకు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ప్రభుత్వ సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించింది. అవసరమైతే హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించాలని తెలిపింది. ఇప్పటికే యూఏఈ లోని బాప్స్ హిందూ మందిరాన్ని మూసివేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అక్కడి అధికారులు భారీ బందోబస్తును నిర్వహిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రజలు బయటకు రావాలని సూచిస్తున్నారు. భారతీయులకు ఎలాంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న భారత రాయబార కార్యాలయం సహాయం అందిస్తుందని స్పష్టం చేసింది. ఇక యూఏఈలోని వివిధ నగరాల్లో పనిచేస్తున్న భారతీయులు "పరిస్థితులు ఎలా మారతాయో తెలియక భయాందోళనలో ఉన్నాము" అని చెబుతున్నారు. అయితే స్థానిక అధికారులు భద్రతా చర్యలు బలోపేతం చేసిన నేపథ్యంలో పరిస్థితి అదుపులోనే ఉందని హామీ ఇస్తున్నారు. మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతలు త్వరగా చల్లారాలని, శాంతి చర్చలు ప్రారంభమవ్వాలని భారతీయులు ఆశిస్తున్నారు. పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వం, రాయబార కార్యాలయం నిరంతరం నిఘా ఉంచుతున్నట్లు సమాచారం.

## వేంపేట్ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు

**- దొంగతనాల కట్టడికి పటిష్ట చర్యలు**

**సూర్య మెట్‌పల్లి రూరల్**



మండలంలోని వేంపేట్ గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా గ్రామ పంచాయతీ మరియు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గతంలో ఏర్పాటు చేసిన కెమెరాలు సాంకేతిక కారణాల వల్ల పనిచేయకపోవడం, ఈ మధ్య కాలంలో దొంగల భయం పెరగడంతో పోలీసుల సూచనల మేరకు గ్రామంలోని ప్రధాన కూడళ్లు, వీధుల వెంబడి అత్యాధునిక సీసీ కెమెరాలను బిగించారు. ఈ పనులను సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ అల్లూరి సురేందర్ రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎలేటి వినోద్ రెడ్డి, క్యాషియర్ బండారి సంతయ్య లు దగ్గరుండి పర్యవేక్షించారు. కెమెరాల అమర్చి వాటి కవరేజీని పరిశీలించారు. నాణ్యమైన నిఘా వ్యవస్థను గ్రామానికి అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ... గ్రామస్తుల భద్రత మాకు అత్యంత ముఖ్యం అని, దొంగతనాల నివారణకు అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడానికి ఈ సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. పోలీసుల సూచనలతో గ్రామాన్ని సురక్షితంగా మార్చేందుకు గ్రామ కమిటీ సహకారంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అయన తెలిపారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంపై పాలకవర్గాన్ని గ్రామస్తులు అభినందించారూ

## పదవి విరమణ పొందిన ఏఎస్ఐ బిక్షపతికి ఆత్మీయ వీడ్కోలు పలికిన ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**



పోలీస్ శాఖలో గత 36 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న ఏఎస్ఐ బిక్షపతిని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. సుధీర్ఘ కాలంగా పోలీస్ శాఖ లో విధులు నిర్వహించిన సేవలు మరువమని అన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలోఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, ఆర్.ఐ లు కిరణ్ కుమార్, ఎస్.ఐ సతీష్, సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వీణవంక మండల వాసులకు అండగా ప్రభుత్వం

**- రూ. 9.52 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**సూర్య, వీణవంక**



అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు తెలంగాణ ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శనివారం హుజురాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వీణవంక మండలానికి చెందిన లబ్ధిదారులకు ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. మండలంలోని 12 గ్రామాలకు చెందిన 26 మంది లబ్ధిదారులకు మంజూరైన మొత్తం 9 లక్షల 52 వేల 500 రూపాయల విలువైన చెక్కులను ఈ సందర్భంగా పంపిణీ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుల ప్రత్యేక చొరవతో ఈ నిధులు మంజూరయ్యాయి. వైద్య ఖర్చుల నిమిత్తం ప్రణవ్ బాబును ఆశ్రయించిన బాధితులకు, ఆయన వెంటనే స్పందించి ప్రభుత్వానికి దరఖాస్తు చేయడంతో ఈ సాయం అందింది. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని, ఆపదలో ఉన్న వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, సీనియర్ నాయకుడు ఎండి. సాహెబ్ హుస్సేన్, మార్కెట్ డైరెక్టర్ నల్లగొని సతీష్‌తో పాటు పలువురు సర్పంచులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా రెండవ అదనపు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నిఖిషా**

**సూర్య పెగడపల్లి**




ప్రతి ఒక్కరికి చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా రెండవ అదన పు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నిఖిషా అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి నిఖిషా మాట్లాడుతూ గ్రామీణ ప్రజల్లో సివిల్ క్రిమినల్ చట్టాల పట్ల అవగాహన కల్పించి నేరరహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయడమే సదస్సు యొక్క లక్ష్యంమని అన్నారు. చట్టాల పట్ల ప్రజలకు అవగాహన ఉన్నప్పుడు నేరాలు రుజువైతే పడే శిక్షల గురించి తెలిసినప్పుడు నేరాలు చేయడానికి వెనుకాడుతారని అన్నారు. చట్టాల పట్ల అవగాహన లేక చిన్నచిన్న విషయాలలో క్షనికావేశంలో గొడవపడి ఆ గొడవలు తారాస్థాయికి చేరుకోవడంతో జరిగే పరిణామాల వల్ల కుటుంబానికి సమాజానికి దూరం అవడమే కాకుండా ఆర్థికంగా కుటుంబ సభ్యులను పోషించలేని స్థాయికి దిగజారుతారని అన్నారు. ఆర్థికంగా లేని వారికి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే ఉచిత న్యాయ సహాయం కోసం అవసరమైన ఆధారాలతో వచ్చి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించినట్లయితే ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని సూచించారు. సదస్సులో పాల్గొన్న న్యాయవాదులు మోటార్ వాహనాల చట్టం, పోక్సో చట్టం, భారతీయ న్యాయ సంహిత లోని పలు సెక్షన్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఓరగల అరుణ శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ ఉప సర్పంచ్ బత్తుల ప్రదీప్, న్యాయవాదులు మర్రిపెల్లి సత్యమ్, క్యాస రఘునందన్, నేరెళ్ల మహేష్, తోట మహేందర్ మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధించాలని మున్సిపల్ చైర్ పర్సన్‌కు వినతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పర్యావరణ కాలుష్యానికి ప్రధాన కారణం అవుతున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ అయిన ప్లాస్టిక్ ప్లేట్లు, కవర్లు, టీ కప్పులు, వాటర్ గ్లాసులు వంటి వాటిని జగిత్యాల పట్టణంలో నిషేధించాలని జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ప్లాస్టిక్ వస్తువులు మట్టిలో కలిసిపోయే అవకాశం లేనందున నేల సారవంతం తగ్గడమే కాకుండా, తెలియకుండా ఆహార పదార్థములతో పాటు వాటిని తినడం వలన పశువులు కూడా అనారోగ్యం బారిన పడుతున్నాయని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని జగిత్యాల పట్టణంలో పూర్తిగా నిషేధించడానికి ఏకగ్రీవ తీర్మానం చేయగలరని వినతి పత్రంలో కోరారు.

## గాలిపల్లిలో రెండో రోజు కొనసాగిన క్రీడలు

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉమ్మడి జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడలు శనివారం రెండో రోజు కొనసాగాయి. 12మ్యాచ్‌లు కబడ్డీ, వాలీబాల్ 15 మ్యాచ్‌లు తలపడ్డాయి. మూడవ రోజు ఆదివారం ఉదయం 10 గంటలకు క్రీడలు ప్రారంభం అవుతాయని నిర్వాహకులు ఈ తరం సంఘం అధ్యక్షులు ఎస్పీ శ్రీనివాస్ గౌడ్, పిడి. సానా బాబు తెలిపారు.

## అంటారని తనం అభివృద్ధికి అడ్డుకట్ట

**- సమాజం అభివృద్ధి చెందాలంటే కుల వివక్ష ఉండొద్దు సర్పంచ్ రేకుల జ్యోతి రఘు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



గంగారం గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం ను స్థానిక సర్పంచ్ రేకుల జ్యోతి రఘు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి సర్పంచ్ రేకుల జ్యోతి రఘు మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెందాలంటే కుల వివక్ష ఉండకూడదు అన్నారు. సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి చెందుతున్న నేటి రోజులలో కూడా ఇలాంటి వివక్ష లు ఉండడం దురదృష్టకరం. గ్రామంలోని ప్రతి ఒక్కరు కుల వివక్షను మానీ సోదరా భావంతో మెలగాలని, అంటరానితనం అసమానతలు, విడనాడి మానవులంతా ఒకటేనని గుర్తించి నడుచుకోవాలి. అప్పుడే మన గ్రామం అభివృద్ధి చెందుతుంద నీ సూచించారు. నేటి నుండి కుల వివక్షలు లేకుండా ఉండడానికి నా వంతు ప్రయత్నం చేస్తాననీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేడి అశోక్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి షాబుద్దీన్, గ్రామ రెవెన్యూ అధికారి ఎండి అన్వర్, హెల్త్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, వార్డు మెంబర్లు, ఆశా వర్కర్ లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెంబట్లలో పౌర హక్కుల దినోత్సవం

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం రెవెన్యూ అధికారులు నిర్వహించారు. అంటరానితనం నేరమని సమాజంలో పౌరులు అందరు సమానమే రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొలపాక రాధ రాజు, గ్రామ పాలన అధికారి శంకరయ్య, వసతి గృహ సంక్షేమ అధికారి చంద్రశేఖర్, కానిస్టేబుల్ విజయ్, ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి సతీష్, కుల సంఘం అధ్యక్షులు కొలపాక సతీష్, మోదీగం రాజనర్సయ్య, బెజ్జంకి రమేష్, తోట రాజం, మంగళపల్లి లచ్చం, కుల సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నాల్గవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో నాల్గవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. జగిత్యాల జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు 30 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించడం జరిగింది. జనరల్ కోర్సులకు సంబంధించి 5828 విద్యార్థులకుగాను 5752 విద్యార్థులు హాజరు కాగా 76 విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 836 విద్యార్థులకుగాను 800 విద్యార్థులు హాజరు కాగా36 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తంగా 98.31% విద్యార్థులు పరీక్షలు రాశారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత మల్లాపూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లాలో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి లోనవుతున్న వారు టెలిమానస్ సహాయ కేంద్రం నెంబర్ 14416 కి ఫోన్ చేసిమానసిక వైద్యుల సహాయం పొందగలరని తెలిపారు.

# నీరుగారుతున్న పౌర హక్కుల కార్యక్రమం

## - "మమ"అనిపించిన అధికారులు - సమాచార లోపంతో హాజరుకాని గ్రామస్తులు
## - పంచాయతీ కార్యదర్శి తీరుపై గ్రామస్తుల అసహనం

**సూర్య ఎండపల్లి**

పౌర హక్కులు సామాజిక న్యాయం వంటి అంశాలు, రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రభుత్వం ప్రతినెల చివరి వారంలో పౌరహక్కుల దినోత్సవం పేరిట ప్రతిష్టాత్మకంగా కార్యక్రమం నిర్వహిస్తున్న, ఆ కార్యక్రమం స్ఫూర్తిని మాత్రం క్షేత్రస్థాయిలో అధికారులు తీసుకువెళ్లలేకపోతున్నారనే భావన ప్రజల్లో వ్యక్తం అవుతుంది. దీనికి నిదర్శనమే శనివారం మండలంలోని ఉండెడ గ్రామంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవం, ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల రెవెన్యూ అధికారుల నుండి గ్రామపంచాయతీకి ఆదేశాలు ఉన్న కార్యదర్శి మాత్రం నాకెందుకులే అనుకున్నారేమోగాని గ్రామంలో డప్పు చాటింపు కార్యక్రమాన్ని చేయలేకపోయారనీ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతిష్టాత్మక



కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తరుణంలో గ్రామస్తులందరికీ సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులదే అయినా, ఆ దిశగా ప్రయత్నాలు చేయకపోవడం అధికారుల పని తీరుకు నిదర్శనంగా నిలుస్తుంది. అరకొర సమాచారంతో అక్కడున్న గ్రామస్తుతో అధికారులు కార్యక్రమాన్ని మమ అనిపించడం కోసమెరుపు. ఆలస్యం అమృతం విషం అన్న చందంగా కార్యక్రమాన్ని మమ అనిపించడంలో అధికారులు కీలక పాత్ర పోషించారు. విషయాన్ని గ్రహించిన రెవెన్యూ అధికారులు వచ్చే నెల చివరి వారంలో ఉండెడ గ్రామంలో మరోసారి పౌరహకుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అన్వేష్, మహమ్మద్ అప్సర్ జిపిఓ సుజాత, పోలీస్ కానిస్టేబుళ్లు వెంకటేష్ శేఖర్,పంచాయతీ కార్యదర్శి మారుతి,, వ్యవసాయ విస్తరణ అధికారి సందీప్, ఉపసర్పంచ్ పోతు రవి పశు వైద్య సిబ్బంది నవీన్ ఆశా కార్యకర్త,పాల్గొన్నారు,కాగా పౌర హక్కుల దినోత్సవంలో అవగాహన కల్పించాల్సిన మండల స్థాయి పలు శాఖల సిబ్బంది అయిన గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు పంచాయతీ రాజ్ ఏ ఈ అసిస్టెంట్ ఏ ఈ విద్యుత్ శాఖ, పలు శాఖల అధికారులు హాజరు కాకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# 'పిల్లలు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి'

## - రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పాఠశాల పిల్లలు విజ్ఞాన శాస్త్రం పట్ల అభిరుచిని పెంచుకొని, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య అన్నారు. ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఆధ్వర్యంలో జాతీయవిజ్ఞాన దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విజ్ఞాన మేళా నిర్వహించారు. పిల్లలు తయారు చేసిన విజ్ఞాన పరికరాలు, ప్రయోగ అంశాలను ప్రదర్శించారు. ఇందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన బాలబాలికలకు ప్రధా



నోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ శాస్త్రీయ పరిజ్ఞానం మనిషిని ఉన్నతునిగా చేస్తుందని, సమాజంలో రోజురోజుకు మూఢనమ్మకాలు పెరిగిపోతున్నాయని, వాటి వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు.ప్రతి ఒక్కరూ సామాజిక మార్పు తీసుకురావాలని ఆయన కోరారు. పిల్లలు క్రమశిక్షణ, సత్ప్రవర్తన, సామాజిక స్పృహతో పాటు శాస్త్రీయ వైఖరి కలిగి ఉండాలన్నారు. సర్ సివి రామన్‌తోపాటు పలువురు శాస్త్రవేత్తల ఆవిష్కరణలు, వారి గొప్పతనం గురించి వివరించారు. అనంతరం ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, గోపిశెట్టి సుప్రియలు శాస్త్ర విజ్ఞానం ప్రాముఖ్యతను వివరించారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలో చిన్నారి పిల్లలు విజ్ఞానంకు సంబంధించిన చక్కని పరికరాలు తయారు చేసి ప్రదర్శించారు. తర్వాత పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, ఉపాధ్యాయినులు మంద శ్రీవాణి, ఎల్ల ప్రవంతి, గోపిశెట్టి సుప్రియ, విద్యార్థినీ, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

# ప్రేమిస్తున్నానని నటించి... మోసం చేసిన ఘనుడు... మద్దతు తెలిపిన తల్లి

## - నిందితుల అరెస్ట్ - కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్

**సూర్య కరీంనగర్**

తనతో పాటు ఉద్యోగం చేస్తున్న అమాయకురాలిని ప్రేమిస్తున్నానని మాయమాటలు చెప్పి మోసం చేసిన నిందితున్ని అతని తల్లిని కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. అభ శుభం తెలియని దళిత యువతిని లోబర్చుకునేదుకు ప్రేమించినట్టుగా నటించారన్న ఆరోపణలపై సమగ్రంగా విచారణ జరిపి కటకటాలకు పంపించామని కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ తెలిపారు. సంఘటనా వివరాల్లోకి వెళ్తే... మంచిర్యాల జిల్లాకు చెందిన ఓ యువతి కరీంనగర్ సమీపంలోని చల్మెడ హస్పిటల్ లో గత కొంత కాలంగా ఉద్యోగం చేస్తున్నారు. ఇదే హస్పిటల్‌లో ఆరోగ్య శ్రీలో డాటా ఎంట్రీ ఆపరేటర్ గా పని చేస్తున్న బాగోతం రాకేష్ (24)తో ఏర్పడిన పరిచయంతో తాను ప్రేమిస్తున్నానని సదరు యువతిని నమ్మించాడు. గత సెప్టెంబర్ నెలలో మాట్లాడుకుందామని చెప్పిన బాగోతం రాకేష్ బాధితురాలిని తన ఇంటికి తీసుకవెళ్లి ఆమెను శారీరంగా వాడుకున్నాడు. భవిష్యత్తులో పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాం కదా అని నమ్మించిన రాకేష్ ఆమె వద్దన్నా వినకుండా పలుమార్లు ఆమెపై అత్యాచారానికి ఒడిగట్టాడు. ఈ విషయం గురించి రాకేష్ తల్లి పద్మకు బాధితురాలు వివరించగా వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు కదా అని కొడుకు చర్యలకు సానుకూలంగా మాట్లాడింది. గత సంవత్సరం నవంబర్ నెలలో గర్భం దాల్చిన బాధితురాలు తనను పెళ్లి చేసుకోవాలని రాకేష్ ను అడగగా అతను కొన్ని ట్యాబ్లెట్స్ తీసుకవచ్చి వాటిని వేసుకోవాలని లేనట్టయితే చంపేస్తానని బెదిరించాడు. ట్యాబ్లెట్లు వేసుకుంటేనే పెండ్లి చేసుకుంటానని నమ్మబలికిన రాకేష్ గురించి అతని తల్లి పద్మకు చెప్పుకోగా కులం పేరుతో దూషిస్తూ... నిన్ను నా కొడుకు ఎలా పెళ్లి చేసుకుంటాడనుకున్నావంటూ దుర్భాషలాడింది. ఈ మేరకు బాధితురాలు కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డికి పిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. అట్రాసిటీ కేసుతో పాటు అత్యాచారం కేసుకు సంబంధించిన పూర్తి విచారణ జరిపిన అనంతరం బొమ్మకల్ గ్రామానికి చెందిన తల్లి కొడుకులు పద్మ, రాకేష్ లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్టు ఏసీపీ విజయ్ కుమార్ తెలిపారు.

# విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి

**- విద్యా కమిషన్ సిఫారసులు సవరించాలి**
**- బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష**

**సూర్య - పెద్దపల్లి రూరల్**

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లాలోని వివిధ విద్యా సంస్థల యాజమాన్యాలతో బీసీ జేఏసీ, సాధిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ప్రభుత్వానికి విద్యారంగానికి 18 శాతం నిధులు కేటాయించాలని చెప్పిన సిఫారసులు సరి చేసుకోవాలని సూచించారు. 18 శాతం నిధులు ఎలా ఖర్చుపెడతారో స్పష్టత లేదన్నారు. జిల్లాల వారీగా విద్యాసంస్థల నిర్వాహకులు అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. హైకోర్టు అడ్వకేట్, సామాజిక ఉద్యమకారుడు సాదిక్ అలీ మాట్లాడుతూ ఇప్పటి వరకు కేవలం 6 నుండి 7 శాతం వరకు బడ్జెట్ లో విద్యారంగానికి నిధులు కేటాయించారని అన్నారు. రాహుల్ గాంధీ, సిఎం రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీ మేరకు ఈనెలలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆదిశగా తమ పోరాటం కొనసాగుతుందని, పౌర సమాజాన్ని జాగృతం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. సమావేశంలో నల్లవెల్లి శంకర్, బుచ్చిరెడ్డి, నీతా రెడ్డి, మల్లేశం, కిరణ్, ఉమామహేశ్వర్, కుమార్, సంతోష్, రాజు, సుధాకర్, రాజేందర్, మాలిక్, అరుణ, తదితరులు పాల్గొన్నారు.



## 10 వేల "ఆర్థిక" సహాయం అందించిన ఎన్నారై "తోట సత్యం"

**సూర్య రామడుగు**

రామడుగు మండల కేంద్రానికి చెందిన రాగం నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో నిరుపేద కుటుంబం కావడంతోభార్య లచ్చమ్మ ఇంటి యజమానిని కోల్పోవడంతో ఆమె ఆర్థికంగా పరిస్థితి బాగాలేక కిరాయి ఇంట్లో ఉంటున్న విషయంపై రామడుగు అశోక్ రామడుగు మండల కేంద్రానికి చెందిన ఎన్నారైతోట సత్యం సత్యం కు వివరించారు. దీంతో వెంటనే తోట సత్యం స్పందించి రాగం లచ్చమ్మ కు 10 వేల ఆర్థిక సహాయం రామడుగు అశోక్ కర్ర శ్రీనివాస్ సిరిగిరి వెంకటేష్ చందా అనిల్ చేతుల మీదగా అందించారు. విరాళం అందించిన తోట సత్యంతో పాటు విరాళం ఇచ్చేందుకు కృషిచేసిన వారందరికీ లచ్చమ్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# జిల్లాలో సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేయాలి

**- సైన్స్ ఫోరం మండల కన్వీనర్ కులేరి ప్రేమ్ సాగర్**
**- గర్జనపల్లి పాఠశాలలో ఘనంగా సైన్స్ వేడుకలు**

**సూర్య వీర్నపల్లి**




జిల్లా కేంద్రం లో సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేయాలని బయో సైన్స్ ఫోరం మండల కన్వీనర్ కులేరి ప్రేమ్ సాగర్ అధికారులను కోరారు. శనివారం గర్జనపల్లి ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశానుసారం విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ, సర్ సి వి రామన్ చేసిన పరిశోధనల గురించి వివరించి, ఆయన శాస్త్ర సాంకేతిక అభివృద్ధి కోసం చేసిన కృషిని కొనియాడారు. అనంతరం బయో సైన్స్ ఫోరం మండల కన్వీనర్ కులేరి ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం వివిధ రకాల ఇన్స్పైర్ మనాక్, బాల ఆవిష్కరణ మేళా లు నిర్వహిస్తున్నారని, అలాగే జిల్లాలో సైన్స్ మ్యూజియం కూడా ఏర్పాటు చేయాలని కోరారు. తద్వారా విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి నాయక్, బలరాం, మంజుల, శ్రీనివాస్, కవిత, కార్తీక్‌లు ఉన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శనివారం సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం లోని ఆక్స్ఫర్డ్ పాఠశాల లో ఇగ్నైట్ 2ఖ26 లో భాగంగా విద్యార్థులు సుమారు 200 రకాల ప్రాజెక్టును తయారుచేసి ప్రదర్శించడం జరిగింది. ఎయిర్ డిసాస్టర్, హిమో డయాలసిస్ లాంటి ప్రాజెక్టులే కాకుండా సైన్స్ పైన అవగాహన కల్పిస్తూ అపోహలను తొలగించే ప్రయత్నం చేశారు.ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు పాల్గొని తమ సంతోషాన్ని తెలియజేస్తూ విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ.. ఇటువంటి కార్యక్రమాలు పిల్లల్లో మానసిక వికాసాన్ని, వివేకాన్ని, మనోబలాన్ని పెంపొందిస్తాయని ఇటువంటి కార్యక్రమాలకు విద్యార్థులను ప్రోత్సహించాలని తల్లిదండ్రులను కోరారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకారాన్ని అందించిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ రెడ్డి కిషన్ పద్మజ దేవరాజు రాంప్రసాద్ బచ్చు నేవూరి కమలాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# జగిత్యాల కలెక్టరేట్‌లో గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష

**సూర్య కోరుట్ల**




వచ్చే సంవత్సరం ఫిబ్రవరిలో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలు ఏర్పాట్లపై జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షత వహించగా, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పలు సూచనలు చేశారు. కోమటి కొండపూర్, ఎర్దండి ప్రాంతాల్లో బ్యాక్వాటర్ ఉన్నందున భక్తుల సౌకర్యార్థం బోటింగ్ సదుపాయాలు కల్పించాలని సూచించారు. వాల్గొండ గ్రామంలోని దేవాలయ ప్రాంతంలో భోజనశాల ఏర్పాటు చేసి, ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.పుష్కరాల సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశమున్న నేపథ్యంలో త్రాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, విశ్రాంతి మండపాలు వంటి ప్రాథమిక సదుపాయాలను సమృద్ధిగా ఏర్పాటు చేయాలని సూచించారు. మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట, ఓబులాపూర్, సంగెం శ్రీరాంపూర్, కొత్త దామ్రాజ్‌పల్లి, పాత దామ్రాజ్‌పల్లి, వల్గొండ, గొర్రెపెల్లి, వి.వి.రావుపేట తదితర ప్రాంతాల్లో ప్రత్యేక పుష్కర ఘాట్‌లు ఏర్పాటు చేయడంతో పాటు పార్కింగ్ స్థలాలు, రహదారి సదుపాయాలు, పారిశుద్ధ్య వ్యవస్థలను బలోపేతం చేయాలని అధికారులను కోరారు.అదేవిధంగా ఓబులాపూర్ గ్రామంలోని మల్లన్న స్వామి దేవాలయం, లక్ష్మీ నర్సింహ స్వామి దేవాలయం సమీపంలో ప్రత్యేక పుష్కరఘాట్ ఏర్పాటు చేయాలని, మొగిలిపేట గ్రామంలోని బండరేవు ప్రాంతంలో పుష్కరఘాట్ నిర్మాణం చేపట్టాలని సూచించారు.మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక సహాయక కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని, భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు.

## వార్డుమెంబర్లకు పంచాయితీరాజ్ వ్యవస్థ కీలకం

**- గ్రామాల అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషిస్తాం.**

**- విజయవంతంగా పూర్తి అయిన వార్డు మెంబర్ల మొదటి విడత శిక్షణా తరగతులు.**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండల కేంద్రంలోని 9గ్రామాల వార్డు మెంబర్లు గ్రామ అభివృధిలో ముఖ్యపాత్ర పోషిస్తామని వార్డ్ మెంబర్లకు పంచాయతీరాజ్ వ్యవస్థ కీలకమైన బాధ్యతలు కట్టబెట్టిందని ఇందుర్తి ఉప సర్పంచ్ చింతపూల అనిల్ కుమార్ తెలియజేశారు. మండల కేంద్రంలోని 9 గ్రామాల వార్డు మెంబర్లకు సంబంధించిన 5రోజుల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా ఇందుర్తి ఉపసర్పంచ్ చింతపూల అనిల్ కుమార్ విలేకరులతో మాట్లాడారు.ఈ శిక్షణ కార్యక్రమంలో మండలంలోని 9గ్రామాలకు సంబంధించిన ఉపసర్పంచులు,వార్డు సభ్యులు మొత్తం కలిపి 92మంది శిక్షణా కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018గురించి,దాదాపు మొత్తం 18రకాల ముఖ్యమైన అంశాల గురించి సవివరంగా తెలుసుకోవడం జరిగిందన్నారు.ఈనెల 27న ముగిసిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఎంపిడిఓ విజయ్ కుమార్ హాజరై శిక్షణలో పాల్గొన్న వార్డు మెంబర్లను,వారికి శిక్షణ ఇచ్చిన అయిదుగురు వివిధ మండలాల పంచాయితీ కార్యదర్శులను ఈ అయిదు రోజుల కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించిన స్థానిక ఎంపివో ఖాజా మొయినుద్దీన్ ను అభినదించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఇందుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి సుమంత్,ఉపసర్పంచ్ చింతపూల అనిల్ కుమార్ తోపాటు వార్డు మెంబెర్స్ తోట లావణ్య,గట్టు లక్ష్మీ,అందే పూజ,అందే స్వరూప,బింగి విజయ,తోట లక్ష్మణ్,ఎస్ కే ఉమ్మర్,నడిగొట్టు కిరణ్,అందే బాబు,అందే తిరుపతి,కముటం అనిల్ పాల్గొని ఎంపీడీవో చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందుకోవడం సంతోషంగా ఉందని ఉప సర్పంచ్ వివరించారు.గ్రామ అభివృద్ధిలో తమ భాగస్వామ్యం ఏ విధంగా ఉండాలో ఐదు రోజుల శిక్షణలో అద్భుతంగా వివరించారని మండల పరిషత్ అధికారులకు, వారు ధన్యవాదాలు తెలిపారు.



## సింగరేణి ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వర్ణోత్సవ వేడుకలు

**సూర్య-గోదావరిఖని**

సింగరేణి ప్రాంతంలో విద్యా వికాసానికి నిలయంగా నిలిచిన ఇక్కడి సింగరేణి ఉన్నత పాఠశాల 50వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు సింగరేణి ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ గౌరవ అతిథిగా హాజరై కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు. కార్యక్రమం పాఠశాల కరస్పాండెంట్ ఎం.రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. విశిష్ట అతిథిగా ఏఐటీయూసీ డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన వేదికను ముఖ్య అతిథులు ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి స్వర్ణోత్సవ వేడుకలను ఆరంభించారు. వివిధ క్రీడా, సాంస్కృతిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ ఏడాది చాంపియన్‌షిప్ సాధించిన అఖిల్ అండ్ టీమ్ జి.సిరివల్లి విద్యార్థులకు ప్రత్యేక పురస్కారాలు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణ కలిగించాయి. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ మాట్లాడుతూ, గత 50 ఏళ్లలో ఈ పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన అనేక మంది విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకుని సంస్థకు, సమాజానికి గౌరవం తీసుకొచ్చారు. వారిని ఆదర్శంగా తీసుకుని ప్రస్తుత విద్యార్థులు కృషి, పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సింగరేణి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్, డిప్యూటీ పర్సనల్ ఆఫీసర్ నాగుల వేణు, సీనియర్ పి.ఓ హనుమంతరావు, లేడీస్ క్లబ్ సెక్రటరీ శిరీష చంద్రశేఖర్, సేవా సెక్రటరీ బీనాసింగ్ తదితరులతోపాటు పాఠశాల సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.స్వర్ణోత్సవ వేడుకలు పాఠశాల చరిత్రలో మరో మైలురాయిగా నిలిచాయి.




## కోరుట్లలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

**సూర్య కోరుట్ల**

పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చిరంజీవి హాజరై విద్యార్థినీ విద్యార్థులు రూపొందించిన శాస్త్ర ప్రాజెక్టులను సందర్శించి అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థులు ప్రతిభావంతులైన శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఏ. బారీ మాట్లాడుతూ, సైన్స్ అనేది క్రమబద్ధమైన అధ్యయనం అని పేర్కొన్నారు. భారత శాస్త్రవేత్తలు దేశాన్ని సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రపంచం సంక్షోభంలో ఉన్నప్పుడు భారత శాస్త్రవేత్తలు వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసి దేశాన్ని శాస్త్ర రంగంలో ఉన్నత స్థానంలో నిలిపారని అన్నారు.పాఠశాల ప్రిన్సిపల్ సెలెన్ బారీ మాట్లాడుతూ, ఈ భూమిపై ప్రతి అంశం శాస్త్రంతో ముడిపడి ఉందని, విద్యార్థులు విజ్ఞానాన్ని సాధనగా చేసుకుని గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఉత్తమ ప్రదర్శనలుగా నిలిచిన ప్రాజెక్టులకు ముఖ్యఅతిథి చిరంజీవి , కరస్పాండెంట్ శ్రీ ఎం.ఏ. బారీ, ప్రిన్సిపల్ శ్రీమతి సెలెన్ బారీ , చైర్మన్ శ్ ఎం.ఏ. హాది చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి కరస్పాండెంట్ శ్రీ ఎం.ఏ. బారీ ప్రిన్సిపల్ శ్రీమతి సెలెన్ బారీ చైర్మన్ ఎం.ఏ. హాది ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## బ్రిలియంట్" మోడల్ పాఠశాలలో అలరించిన "సైన్స్ ఫెయిర్".

**సూర్య రామడుగు**

రామడుగు మండల కేంద్రంలోని బ్రిలియంట్ మోడల్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఒకటి నుండి ఐదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా వివిధ శాస్త్రీయ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.పర్యావరణ పరిరక్షణ వర్షపు నీటి సంరక్షణ సౌరశక్తి వినియోగం విద్యుత్ ఉత్పత్తి విధానాలు సౌర కుటుంబం వంటి అంశాలపై విద్యార్థులు రూపొందించిన మోడళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతి విద్యార్థి తన ప్రాజెక్ట్‌ను స్పష్టంగా వివరిస్తూ ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించడం గర్వకారణంగా నిలిచింది.విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సైన్స్ ఫెయిర్ లోఉత్తమ ప్రదర్శనలకు సర్పంచ్ ఎండి మోయిజ్ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తోట కిరణ్ ఉపాధ్యాయుల బృందం తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలి

**-సీనియర్ సివిల్ జడ్జి భవాని, జీఎం బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి మార్కులు సాదించాలని సీనియర్ సివిల్ జడ్జి భవాని, ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. 8 ఇంక్లైన్ కాలనీలోని సింగరేణి సీబీఎస్ఈ ఉన్నత పాఠశాలలో 49 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రామగుండం -2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య పాఠశాల వార్షికోత్సవ వేడుకలను జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య మాట్లాడుతూ 49 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థానానికి చేరుకున్నారని, గతంలో ఈ పాఠశాల విద్యార్థుల వరుస ఫలితాలతో హ్యాట్రిక్ సాధించడంతో సింగరేణిలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి మార్కులతో మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సంస్థకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అందరి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సీబీఎస్ఈ తరగతులు ప్రవేశపెట్టి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేశామన్నారు . అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి భవాని,డాక్టర్ అభిలాష్ దంపతులు విచ్చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అరవిందరావు (ఏజీఎం పర్సనల్), ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, ఐఈడీ ఎజిఎం చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుందర్ రాజు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్, జూనియర్ ఇన్స్పెక్టర్ పిపి రాజయ్య, షిఫ్ట్ జమేదార్ తోట రాజేశం, ఇంటెలిజెన్స్ గార్డ్ మహబూబ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య మేడిపల్లి**



మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలను స్థానిక పి ఎన్ ఆర్ గార్డెన్ లో శనివారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుందారపు మహేందర్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులను విద్యాపరంగా, క్రీడలపరంగా, మానసిక ఉల్లాసానికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరంతరం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ విద్యార్థుల అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మైనర్ విద్యార్థులకు తల్లిదండ్రులు బైకులు ఇవ్వవద్దని కోరారు. ప్రతి ఒక్కరూ వాహనాన్ని నడిపేటప్పుడు విధిగా హెల్మెట్లు ధరించటం వలన ప్రమాదా బారిన పడకుండా ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కుందారపు జితేందర్, డైరెక్టర్లు నాగరాజు, గంగాధర్, మేడిపల్లి గ్రామ సర్పంచ్ మకిలి దాసు, ఉప సర్పంచ్ ఆర్మూర్ అర్జున్, మాజీ జెడ్పిటిసి కుందారపు జలంధర్, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఎదులాపురం దయాకర్, ప్రెస్ క్లబ్ సభ్యులు, అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులకు ఘన సన్మానం

**సూర్య చందుర్తి**



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎన్గల్ లో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు గుర్రం కృష్ణ రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమంశనివారం ఘనంగా నిర్వహించారు. 29 ఏళ్ల సుదీర్ఘ సేవా కాలం అనంతరం ఉపాధ్యాయ వృత్తి నుండి ఉద్యోగ విరమణ చెందడం,విద్యార్థులను విడిచి వెళ్లడం చాలా బాధగా ఉందని కృష్ణ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా విచ్చేసిన డీటీ ఎఫ్ పూర్వ అధ్యక్షులు రఘుశంకర్ రెడ్డి చందుర్తి మండల విద్యాధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంత పవిత్రమైనదని, విద్యాబోధనలో విద్యార్థులతో మమేకమై ఎందరో విద్యార్థులను జ్ఞానాన్ని అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దిన కృష్ణారెడ్డి గారు ధన్యులని పొగిడారు.ఉద్యోగ విరమణ అనంతర భావి జీవితం ఆరోగ్యంగా ఉండాలని అతిథులు ఆకాంక్షించారు.ఈ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వంగ తిరుపతి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మల్లేశం, డీటీ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజిరెడ్డి,ఆడిట్ కమిటీ సభ్యులు బూర సదానందం, జిల్లా అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జిల్లాలోని వివిధ సంఘాల బాధ్యులు, మండలంలోని వివిధ సంఘాల బాధ్యులు బంధువులు ఉపాధ్యాయులు ,గ్రామ ప్రజలు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# డిఫెన్సివ్ డ్రైవింగ్‌తో 80 శాతం ప్రమాదాలు నివారించవచ్చు

**-హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి.. ట్రాఫిక్ నియమాలను గౌరవించండి -రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**సూర్య-గోదావరిఖని**



వాహనాలు నడిపే సమయంలో రోడ్డు పరిస్థితులు, వాహనాలు క్రమ పద్ధతిలో వెళ్తున్నాయా లేదా అనే విషయాలను గమనిస్తూ.. ఇతరుల తప్పుల వల్ల ప్రమాదాలు జరగకుండా ముందే గుర్తించి అప్రమత్తంగా వాహనాన్ని నడపడాన్ని (డిఫెన్సివ్ డ్రైవింగ్) అలవాటు చేసుకుంటే సుమారు 80 శాతం వరకు ప్రమాదాలను నివారించవచ్చని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వం, డీజీపీ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నిర్మూలన లక్ష్యంగా "అరైవ్--అలైవ్" రెండో విడత కార్యక్రమంలో భాగంగా శనివారం గోదావరిఖని పట్టణంలోని సింగరేణి విటిసి కేంద్రంలో విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. గోదావరిఖని వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో, ట్రాఫిక్ పోలీసుల సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీ హాజరై మాట్లాడుతూ, ముఖ్యంగా యువత, డ్రైవర్లలో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వివరించారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం పోలీసుల బాధ్యతేనని స్పష్టం చేశారు. అయితే శాశ్వత మార్పు రావాలంటే ప్రతి వాహనదారుడు తన మనసులోనే ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలనే సంకల్పం చేసుకోవాలని సూచించారు. తాగి వాహనం నడపడం చిన్న తప్పు కాదని, అది తమ కుటుంబానికే కాకుండా ఇతర కుటుంబాలకు కూడా అపార నష్టం కలిగించవచ్చని హెచ్చరించారు. "ప్రాణం కంటే విలువైనది ఏదీ లేదు. ప్రాణం ఉంటేనే అన్నీ సాధ్యమవుతాయి" అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని కోరారు. ప్రమాదంలో తప్పు ఎవరిదన్నది కంటే, దాని వల్ల రెండు కుటుంబాలు ఇబ్బందులు పడతాయని గుర్తుంచుకోవాలని సూచించారు. సమాజ అవగాహనతో అందరూ కలిసి రోడ్డు ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తమ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, సహోద్యోగులకు రహదారి భద్రతపై చైతన్యం కల్పించాలని, సోషల్ మీడియా, వ్యక్తిగత సంభాషణల ద్వారా సందేశాన్ని విస్తరించాలని కోరారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరిగా పాటించాలని, ట్రాఫిక్ నియమాలను గౌరవించాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం ట్రాఫిక్ ఏసీపీ సిహెచ్.శ్రీనివాస్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, రోడ్ సేఫ్టీ పెద్దపల్లి జోన్ ఇన్‌చార్జ్ ఇన్స్పెక్టర్ రమేష్‌బాబు, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ మనోహర్, ట్రాఫిక్ ఎస్ఐ హరీష్ శేఖర్, విటిసి ప్రిన్సిపల్, సిబ్బంది, ఆటో డ్రైవర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని కాసులపల్లె ట్రీనిటి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్ సివి రామన్, రామన్ ఎఫెక్ట్ సందర్భంగా వైజ్ఞానిక ప్రదర్శనలు చిన్నారి బాలబాలికలు ప్రదర్శించి చక్కగా వివరించారు. ఇట్టి వైజ్ఞానిక ప్రదర్శనలు సైన్స్ ఎగ్జిబిషన్లో సైన్స్ విభాగం 29 సాంఘిక విభాగము 19 గణిత విభాగము 19 తెలుగు హిందీ ఇంగ్లీష్ విభాగాల నుండి 15 ప్రదర్శనలు చిన్నారులు ఎగ్జిబిట్ చేశారు. కాసులపల్లి సర్పంచ్ గద్దల రాజశేఖర్, ఉప సర్పంచ్ హరీష్, వార్డ్ మెంబర్ అమరగొండ రాకేష్, పూర్వ విద్యార్థులు మహేందర్ రెడ్డి,సంజీవ్,నవీన్, రాజశేఖర్,మహేందర్, సతీష్, రామయ్య పల్లి మాజీ ఉపసర్పంచ్ పోషకులు పంజాల శ్రీనివాస్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రామస్వామి, సమ్మయ్య, భూదేవి శ్యామల, సౌందర్య, గీత, మౌనిక, సువార్త, సతీష్ కుమార్, మంగ, ప్రదర్శనలు పలువురిని ఆలోచింపజేశాయని మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విషయ పరిజ్ఞానాన్ని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రిన్సిపాల్ అడప బాపురెడ్డి తెలియజేశారు.

## పోస్టాఫీసు పథకాలను సద్వినియోగం చేసుకోండి

**-సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**




పోస్టాపీసు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు అన్నారు. శనివారం రత్నాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో బ్రాంచ్ పోస్టు మాస్టర్ ఊరుగొండ వెంకన్న, అసిస్టెంట్ బిపిఎం బోడ రాహుల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించగా సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుకన్య సమృద్ధి యోజన, పోస్టాపీసు నెలవారీ ఆదాయ పథకం, కిసాన్ వికాస్ పత్ర, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్, టైమ్ డిపాజిట్ ఖాతా, రికరింగ్ డిపాజిట్, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, వివిధ పథకాల పై వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్, స్థానిక నాయకులు జక్కుల చందన్, సందవేన కుమార్, పబ్బ మొగిలి, కండె కిష్టయ్య, బోగే సతీష్, ఇజ్జగిరి సంపత్, ముదుసు నర్సయ్య, పానుగంటి ప్రశాంత్, పీట్ల శేఖర్, జంగేటి కుమార్, గుండ రాధయ్య, దాసరి మల్లి, అమరగొండ శ్రీనివాస్, కొదురుపాక భీమయ్య, అబ్బ చంద్రయ్య, లక్ష్మణ్ రావు, మెడగొండ రాజయ్య, గుమ్మడి లక్ష్మయ్య, ముక్కెర వినయ్, బెజ్జాల పోషం, అమరగొండ అనిల్, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, పాల్గొన్నారు.

## జేఎన్టీయూలో జోరుగా బి-జోన్ స్థాయి క్రికెట్ పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని జేఎన్టీయూ కళాశాలలో గత మూడు రోజులుగా సాగుతున్న బి-జోన్ స్థాయి క్రికెట్ పోటీలు పోటా పోటీగా జరుగుతున్నాయి. మూడవ రోజు జరిగిన లీగ్ మ్యాచ్ లో ఆడిన రెండు మ్యాచ్ లు నెగ్గి హుజురాబాద్ కిట్స్ సెమీ ఫైనల్ కు దూసుకెళ్లింది. ఉదయం జరిగిన మ్యాచ్ లో వరంగల్ కు చెందిన వాగ్దేవి (అటానమస్) జట్టుపై కిట్స్ జట్టు 5 వికెట్ల తేడాతో నెగ్గింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా యశ్వంత్ రెడ్డి ఎంపికయ్యారు. రెండో మ్యాచ్ లో వాగ్దేవి జట్టు కరీంనగర్ కు చెందిన వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలపై 21 పరుగుల తేడాతో గెలుపొందింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ను బన్నీ దక్కించుకున్నారు.సాయంత్రం జరిగిన మ్యాచ్ లో కిట్స్ హుజురాబాద్ జట్టు వాగేశ్వరి జట్టుపై 9 వికెట్ల తేడాతో గెలిచింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా అద్నాన్ ఎంపికయ్యారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పింగిళి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బహుమతి ప్రధానోత్సవ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ లను సింగరేణికి చెందిన ఆర్జీ-3 సోలార్ ప్లాంట్ ఇంచార్జి బూస శ్రీనాథ్, అడ్రియాల డిప్యూటీ మేనేజర్ శ్రావణ్, వెంకటేష్, ఫైనాన్స్ అధికారి విక్రమ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపైర్లు సత్య, విష్ణు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం..సైన్స్ దినోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలో గల ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తీసుకొచ్చినటువంటి తినుబండారాలు ఎంత రుచికరంగా ఉన్నాయని ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి ముఖ్య అతిథులు, పోషకులు ఎంతగానో ఆనందపడ్డారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థి, విద్యార్థులకు షాపులో, రోడ్డుపై నుంచి తినుబండారాలు తిన్నట్లయితే విద్యార్థుల యొక్క ఆరోగ్యం చెడిపోతుందని పలువురు తెలిపారు. ఇలాంటి కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మంచి రుచికరమైనటువంటి వంట పదార్థాలు పిల్లలకు పోషకాహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ కి వచ్చినటువంటి డబ్బును మండల కేంద్రంలో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నటువంటి వారికి అందించడం జరుగుతుందని పాఠశాల కరస్పాండెంట్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, జంగపల్లి అజయ్, వార్డ్ మెంబర్ సత్యవతి, పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకట్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ రాజమణి, మల్యాల మహేష్, మెడగోని శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షులు సతీష్, భూలక్ష్మి, గౌతమి, చామంతి, నాగరాణి, సుమ, రజిత, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ప్రముఖ శాస్త్రవేత్త సర్ సి.వి రామన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు బాలె శేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం మన జీవితంలో కీలక పాత్ర పోషిస్తోందని,విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచిస్తూ పరిశోధనాత్మక భావనలను పెంపొందించుకోవాలని సూచించారు.సర్ సి.వి. రామన్ చేసిన పరిశోధనలు భారతదేశానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని తీసుకువచ్చాయని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రసంగాలతో ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్,జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు అయిత శ్రీలక్ష్మి,భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు శ్వేత, ఇతర ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా వార్డు సభ్యులకు దిశా నిర్దేశం

**సూర్య, రాయికల్**



రాయికల్ మండల పరిషత్ కార్యాల యంలో గత ఐదు రోజులుగా 2వ బ్యాచ్ 18 గ్రామాల వార్డ్ సభ్యులకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ఈ ముగింపు కార్యక్రమానికి రాయికల్ ఎంపీవో సుష్మా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వార్డు సభ్యులు గ్రామ అభివృధి లో కీలక పాత్ర పోషించాలని సూచించారు.శిక్షకులు దేవదాస్ మాట్లాడుతూ వార్డ్ సభ్యులు తమ పరిధి లోని సమస్యలను గుర్తించి,వాటిని పరిష్కరించడంలో వారి భాధ్యతను, త్రాగునీరు, పారిశుధ్యం,వీధి దీపాల నిర్వహణలో వార్డు సభ్యుల పాత్రను వివరించారు.సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు చేరవేయడంలో వార్డ్ సభ్యులు క్రియాశీలకంగా వ్యవహరించాలని సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమం లో సహ శిక్షకులు కృష్ణ చైతన్య, తిరుపతి,నరేష్ పాల్గొన్నారు.

## నవతరం శాస్త్రవేత్తల నాంది... అలుగునూరు ప్రతిభ కళాశాల సైన్స్ మేళా

**సూర్య, తిమ్మాపూర్**



జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా అలుగునూరు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కళాశాలలో విద్యార్థినులు నిర్వహించిన సైన్స్ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. పర్యావరణ పరిరక్షణ, రోబోటిక్స్, అంతరిక్ష పరిశోధనల వంటి అంశాలపై విద్యార్థినులు రూపొందించిన నమూనాలు వారి సృజనాత్మకతకు అద్దం పట్టాయి.ముఖ్య అతిథిగా విచ్చేసిన జోనల్ అధికారి ప్రత్యూష విద్యార్థినుల ప్రతిభను ప్రశంసిస్తూ, నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలని కొనియాడారు. వైస్ ప్రిన్సిపాల్ మాధవి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శన... జిజ్ఞాసకు నిదర్శనం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం ఇప్పలపల్లి గ్రామ పరిధిలోగల క్రిసెంట్ ఉన్నత పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ప్రదర్శించిన ఈ ప్రదర్శన పలువురిని ఆకట్టుకున్నాయి. కొంతమంది రైతులకు సేంద్రీయ ఎరువులు ఎలా వినియోగించా లోప్రదర్శించారు.మరికొంతమంది పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలో,వ్యవసాయాన్ని తక్కువ ఖర్చుతో ఎలా చేయాలో వ్యవసాయ మార్గాల గురించి,ఇంకొంత మంది తమ చిట్టి బుర్రలకు పదును పెట్టి కిడ్నీలు,ఉపిరి తిత్తులు పనితీరు వంటి నమూనాలు విద్యార్థులు స్వయంగా తయారు చేసుకొని వచ్చి ప్రదర్శించారు. ఇందులో దాదాపుగా 60 నుండి 70 ప్రాజెక్టులు ప్రదర్శించ బడ్డాయి.ముఖ్యంగా పీరియడ్ స్టిములేటర్, లీఫీ కార్బన్,ప్యూ రీ ఫియర్, టెస్లా కా ఇల్,మైక్రో వంటి స్కోప్,గ్లోబల్ వార్మింగ్ ఎ పెక్ట్, ఆరోగ్యం,అనారోగ్యానికి సంబంధించిన ఆహార పదార్థాలు,క్విజ్ బోర్డు, మైండ్ కాన్సెంట్రేషన్ గేమ్, చంద్రయాన్..3 వంటి నమూనాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్రిసెంట్ పాఠశాలల చైర్మన్ సయ్యద్ వజహతుల్లా అయాజ్, సీ ఈవో సయ్యద్ తహబిలాల్, ఎం డి జమీరుద్దీన్ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ పిల్లలు కొత్తగా ఆలోచించడం నేర్చుకోవాలని, ప్రతి విషయాన్ని సృజనాత్మకంగా ఆలోచించాలని, కొత్త కొత్త విషయాల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో మీరు కూడా గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి జీవితంలో స్థిరపడాలన్నారు. ప్రస్తుత సమాజంలో విజ్ఞాన శాస్త్రం లేకుండా జీవించడం చాలా కష్టం అన్నారు. దీనిని బోర్ గా కాకుండా ఇష్టంతో చదివి నిష్ణాతులుగా తయారు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జాఫర్ తో పాటు వైస్ ప్రిన్సిపల్ షరీఫ్ సీనియర్ ఉపాధ్యాయుడు బైరి రాజా వీరు, ఫర్జానా, ఎస్వి కృష్ణారెడ్డి, ఆలీ, మమత, శ్రీలే ఖ, తదితర ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులకు ఘన సత్కారం

**-సమాజ క్షేమం కోసం జీవితాన్ని అంకితం చేసేవారు పోలీసులు -రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**సూర్య-గోదావరిఖని:**



తమ కుటుంబ క్షేమం కన్నా సమాజ క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని.. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబాలతో ఎక్కువ సమయం గడుపుతూ సంతోషంగా జీవించాలని రామ గుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కోరారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ లో సుదీర్ఘకాలంగా సేవలు అందించి పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను శనివా రం ఘనంగా సత్కరించారు. కమిషనరేట్ కార్యాల యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన ఎస్సై నక్క శామ్యూల్ పాల్ (సీసీఎస్ మంచిర్యాల), ఎస్సై నూనే శ్రీనివాస్ (మందమర్రి), ఏఎస్ఐ హెచ్.వెంకటేష్ బాబు (గోదావరిఖని వన్‌టౌన్), ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎండి అలీముద్దీన్ (సిఏఆర్ రామ గుండం), హెడ్ కానిస్టేబుల్ ఎం. విజేందర్ రెడ్డి (జూలపల్లి)లను సీపీ పూలమాలలు వేసి, జ్ఞాపికలు అందజేసి సత్కరించారు.ఈ సందర్భం గా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, పోలీస్ ఉద్యోగం కేవలం విధి మాత్రమే కాకుండా సేవా ధర్మమని అన్నారు. విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులు, సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పనిచేసిన సందర్భాలు అనేకమని గుర్తుచేశారు. వారి సేవలు సమాజానికి చిరస్మరణీయమని కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో కమిషనరేట్ అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఆర్ఐలు శేఖర్, మల్లేశం, రామగుండం పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. పదవీ విరమణ పొందిన అధికారులకు సీపీ శుభాకాంక్షలు తెలుపుతూ, వారి సేవలను గుర్తు చేస్తూ అభినందనలు తెలిపారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

## ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

**సూర్య .ఇల్లంతకుంట**



మండల కేంద్రమైన ఇల్లంతకుంట వాణినికేతన్ హై స్కూల్ లో సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరి గాయి. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు తయారుచేసి తీసుకుని వచ్చిన సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించా రు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సివి రామన్ కాంతి కిరణాలపై పరిశోధన చేసి భారతదేశా నికి మొదటి నోబెల్ ప్రైజ్ సాధించిన రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజు ఫిబ్రవరి 28 అని ఈరోజును జాతీయ సైన్స్ దినోత్సవముగా జరుపు కుంటున్నామని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవా లని సూచించారు. సైన్స్ లేని ప్రపంచాన్ని మనం ఊహించలేమన్నారు. శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు బంగా రుమయం అవుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ఉత్తమ ప్రాజెక్టులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సి పాల్ శ్రీనిధి. ఉపాధ్యాయులు శ్రీనివాస్. రాజు, రమేష్, సంతోష్, తిరు పతి, రాజు, సుమంగళి, శోభ, రేఖ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, మౌనిక, కళ్యాణి, షమీమా, రేణుక, జలజ, శాంత, పద్మ, స్వాతి, రేణుక, సునీతల తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు భరోసా వెంటనే విడుదల చేయాలనీ తహసీల్దార్ కు వినతి పత్రం

**సూర్య చందుర్తి**



రైతు భరోసా డబ్బులు వెంటనే రైతుల ఖాతాలో జమ చేసి రైతులను ఆదు కోవాలని రైతు సంక్షేమ సంఘము మండలశాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ కి వినతిపత్రం సమర్పించారు . ఈ సందర్భంగా సంఘము అధ్యక్షులు చిలుక పెంటయ్య మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని గత ప్రభుత్వం. రైతులు పనులు ప్రారంభ దశలోనే రైతులకు అప్పటి మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు రైతు బాధలను దృష్టిలో పెట్టుకొని రైతుబంధు విడుదల చేసినారు ఈ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాల నడుస్తున్న రెండు రైతు బంధువులు ఎగబెట్టినారు మూడో బంధు ఇప్పటికీ గతి లేదు. మున్సిపాలిటీ ఎన్నికల అప్పుడు ముఖ్య మంత్రి అకౌంట్‌లో డబ్బులు ఇస్తానన్నారు తర్వాత సంక్రాంతి అన్నారు ఇవ్వలేదు రాష్ట్ర ముఖ్యమంత్రి నోటి నుండి ఆదేశాలిస్తే అమలు కావాలి తప్ప అబద్ధాలు ఆడడం ఆ ముఖ్యమంత్రి తగదు వెంటనే రైతుబంధు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసినవ్. వరి పొలాలు పొట్ట దశలో ఉన్నది కాబట్టి ఎల్లంపల్లి శ్రీపాద నీరు విడుదల చేయాలని మండలంలో ఉన్న చెరువులన్నీ నీటితో నింపాలని స్థానిక తహసీల్దారు ద్వారా ప్రభుత్వానికి వినతి పత్రం ద్వారా విన్నపం తెలిపినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతు సంక్షేమ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు మర్రి రాజు. మోత్కుపల్లి దేవయ్య. మర్రి చిన్నరాజు రవీందర్ రెడ్డి. పోతరాజు తిరుపతి. బొల్లు వెంకటి. లింగంపల్లి అంజయ్య. మరి రాములు. ఎండి సమీర్. మాజీ సర్పంచు రమేష్ కిష్టంపేట. మరి మల్లయ్య తిప్పని నర్సయ్య, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్ డే వేడుకలు

**సూర్య ధర్మారం**




పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని మేరు సంఘం ఆధ్వ ర్యంలో స్థానిక సతీష్ టైలర్ షాప్ లో శనివారం "టైలర్స్ డే" వేడుక లను కాంగ్రెస్ యువ నాయకుడు, దాగేటి ప్రవీణ్ ఫౌండేషన్ వ్యవస్థాప కుడు దాగేటి ఉదయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.మేరు సంఘం అధ్యక్షుడు మామిడిశెట్టి శ్రీనివాస్ టైలర్స్ డే ప్రాముఖ్యతను వివరించగా, దాగేటి ఉదయ్ మాట్లాడుతూ మేరు కులవృత్తిదారుల సంక్షేమానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని, సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఓదెల నరేష్, కోశాధికారి కందుల సతీష్, ఉపాధ్యక్షులు మామిడ శెట్టి కొండయ్య, కొత్తకొండ నాగేష్, ప్రచార కార్యదర్శి కందుల మల్లేశం, ఉప ప్రచార కార్యదర్శి ఓదెల సంతోష్, ఉప కోశాధికారి ఓదెల రమేష్, సభ్యులు మామిడిశెట్టి తిరుపతి, ఓదెల శ్రీనివాస్, రాపర్తి గంగాధర్, కొట్టూరి శ్రీనివాస్, మామిడిశెట్టి నరేష్, అంజి, మహేష్, పవన్, వంశీ, ముఖ్య సలహాదారులు కీర్తి నర్సయ్య, మామిడిశెట్టి నాగేష్, సత్తయ్య, కొత్తకొండ కిష్టయ్య, కొట్టూరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## 'ఆది' సేవలు గణనీయం

**-సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ కి చెందిన డిప్యూటీ సూపరింటెండెంట్ ఆది అశోక్ పటేల్ సేవలు గణనీయమని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. సెంటినరీ కాలనీ కమ్యూనిటీ హాల్ లో శనివారం ఓసీపీ-2 డిప్యూటీ సూపర్డెంట్ ఆది అశోక్-రమాదేవి రిటైర్మెంట్ ఫంక్షన్ ఘనంగా జరిగింది. 36 సంవత్సరాలు సింగరేణి సంస్థలో ఉద్యోగం దిగ్విజయంగా నిర్వహించి, పదవి విరమణ పొందడం అభినంద నీయమన్నారు. రత్నాపూర్ గ్రామంలో భీముని.రమా-చంద్రశేఖర్ గృహ ప్రవేశం వేడుకలలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి, జ్యోతి రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్, బిజెపి జిల్లా నాయకులు మొల్మూరి శ్రీనివాస్, పొన్నం సదానందం, టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సందేవేన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టిలు సీజ్....

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని రాఘవ పూర్ గ్రామంలోని ఎంఎస్‌బి, విబిసిరెండు ఇటుక బట్టిలు శని వారం సీజ్ చేసినట్లు తహసిల్దార్ రాజయ్య తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బట్టి లో మౌళిక వసతులు, నిబంధనలకు విరుద్ధం ,సరైన ధృవ పత్రాలు లేనందున సీజ్ చేసినట్లు తహసిల్దార్ తెలిపారు. ఒరిస్సా కార్మికులను వెంటనే వారి స్వస్థలం కు పంపించాలని యజమానులకు ఆదేశించినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ విజయేందర్, ఆర్ ఐ శ్రీనివాస్, జె పి వో సాయి తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు రూ.60 వేల కోట్లు కేటాయించాలి

**- బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలి...**

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి డిమాండ్...**

**సూర్య, ముస్తాబాద్**



ముస్తాబాద్ మండల కేంద్రంలో జరిగిన పత్రికా సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి రాష్ట్ర బడ్జెట్‌పై స్పందించారు.రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు రూ.60 వేల కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.బీసీ సబ్ ప్లాన్‌ను వెంటనే అమలు చేయాలని కోరారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని అన్నారు.గత బడ్జెట్లలో కేటాయించిన నిధులు పూర్తిగా ఖర్చు కాలేదని విమర్శించారు.బాకీలు కలిపి ఈసారి పూర్తి స్థాయిలో నిధులు ఇవ్వాలని కోరారు.బీసీ స్టడీ సర్కిల్స్,గురుకులాలు,ప్రత్యేక పాఠ శాలలు ఏర్పాటు చేయాలని సూచించారు.కులవృత్తుల కార్పొరేషన్లు,ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు.బీసీల అభివృద్ధికి కేటాయించిన నిధులు పూర్తిగా వినియోగించాలని లేకపోతే బీసీ సంఘాలు ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతాయని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీసీ నాయకులు జాల బిక్షపతి,పుల్లూరి రవి,బద్ద వెంకటి,మోతే నర్సింలు,బద్ద నాంపెల్లి,నీరటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి కల్యాణానికి మాజీ ఎంపిపి పొనుగోటి కి ఆహ్వానం

**సూర్య వెల్గటూర్**



ఈ నెల 5వ తేదీ నుంచి జరిగే వెల్గ టూర్ ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్స వాలకు హాజరు కావాలని కోరుతూ గౌడ సంఘం నాయకులు వెల్గటూర్ మాజీ ఎంపిపి,రాష్ట్ర కాంగ్రెస్ నాయ కులు పొనుగోటి శ్రీనివాసరావు ని ఆహ్వానించారు. శనివారం హైదరాబాద్ లోని పీఎస్ ఆర్ నివాసంలో ఆయనను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు గడ్డం నర్సయ్య గౌడ్, ఉపాధ్య క్షుడు మోతుకురి శేఖర్,మాజీ సర్పంచ్ మేరుగు మురళీ గౌడ్,నాయకులు మేరుగు నరేష్ గౌడ్, బందెల నర్సయ్య గౌడ్,మేరుగు అశోక్ గౌడ్,రంగు రాజయ్య, మనీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ మృతుల కుటుంబాలపై పూనమ్ అగర్వాల్ పర్యటన

**- ముస్తాబాద్ మండలంలో బాధిత కుటుంబాల పరిస్థితులపై అధ్యయనం...**

**- గూడెం, పోతుగల్ గ్రామాల్లో బాధిత కుటుంబాలతో భేటీ...**

**- సమస్యలపై వివరాల సేకరణ...**

**సూర్య, ముస్తాబాద్**



గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాల పరిస్థితిపై అధ్యయనం చేసేందుకు ఢిల్లీకి చెందిన ప్రముఖ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ పూనమ్ అగర్వాల్ ముస్తాబాద్ మండలంలోని గూడెం,పోతుగల్ గ్రామాల్లో పర్యటించారు.గల్ఫ్ మృతుల కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను జాతీయ స్థాయిలో వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు.20-08-2022న దుబా య్‌లో ప్రమాదవశాత్తు మృతి చెందిన దొంతు నరసయ్య కుటుంబాన్ని ఆమె పరామర్శించారు.నరసయ్య భార్య పుష్పలత,కుమార్తెలు శృతి,నితుషాతో మాట్లాడి వివరాలు సేకరించారు.మృతదేహం స్వదేశానికి చేరేందుకు పట్టిన సమయం,ప్రభుత్వ సాయం వంటి అంశాలపై ఆరా తీశారు.బీమా, అవయ వదానం పరిహారం అందిందా అనే విషయాలను తెలుసుకున్నారు.గల్ఫ్ దేశాల్లో భారతీయులు మరణించినప్పుడు కుటుంబాలు ఎదుర్కొనే ఇబ్బం దులను పరిశీలిస్తున్నట్లు తెలిపారుగల్ఫ్ బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా తమ వంతు ప్రయత్నం చేస్తామని ఆమె పేర్కొన్నారు.ఈ పర్యట నకు ఎన్నారై అడ్వైజర్ కమిటీ సభ్యులు స్వదేశ్ పరికిపండ్ల హాజరయ్యారు. ఎన్ఆర్ఐ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్జెల రాజు, గుండెలి శ్రీనివాస్,ఎల్లయ్య,బాలయ్యా,ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట అయ్యప్పా స్వామి ఆలయంలో బోర్ పంపు ప్రారంభం

**సూర్య. ఇల్లంతకుంట**



మండల కేంద్రమైన ఇల్లంతకుంట అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగ ణంలో భక్తుల, స్థానిక ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతనంగా ఏర్పాటు చేసిన బోర్‌వెల్‌కు మోటార్ పంపు ను గ్రామ సర్పంచ్ మామిడి రాజు శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సర్పంచ్ మాట్లాడుతూ దేవాలయానికి వచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించడం గ్రామపంచాయతీ ప్రాధాన్యత కింద చేపట్టిన కార్యక్రమమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితులు,ఉప సర్పంచ్ మూగు నాగరాజు శర్మ,యువజన సంఘాల అధ్యక్షులు రేగుల కార్తీక్, వార్డు సభ్యులు రాకం సుమన్, అంతటి శ్రీకాంత్, నాయకులు ఎర్రోజు గోపాల చారి, మోహన్ రెడ్డి, కొట్టె వెంకటి, ముంజ భూపతి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎర్రోజు సంతోష్, యాస నిఖిల్, కారోబర్ నర్సయ్య, రామచంద్రం, బాబు, చంద్ పాషా తదితరులున్నారు.

# బాధ్యతగా వ్యవహరించి రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం

## - డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి

**- మద్యం సేవించి డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, ఓవర్ స్పీడ్, ర్యాష్ డ్రైవింగ్,సెల్ ఫోన్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని .సి ఐ శ్రీనివాస్ అన్నారు.**

**.సూర్య బోయినపల్లి.**



రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన "అరైవ్ ఆలైవ్" కార్యక్రమంలో భాగంగా బోయినపల్లి మండల కేంద్రం లో ఆటో ఓనర్లకు, డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ సి ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రైవర్ల భద్రతే ప్రజల భద్రతని,ప్రతి ఒక్కరూ బాధ్యతతో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని,ప్రతి వాహనాదారుడు సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని,మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్, ర్యాష్ డ్రైవింగ్,సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దూర ప్రయాణాలు చేసే డ్రైవర్లు అలసటగా ఉన్నప్పుడు వాహనాన్ని పక్కన ఆపి విశ్రాంతి తీసుకోవాలని, ప్రతి మూడు నెలలకొకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం సిఐ శ్రీనివాస్ ఎస్ఐ రమాకాంత్ లను ఆటో ఓనర్లు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఎస్ఐ రమాకాంత్,సర్పంచ్ నల్ల మోహన్,నాయకులు మెరుపుల జలంధర్, ఆటో యూనియన్ అధ్యక్షులు అంజయ్య,ఆటో ఓనర్లు,డ్రైవర్లు ఉన్నారు.

## గాలిపల్లి లో రెండో రోజు కొనసాగిన క్రీడలు

### - నేటితో ముగింపు

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల క్రీడా మైదానం లో ఉమ్మడి జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడలు శనివారం రెండో రోజు కొనసాగాయి. 12మ్యాచ్ లు కబడ్డీ, వాలీబాల్ 15 మ్యాచ్ లు తల పడ్డాయి. మూడవ రోజు ఆదివారం ఉదయం 10 గంటలకు క్రీడలు ప్రారంభం అవుతాయని నిర్వాహకులు ఈ తరం సంఘం అధ్యక్షులు ఎస్పీ శ్రీనివాస్ గౌడ్,పిడి. సానా బాబు తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

**సూర్య,రాయికల్**



ఇటీవల ఉదయం వాకింగ్ చేస్తుం డగా రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన రాయికల్ పట్టణానికి చెందిన చొప్పదండి నర్సయ్య కుటుంబాన్ని మాజీ మంత్రి జీవన్ రెడ్డి శనివారం పరామర్శించారు. మృతి పట్ల వివరాలు తెలుసుకొని మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహే oదర్ ,నాయకులు తంగేళ్ల రమేష్,కొయ్యేడి మహిపాల్,దాసరి గంగాధర్, బొంగోని భూమా గౌడ్,కడకుంట్ల నరేష్,మున్ను,కొత్తపెల్లి గోపాల్, పొన్నం శ్రీకాంత్,ఎద్దండి లింగారెడ్డి,బత్తిని నాగరాజు, కాశవేణి రాజేష్,షాకీర్,మండ రమేష్,రాజీవ్,శివ,రాజారెడ్డి, హరీష్,సుదీర్,తదితరులు పాల్గొన్నారు

## టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అడ్హక్ కమిటీ కన్వీనర్‌గా నిట్టూరి జీవన్ బాబు

**సూర్య-పెద్దపల్లి ప్రతినిధి:**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) రాష్ట్ర కమిటీ పెద్దపల్లి జిల్లా అడ్హక్ కమిటీని పునర్వ్యవస్థీకరించింది. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా అడ్హక్ కమిటీ కన్వీనర్‌గా సీనియర్ జర్నలిస్టు నిట్టూరి జీవన్ బాబు, కో–కన్వీనర్లుగా పుల్లూరి నర్సింగరావు, తాటిపల్లి రజిత, తుడి నాగరాజు ను నియమిస్తూ ఆ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. జిల్లాలో టిడబ్ల్యూజెఎఫ్ ను మరింత బలోపేతం చేయడం, జర్నలిస్టుల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడం, సభ్యత్వ విస్తరణపై దృష్టి సారించడం ప్రధాన లక్ష్యంగా ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో జర్నలిస్టుల ఐక్యత, హక్కుల పరిరక్షణ కోసం సమిష్టిగా పనిచేయాలని రాష్ట్ర కమిటీ సూచించింది. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నిట్టూరి జీవన్ బాబు మాట్లాడుతూ, రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పెద్దపల్లి జిల్లాలో టిడబ్ల్యూజెఎఫ్ ను మరింత క్రియాశీలకంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. జర్నలిస్టుల హక్కులు, సదుపాయాల కోసం పోరాడే సత్తా కలిగిన నాయకత్వాన్ని టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కమిటీ గుర్తించడం గర్వంగా ఉంది అని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల కు ఏటువంటి సమస్య వచ్చినా నేరుగా తన దృష్టికి తీసుకువస్తే రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని జీవన్ బాబు భరోసా ఇచ్చారు.

## ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

### -తహసీల్దార్ యాకన్న

**సూర్య - ఎలిగేడు**



నర్సాపూర్ (మండలం) ప్రతి ఒక్కరూ చట్టాలపై పూర్తి స్థాయి అవగాహన పెంపొందించుకోవాలని తహసీల్దార్ యాకన్నా పేర్కొన్నారు. శనివారం మండలంలోని నర్సాపూర్ గ్రామంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో అంటరానితనం, కుల వివక్ష వంటి అమానుష చర్యలకు తావులేకుండా చూడాలని సూచించారు. ఇటువంటి చర్యలు చట్ట విరుద్ధమని, చట్టం ముందు ఎవ్వరూ అతీతులు కారని స్పష్టం చేశారు. సమానత్వం, సామాజిక న్యాయం ప్రతి పౌరుడి హక్కులని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై కూడా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లెర్ల వెంకటేష్ గౌడ్, ఉప సర్పంచ్ రవీందర్, వార్డు సభ్యులు, ఎఎస్ఐ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు చొరవతో సురక్షితంగా జాతీయ పక్షి నెమలి

**సూర్య, వీణవంక**



వన్యప్రాణుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని నిరూపించాడు ఓ రైతు. వీణవంక మండలం హిమ్మత్ నగర్ – పోతిరెడ్డిపల్లి శివారులో జాతీయ పక్షి నెమలికి ప్రాణహాని కలగకుండా అటవీ శాఖకు అప్పగించి తన ఉదారతను చాటుకు న్నారు. హిమ్మత్ నగర్ శివారులోని తన వ్యవసాయ భూమిలోకి ఒక నెమలి రావడాన్ని రైతు బొంగోని శంకర్ నారాయణ గమనించారు. ఆ పక్షికి ఎలాంటి ప్రమాదం కలగకూడదనే ఉద్దేశంతో, ఆయన వెంటనే గ్రామ ఉప సర్పంచ్ మేక శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. ఉప సర్పంచ్ సమాచారంతో అటవీ శాఖ అధికారులు తక్షణమే స్పందించారు. సమాచారం అందిన వెంటనే ఫారెస్ట్ ఆఫీసర్ బుర్ర లత హిమ్మత్ నగర్ చేరుకున్నారు. రైతు శంకర్ నారాయణ పట్టుకున్న నెమలిని ఆమె సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆ పక్షిని సురక్షిత ప్రాంతానికి తరలించారు. వన్యప్రాణులు అంతరించిపోతున్న ఈ తరుణంలో, జాతీయ పక్షిని కాపాడాలనే సంకల్పంతో సమాచారం అందించిన రైతు శంకర్ నారాయణ అభినందనీయులు అని బుర్ర లత ఫారెస్ట్ ఆఫీసర్ కొనియాడారు. ?వేసవి కాలం వస్తున్న నేపథ్యంలో పక్షులు, జంతువులు నీరు లేక ఇబ్బంది పడే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ తమ వంతుగా పక్షుల కోసం నీటి వసతి కల్పించాలని అధికారులు కోరారు. సమయస్ఫూర్తితో వ్యవహరించిన రైతును అటవీ శాఖ అధికారులతో పాటు గ్రామస్తులు ప్రశంసించారు.

## ఘనంగా ప్రపంచ టైలర్స్ దినోత్సవ వేడుకలు

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో శనివారం ప్రపంచ టైలర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని లేడీస్ టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక టైలర్లు అందరూ ఒకచోట చేరి కేక్ కట్ చేసి, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు సింగర్ శ్రీను మాట్లాడుతూ 1819లో అమెరికాలో జన్మించిన విలియమ్స్ (విలియం ఇలియాస్ హోవే) తన 26వ ఏట 1845లో కుట్టు మిషన్‌ను రూపొందించి, దానిని ఫిబ్రవరి 28న ప్రపంచానికి అంకితమిచ్చారని గుర్తు చేశారు. నాటి నుంచి ఈ వృత్తి కోట్లాది మందికి ఉపాధినిస్తూ, గౌరవప్రదమైన జీవనాన్ని అందిస్తోందని ఆయన కొనియాడారు. కుట్టు మిషన్ ఆవిష్కరణ వల్ల వస్త్ర రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, ఈ గొప్ప వ్యక్తిని స్మరించుకోవడం తమ బాధ్యతని సభ్యులు పేర్కొన్నారు. ప్రస్తుత రెడీమేడ్ రంగం పోటీలోనూ టైలర్లు తమ నైపుణ్యంతో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వాసం భూమేశ్వర్, అధ్యక్షులు సింగర్ శ్రీను, ప్రధాన కార్యదర్శి కోడం సురేష్, క్యాషియర్ పాషా, ఉపాధ్యక్షులు గుడిసెల ఆశ, ప్రచార కార్యదర్శి సతీష్‌తో పాటు యూనియన్ సభ్యులు గణేష్, భాగ్యశ్రీ, మానస, కావ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో శనివారం రోజున శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం పండితులు కల్యాణాచార్యులు రామకృష్ణచార్యులు కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి తులాభారం నిర్వహించారు. గ్రామ ప్రజల సౌజన్యంతో భక్తులందరికీ మహా అన్నదానం నిర్వహించారు. స్వామివారి కళ్యాణోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో సేవలు అందించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీవల్లి సేవా సమితి 15 మంది సభ్యులు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్,ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు మల్లారెడ్డి, రఘునాథ్, వేణు,శ్రీనివాస్, చిన్న లింబాద్రిగౌడ్,లక్ష్మయ్య,వార్డు సభ్యులు, నాయకులు, గ్రామ పెద్దలు,ప్రజా ప్రతినిధులు, యువకులు,మహిళలు పాల్గొన్నారు

## మార్చి 2న కరీంనగర్ సర్కిల్ కార్యాలయం వద్ద జరిగే లంచ్ అవర్ నిరసనను విజయవంతం చేయాలి

### -తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లైస్ యూనియన్

**సూర్య, ఇల్లందకుంట**

టీఎస్ ఎన్.పి.డి.సి.ఎల్ సంస్థలో పనిచేస్తున్న అన్ మ్యాన్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించి తక్షణమే విలీనం చేసుకోవాలని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేస్తూ ఈ నెల 2 న రాష్ట్రవ్యాప్తంగా అన్ని సర్కిల్ కార్యాలయాల ముందు లంచ్ అవర్ నిరసనలను చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉత్తరా విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని అన్ని సర్కిల్ ఆఫీస్ ల ముందు లంచ్ అవర్ నిరసన కార్యక్రమాన్ని చేపట్టి అనంతరం సూపరిడెంట్ ఇంజనీర్ లకు మెమో రండ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమనికి అన్ మ్యాన్ కార్మకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమస్యని యాజమాన్యం దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విజయవంతం చేయాలని తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లైస్ యూనియన్ జిల్లా అధ్యక్షాలు సంతోష్ నాయక్, కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్ లు కోరుచున్నారు.

# 34 ఏళ్ల సేవలకు ఘన వీడ్కోలు

## - రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావుకు సన్మానం

**సూర్య-గోదావరిఖని**



నోటిఫైడ్ ఏరియా స్థాయి నుంచి మున్సిపల్ కార్పొరేషన్‌గా అభివృద్ధి చెందిన రామగుండం నగర అభివృద్ధిలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఓదెల శంకర్ రావు ఎనలేని సేవలు అందించారని మేయర్ మహంకాళి స్వామి కొనియాడారు. ఈ మేరకు శనివారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన శంకర్ రావు పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ, 34 ఏళ్ల సుదీర్ఘ సేవా కాలంలో ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా నిజాయితీగా విధులు నిర్వర్తించడం ఆయన ప్రత్యేకత అని అన్నారు. నోటిఫైడ్ ఏరియా నుంచి మున్సిపల్ కార్పొరేషన్ స్థాయికి ఎదిగిన ఈ నగర ప్రయాణంలో ఆయన పాత్ర విశేషమని అభినందించారు. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం ముగింపు దశలో ఉన్నందున, ముఖ్యంగా మార్చి నెలలో ఆస్తి పన్ను లక్ష్య సాధనకు ఆయన అనుభవం సంస్థకు అవసరమని, అభ్యంతరం లేకపోతే యథాతథంగా మరో రెండు నెలలు సేవలందించాలని మేయర్ కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్ శంకర్ నాయక్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్‌తో పాటు నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. శంకర్ రావు సేవలను ప్రశంసిస్తూ ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రభుత్వ వాహనంలో కార్యాలయం నుండి ఆయనను ఘనంగా సాగనంపి సిబ్బంది భావోద్వేగ వీడ్కోలు పలికారు. 34 ఏళ్ల సేవా ప్రయాణం నగర పాలక సంస్థ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# గ్రామ సమస్యలు పరిష్కరించాలని ప్రణవ్ బాబుకు వినతి

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మడిపల్లి గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల, వెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ్యాకమల్ల అశోక్, పాలకవర్గ సభ్యులు శనివారం కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామంలోని ప్రధాన సమస్యలైనా పెద్ద చెరువు కట్ట దగ్గర బతుకమ్మ ఘాట్ ఏర్పాటు చేయాలని, చెల్పూర్ చెరువు మత్తడి నుండి మొండికుంట చెరువు వరకు సిసి కాలువ ఏర్పాటు చేయాలని, శాంతినగర్ కాలనీ నుండి శ్రీరాములపల్లి శివారు వరకు గ్రావెల్ రోడ్, కనగర్తి రోడ్డు నుండి ల్యాదోట్ల వరకు గ్రావెల్ రోడ్, మొండికుంట కట్ట వద్ద గ్రావెల్ రోడ్, గ్రామంలో అంతర్గత సిసి రోడ్లు, గ్రామంలో సిసి డ్రైనేజీ కాలువ నిర్మాణం, విద్యుత్ స్తంభాలు, మాల సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణం, యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ మరమ్మత్తులు, ఎస్టీ కాలనీ నుండి బంగారు పోచమ్మ ఆలయం వరకు గ్రావెల్ రోడ్డు, పశువుల వైద్యశాల నిర్మాణం, మడిపల్లి నుండి చెల్పూర్ రోడ్డు మరమ్మత్తులకు నిధులు మంజూరుకు కృషి చేయాలని కోరారు. ప్రణవ్ బాబు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు సిఫార్సు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల వెంకటేష్, మాజీ ఎంపిపి నేరెళ్ల రాజమల్లు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ్యాకమల్ల అశోక్, పాలకవర్గ సభ్యులు చేన్నవేన చంద్రమౌళి, రామిడి రాజమణి, సూర్య తేజ రెడ్డి, మర్రి కళ్యాణి శ్రీనివాస్, వంగరాణి, ఆంజనేయులు, ఇతర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్‌లో నిర్మల పాఠశాల చిన్నారుల సృజన

## - అబ్బురపరిచిన ఆవిష్కరణలు

**సూర్య, వేములవాడ**




విద్యార్థుల్లో దాగిన సృజనాత్మకతను వెలికితీసేందుకు, శాస్త్ర సాంకేతిక రంగాలపై అవగాహన పెంచేందుకు వేములవాడలోని నిర్మల ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం సైన్స్ ఫెయిర్‌ను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు చూపరులను అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెవ సిస్టర్ తెరిసా హాజరై, ప్రదర్శనను ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రెవ సిస్టర్ అరసి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. విద్యార్థులు రూపొందించిన ఆవిష్కరణలను అతిథులు స్వయంగా వీక్షించి, వారి వివరణను అడిగి తెలుసుకున్నారు. చిన్న వయసులోనే సామాజిక సమస్యలకు సైన్స్ ద్వారా పరిష్కారాలు చూపడం అభినందనీయమని వారు కొనియాడారు. పాఠశాల విద్యార్థులు భౌతిక, రసాయన, జీవశాస్త్ర రంగాలలో నీటి శుద్ధి పరికరం, గాలి కాలుష్య నివారణ పద్ధతులు, ఆధునిక సాగు దిశగా సేంద్రియ వ్యవసాయం నమూనాలు, ద్రవాల సాంద్రత, ఇతర వైజ్ఞానిక పరికరాల పనితీరుపై ప్రత్యక్ష ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను తిలకించడానికి సిరిసిల్ల లయోలా పాఠశాల విద్యార్థులు విచ్చేయడం విశేషం. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని తమ పిల్లల ప్రతిభను చూసి గర్వపడ్డారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో 'ఇన్నోవేషన్' పట్ల ఆసక్తిని పెంచుతాయని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం, వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను భవిష్యత్తులో నిర్వహిస్తామని ప్రధానోపాధ్యాయురాలు పేర్కొన్నారు.

## విశ్వశాంతి పాఠశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ డే

**సూర్య,రాయికల్**

పట్టణం లోని విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ,విద్యార్థులు అందరూ వివిధ రకాలైన సైన్స్ పరికరాలను తయారుచేసి,వాటియొక్క వర్కింగ్ ప్రొసీజర్ ని చాలా అద్భుతంగా వివరించారు. ముఖ్యంగా న్యూటన్ మూడవ నియమం అనుసరించి పనిచేసే రాకెట్ లాంచ్ చూపరులను అత్యద్భుతంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ భారత శాస్త్రవేత్త, వైద్యుడు సర్ సి.వి. రామన్ కనుగొన్న 'రామన్ ఎఫెక్ట్' గౌరవార్థం ఫిబ్రవరి 28వ తేదీన భారతదేశం 'జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటుందని,సైన్స్ మన జీవితాలపై చూపిన ప్రభావాన్ని గుర్తుచేసేందుకు ఈ నేషనల్ సైన్స్ డే జరుపుకుంటారన్నారు. రామన్ ఎఫెక్ట్ 1928 ఫిబ్రవరి 28వ తేదీన అమల్లోకి వచ్చిందని, అందుకే ఈ చారిత్రాత్మక దినోత్సవాన్ని స్మరించుకునేందుకు సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. విద్యార్థులు సైన్స్‌ను చదవడానికి, ఆ రంగం పట్ల ఆసక్తిని పెంచుకోవడానికి, ఏటా ఒక్కో థీమ్‌తో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుతుంటారని అన్నారు. 2025వ సంవత్సరంలో వికసిత్ భారత్ కోసం సైన్స్ ఇన్నోవేషన్‌లో గ్లోబల్ లీడర్‌షిప్ కోసం భారతీయ యువతకు సాధికారత థీమ్‌తో ఈ జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ ఉపాధ్యాయులు మహేష్,రంజిత్,అప్సర్,వెంకటేష్, సంజన,రజిత, మంజుల,శ్రీజ,స్రవంతి,సౌజన్య,కవిత, సాయి హర్ష,నిహారిక,మమత,అనూష తదితరులు పాల్గొన్నారు.



## ఓదెల ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవం

**సూర్య ఓదెల**

ఓదెల ఉన్నత పాఠశాలలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవం శనివారం రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం వి .పద్మ మాట్లాడుతూ విద్యార్థులకు చిత్రలేఖనం, సైన్స్ క్విజ్, సైన్స్ ప్రాజెక్టులు, సైన్స్ రంగోలి పోటీలు నిర్వహించడం జరిగిందని, దేశం కోసం సైన్స్ డే దేశంకోసం సైన్స్, దేశ సమగ్రత కోసం సైన్స్, సత్యాన్వేషణ కోసం సైన్స్ సకల చరాచర సృష్టికి మూలమే సైన్స్, భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశం, దేశ అభివృద్ధి కోసం శాస్త్ర సాంకేతిక రంగాలతోపాటు, విద్యా వైద్యం, ప్రణాళికారంగం అదేవిధంగా ఆర్థిక సామాజిక రంగాలలో అభివృద్ధి కొనసాగాలి ఇలాంటి అప్పుడే భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంది. ఇందుకోసం ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలని తెలిపినారు. ఈరోజు ప్రత్యేకంగా సర్ సి.వి.రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజు కావున ఈ రోజును జాతీయ వైజ్ఞానిక దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతున్నది అని అన్నారు. ఈ కార్యక్రమం పురస్కరించుకొని నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. జీవశాస్త్రం, భౌతికశాస్త్రం ప్రయోగశాలలో ని పరికరాలను విద్యార్థులకు పరిచయం చేశారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భావి భారత పౌరులుగా తీర్చి దిద్దడమే సురభి కాన్వెంట్ ధ్యేయం

- ఘనంగా 30వార్షికోత్సవ వేడుకలు
- నూతన విద్య డిజిటల్‌లో విద్యాబోధన
- ప్రతి విద్యార్థినీ ఉన్నతంగా తీర్చి దిద్దడమే మొదటి ప్రాధాన్యత

**సూర్య గంగాధర**



విద్యార్థుల భావి భారత పౌరులుగా తీర్చి దిద్దడమే సురభి కాన్వెంట్ ధ్యేయం అని విద్యా సంస్థ అధినేత సిహెచ్. వీరేశం, డైరెక్టర్ వీరనర్సయ్య అన్నారు: గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలోని సురభి కాన్వెంట్ హైస్కూల్లో విద్యార్థిని, విద్యార్థులు ఆట, పాటలతో హంగామా చేశారు. సురభి హైస్కూల్ ఏర్పాటై 3 దశబ్దాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన 30 వ వార్షికోత్సవంలో సిని, జానపద పాటలపై విద్యార్థులు నృత్యాలు చేసి చూపరులను ఆకట్టుకున్నారు. రాను బొంబాయికి రానూ.. అనే సిని పాటపై చిన్నారులు చేసిన నృత్యంపై విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, కార్యక్రమాన్ని తిలకించడానికి వచ్చిన ఆయా గ్రామాల ప్రజలు కేరింతలు కొడుతూ ఉత్సాహాన్ని నింపారు. పాఠశాల వార్షికోత్సవనికి హాజరైన ముఖ్య అతితులు మాట్లాడుతూ మూడు దశబ్దాల చరిత్ర గల సురభి హైస్కూల్ యాజమాన్యం ఎంతో మంది విద్యార్థుల భావి భవిష్యత్తుకు బాటలు వేసిందన్నారు. ఈ పాఠశాలలో విద్యాబ్యాసం చేసిన విద్యార్థులు ఎందరో ఉన్నత ఉద్యోగాలు సాధించారంటూ సభికుల నుండి ప్రశంసలు వెల్లువెత్తాయి. తమ పాఠశాల ప్రతి యేటా టెన్త్ లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తుందన్నారు. పదవ తరగతిలో ప్రతి యేటా టెన్త్ లో మండల స్థాయి టాపర్స్ ను అందిస్తున్న ఘనత తమ పాఠశాలకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ర్ మధురనగర్ సర్పంచ్ వేముల భాస్కర్, రంగారావుపల్లి సర్పంచ్ దాసరి శంకరయ్య, సంఘసేవకుడు తుడి లచ్చన్న,తోపాటు విద్యార్థులు, తల్లితండ్రులు పలువురు పాల్గొన్నారు.




## రైతుల పొలాలు ఎండినా ఎవరూ పట్టించుకోరా?

**సూర్య, తంగళ్లపల్లి**

రైతుల పొలాలు ఎండిన ఎవరూ పట్టించుకోరా అని బిజెపి మండల అధ్యక్షుడు చెన్నమనేని శ్రీధర్ రావు అన్నారు. మండల కేంద్రంలో మండలంలోని రైతులతో కలిసి శనివారం రిలే నిరాహార దీక్షలు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలేశ్వరం 11వ ప్యాకేజీ కెనాల్ పూర్తి కాకపోవడం వల్ల మండలంలోని రైతులకు నీరు అందడం లేదన్నారు. గత ప్రభుత్వం,ప్రస్తుత ప్రభుత్వం కూడా పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కాలువ పనులు పూర్తి చేసి మండలంలోని రైతులకు నీరు వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. అధికారులు ప్రజా ప్రతినిధులు సమస్యను పరిష్కరించాలన్నారు.

# రైతు గిట్టు బాటు ధర పై ప్రత్యేక చట్టం తీసుకు రావాలి

## - రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు

**సూర్య - మానకొండూర్**

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర పై రైతుల భాగస్వామ్యంతో ప్రత్యేక రైతు చట్టం తీసుకు రావాలని ఈనెల 23 న డిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఓసి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి మహా ధర్నా నిర్వహించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళామని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తెలిపారు.శనివారం డిల్లి లో ఈనెల 23న జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన జాతీయ స్థాయి మహా ధర్నాకు నేతృత్వం వహించి ఓసి లోని పేదల తో పాటు అన్ని వర్గాల పేదలకు సమన్యాయం జరగాలని రైతు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లిన ఇదే గ్రామానికి చెందిన సీనియర్ సిటిజన్ రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ను పలువురు గ్రామస్తులు అభినందించి గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్ తాళ్ళ పల్లి సంపత్, బాకారాపు రాముల ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు.అనంతరం ఆయన రామారావు మాట్లాడుతూ రాజ్యాంగ సవరణ ద్వారాఆర్థికంగా వెనుక బడిన అగ్ర కుల పేదలకు విద్యా ఉద్యోగ రంగాల్లో కేంద్రం కల్పించిన 10 శాతం రిజర్వేషన్లు పటిష్టంగా అమలు చేయుటకు, ఓసి లోని పేదల సంక్షేమం కోసం జాతీయ స్థాయి ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అన్ని వర్గాల పేదలకు ఆర్థిక స్థితి గతులు ఆధారంగా సమన్యాయం జరగాలని అన్నారు.ప్రస్తుతం అమలవుతున్న రిజర్వేషన్లలో క్రిమిలేయర్ విధానాన్ని ప్రవేశపెట్టి అట్టడుగు వర్గాల పేదలకు రిజర్వేషన్ల ఫలాలు అందించాలని రామారావు డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం వీబీజీ రాంజీ గ్రామీణ ఉపాధి హామీ హామీ పథకాన్ని వ్యవసాయ రంగం తో అనుసంధానం చేయాలన్నారు.రైతులకు గిట్టుబాటు ధర నిర్ణయించే రైతు భాగస్వామ్యం ఉండే రైతు చట్టం తేవాలని రైతులకు భీమా వయోపరిమితిని 70 ఏళ్లకు పెంచాలని కోరుతూ మహా ధర్నా లో డిమాండ్ చేసి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లినట్లు పోలాడి రామారావు వెల్లడించారు.అన్ని వర్గాల పేదలకు ఆర్థిక స్థితి గతుల ఆధారంగా అన్ని రంగాల్లో సమన్యాయం జరగాలని కోరుకుంటున్నట్లు రామారావు తెలిపారు. ఈ కార్యక్రమం లో వన్నారం గ్రామ సర్పంచ్ తాల్లపల్లి సంపత్, ఉప సర్పంచ్ బాకారపు రాములు, మాజీ ఎంపీటీసీ గంగుల రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చలుగంటి ఓదెలు, వార్డు సభ్యులు బనుక వేణు, మద్దెల తిరుపతి, హరి కృష్ణ, తాళ్ళ పల్లి తిరుపతి రజిత, బుద్దుల పర్శరాములు సీనియర్ నాయకులు బాకారపు రమేష్, తాల్లపల్లి కొమురయ్య, జంగిలి రాకేష్, పోలాడి యాదగిరి రావు, పోలాడి జగన్మోహన్ రావు, తాళ్ళపల్లి అంజయ్య,పోలాడి ప్రభాకర్ రావు, జంగిలి ఓదెలు, రవి, చిగురు రాజు,ప్రవీణ్, ఐలయ్య గ్రామ పంచాయతి ఉద్యోగులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణలో డ్రైవర్ల కంటి చూపు కీలకం

**- జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే**

**- ఎస్పీ చేతులమీదుగా డ్రైవర్లకు ఉచిత కంటి అద్దాల పంపిణీ**

**సూర్య, వేములవాడ**



ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే డ్రైవర్ల చూపు బాగున్నప్పుడే సమాజానికి భద్రత ఉంటుందని జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే పేర్కొన్నారు. సిరిసిల్ల, వేముల వాడ పోలీసుల ఆధ్వర్యంలో పలు ప్రముఖ కంటి ఆసుపత్రులు, లయన్స్ క్లబ్ సహకారంతో డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్–అలైవ్' కార్యక్రమంలో భాగంగా ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వయస్సు పెరిగే కొద్దీ కంటి చూపు మందగించడం సహజమని, అయితే పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లు తమ చూపుపై నిరంతరం శ్రద్ధ వహించాలని సూచించారు. కంటి చూపు సరిగ్గా లేకపోవడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమాలు ప్రాణ సమానంగా పాటించాలనీ,ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, ఓవర్ స్పీడ్, డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ వాడటం వంటి ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. పరీక్షల అనంతరం దృష్టి లోపం ఉన్న డ్రైవర్లకు ఎస్పీ చేతుల మీదుగా ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, డిఎస్పీ నాగేంద్రచారి, పలువురు ఇన్స్పెక్టర్లు, డాక్టర్లు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంట పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

**సూర్య , ఇల్లంతకుంట**

ఇల్లందకుంట మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "న్యాయ విజ్ఞాన సదస్సు" ను ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. ముందుగా పాఠశాలలోని కిచెన్ గార్డెన్ సందర్శించి విద్యార్థులు సాగుచేసిన కూరగాయలు ఆకుకూరలు చూసి విద్యార్థులతో ముచ్చటించడం జరిగినదని, తదుపరి పాఠశాలలో నిర్వహించిన సైన్స్ డే కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ మోడల్స్ ని చూసి విద్యార్థులను అభినంది ంచారు. ఈ సందర్భంగా సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె. వీణ ప్రణతి మాట్లాడుతూ బాల బాలికలపై లైంగిక వేధింపు లు జరిగినట్లయితే కంప్లైంట్ చేసినట్లయితే ఫోక్సో చట్టం ద్వారా శిక్షించబడతారని, మాదక ద్రవ్యాలు వాడకూడదని వాటిని అమ్మిన, కొన్న చట్టరీత్యా నేరమని, మైనర్ బాల బాలికలు వాహనము నడిపినట్లయితే చట్టరీత్యా నేరమని, వాహన లైసెన్స్ రావాలంటే 18 సంవత్సరాలు నిండాలని, రాష్ డ్రైవింగ్ చేయకూడదని, డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, హెల్మెట్, వాహన ఇన్సూరెన్స్ అన్ని కలిగి ఉండాలని, బాల కార్మికులు ఎక్కడైనా పనిచేసినట్లయితే వెంటనే ఫిర్యాదు చేయాలని విద్యార్థులను ఉద్దేశించి తెలియజేశారు. సీనియర్ సివిల్ జడ్జ్, సబ్ కోర్టు హుజురాబాద్ పి.బి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న బాల బాలికలపై లేదా గ్రామంలో ఉన్నటువంటి బాలబాలికలపై మహిళలపై లైంగిక వేధింపులు జరిగినట్లయితే




ఫోక్సో చట్టం ద్వారా శిక్షించబడతారని అలాగే బాల బాలికలు శ్రద్ధగా చదువుకొని చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, చెడు వ్యసనాలకు బానిస కాకూడదని, మాదకద్రవ్యాలు, లైంగిక వేధింపులు, చెడు వ్యసనాలు అలవర్చుకోకూడదని తెలియజేశారు. స్మార్ట్ ఫోన్ వల్ల అనేక నష్టాలు ఉన్నాయని ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్ వాటిని ఉపయోగించకూడదని వాట్సాప్ లో వచ్చేటు వంటి గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా వచ్చిన ఫోన్ కాల్స్ రిసీవ్ చేసుకోకూడదని, లింకులు ఓపెన్ చేయకూడదని, ఓటీపీలు చెప్పకూడదని అలా చేసినట్లయితే మన ఫోన్ హ్యాక్ అవుతు ందని మనకు సంబంధించిన బ్యాంక్ అకౌంట్, మన వివరాలు అన్నీ ఎదుటి వ్యక్తికి తెలిసిపోతా యని చాలా జాగ్రత్తగా ఉండాలని తెలియజేశా రు. మీకు తెలిసిన లేదా మీ గ్రామంలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే వెంటనే స్పందించి అట్టి వివాహాలను నిలుపు చేయడానికి ప్రయత్నించాలని పోలీస్ లకి ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. ఎట్టి పరిస్థితులలోనూ ఇలాంటి విషయాలను మీ స్నేహితులకు, మీ బంధువులకు ప్రోత్సహించకూడదని తెలియజేశారు.సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా పాఠశాల స్థాయిలో విద్యార్థులందరూ చట్టపరమైనటువంటి అంశాలను తెలుసుకొని ఉండాలని, క్రమశిక్షణగా చదువుకోవాలని, మాదకద్రవ్యాలను వినియోగించకూడదని, చెడు అలవాట్లను ఏర్పర్చుకోకూడదని ఒకవేళ మాదకద్రవ్యాలు వినియోగించినట్లయితే అట్టి వ్యక్తిని అనుమానించి లేదా ఎవరి ద్వారా అయినా తెలుసుకొని మూత్ర పరీక్ష చేసినట్లయితే 30 రోజుల వరకు కూడా అనుమానితుడి మూత్ర పరీక్షలో మాదకద్రవ్యాలు తీసుకున్నట్లయితే తెలుస్తుందని, మైనర్ విద్యార్థులు వాహనం నడపకూడదని ఒకవేళ నడిపినట్లయితే తల్లిదండ్రులపై కఠినమైన శిక్షలు ఉంటాయని, నడిపినటువంటి మైనర్ విద్యార్థికి కూడా శిక్షలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల తాసిల్దార్ బి. భాస్కర్, ఇల్లందకుంట గ్రామ సర్పంచ్ దార సురేష్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఇట్టి న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజ్మీన్, ఉపాధ్యాయులు కె. జయ ప్రకాష్, సిహెచ్. వేణు, ఎం. సమ్మిరెడ్డి, జి. అన్నపూర్ణ, కే. సత్యం, ఏ. సురేష్, సిహెచ్. రామకృష్ణ, రాధిక రాణి, లావణ్య , కే. శంకర్, ఎం. ఐలయ్య, డి. ఉమాదేవి, ఆర్. దేవేందర్, స్రవంతి, పరమేశ్వర్, విశ్వతేజ, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ధ్యేయం

**- బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**సూర్య కోనరావుపేట**

పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు. కోనరావుపేట మండలం పలు గ్రామాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన సుమారు 4 లక్షల 70 విలువైన మూడు చెక్కులను బాధితులకు ఆయన శనివారం అందజేశారు.నిజామాబాద్ గ్రామానికి చెందిన మహమ్మద్ అస్మా బేగం రూ.1లక్ష 20 వేలు,శివంగాలపల్లి గ్రామానికి చెందిన మర్రి లత రూ.1 లక్ష 75 వేలు నాగారం గ్రామానికి చెందిన ఎక్కల్దేవి రమ్య రూ.1 లక్ష 75 వేలు చెక్కులు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదలు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ చెక్కులను మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.మండలం ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అండగా ఉంటున్నాడని పేర్కొన్నారు.మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాడని తెలిపారు. ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స చేసుకున్న పేద ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ కి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ తాళ్లపెల్లి ప్రభాకర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బొర్ర రవి, సర్పంచ్ లు అప్పాల నాగభూషణం, అంబటి చైతన్య, సింగం శ్రీహరి, ఉప సర్పంచులు లంబ రాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు మోతే రామ్ రెడ్డి, మ్యాకల స్వామి, మాజీ సర్పంచులు శివంగల రాములు, సురేష్, వార్డు సభ్యులు ధర్మయ్య, శ్రీనివాస్, సూర ప్రశాంత్, నాయకులు అంబటి శేఖర్, భాస్కర్ రావు, మోతే మైపాల్ రెడ్డి, దుర్గయ్య, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిలియంట్" మోడల్ పాఠశాలలో అలరించిన "సైన్స్ ఫెయిర్"

## - జాతీయ సైన్స్ దినోత్సవం లో అలరించిన శాస్త్రీయ ప్రదర్శనలు

**సూర్య రామడుగు**

రామడుగు మండల కేంద్రంలోని బ్రిలియంట్ మోడల్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఒకటి నుండి ఐదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా వివిధ శాస్త్రీయ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.పర్యావరణ పరిరక్షణ వర్షపు నీటి సంరక్షణ సౌరశక్తి వినియోగం విద్యుత్ ఉత్పత్తి విధానాలు సౌర కుటుంబం వంటి అంశాలపై విద్యార్థులు రూపొందించిన మోడళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతి



విద్యార్థి తన ప్రాజెక్ట్‌ను స్పష్టంగా వివరిస్తూ ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించడం గర్వకారణంగా నిలిచింది.విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సైన్స్ ఫెయిర్ లోఉత్తమ ప్రదర్శనలకు సర్పంచ్ ఎండి మోయిజ్ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తోట కిరణ్ ఉపాధ్యాయుల బృందం తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.